RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in

Your Own Domain
Including Hosting
Affordable Cost
Easy to Share online
Simple News Clipping
Responsive Design
Are You Looking
For Best Website Designing

Ph: 7680072285

ఎడిటర్ : బుర్ర వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 88 | మంగళవారం , జూలై 15 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-



## పూజలు సక్రమంగా జరిపించడం లేదు

■ రంగంలో భవిష్యవాణి మాతంగి స్వర్ణలత

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది

మిగతా 2లో...

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

■ పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
■ కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
■ కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
■ బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
■ రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
■ కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
■ ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
■ నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ
■ బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**నల్గొండ,తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు.

మిగతా 2లో...



## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

■ కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ముఉత్తర్వులు

వివరాలు 2లో



## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

■ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

వివరాలు 2లో



## ఆహారభద్రతకు ప్రభుత్వం కృషి

■ కొత్త రేషన్ కార్డుల పంపిణీ సిఎం ట్వీట్

వివరాలు 2లో

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

■ కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం
■ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి ముర్ము
■ ముగిసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ పదవీకాలం

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. గోవా గవర్నర్‌గా తెదేపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు నియమితులయ్యారు. హరియాణా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషిమ్‌కుమార్ ఘోష్, లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగి



యడంతో ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితులయ్యారు. అలాగే తెలుగు రాష్ట్రానికి చెందిన

మిగతా 2లో...



## షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

■ సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యం
■ అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం
■ మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశంలో మంత్రి సీతక్క

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్‌లో పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. శక్తివంతమైన, ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్య పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీ కేంద్రాలను తీర్చి దిద్దుతామని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ -2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సేవల బలోపేతం, చిన్నారుల్లో

మిగతా 2లో...

## నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు రిజర్వ్



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తదితరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాసిక్యూషన్ కంప్లయింట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జూలై 29న దీనిపై తీర్పు వెలువరించనుంది.

# జలవివాదంపై కేంద్రం చొరవ

■ ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
■ చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
■ నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ/అమరావతి,తెలంగాణ పత్రిక :** ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న దిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ





సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం

మిగతా 2లో...



## వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

■ ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు
■ వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం
■ పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి



వివరాలు 2లో

## కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

■ ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి
■ మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం



వివరాలు 2లో

## జస్టిస్ గవాయ్‌కు స్వల్ప అస్వస్థత

**న్యూఢిల్లీ,జులై14:** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే అతడిని ఆస్పత్రిలో చేర్చారు. తీవ్ర ఇన్ఫెక్షన్ కారణంగా దిల్లీలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు- అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఆయన చికిత్సకు స్పందిస్తున్నట్లు తెలిపాయి. ఒకటి,రెండు రోజుల్లో విధులకు హాజరవుతారని పేర్కొన్నాయి.

## కాలంకాదు.. కాంగ్రెస్ కాటేస్తోంది

■ కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం ■ రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం
■ ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు



వివరాలు 2లో

## రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం చిత్రీకరణ

■ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

వివరాలు 2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


(మొదటి పేజీ తరువాయి)

# విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

## - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,జులై14:** విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్ర్య విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలీపై ఫిర్యాదు చేసిన వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

# జలవివాదంపై కేంద్రం చొరవ

చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది.మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు.పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ,ఉద్యానవనాలు,ఓడరేవులు,మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# కవితపై వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా

## ఆమె మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలి - మండలి ఛైర్మన్ గుత్తాకు తీన్మార్ మల్లన్న వినతిపత్రం



**హైదరాబాద్,జూలై14:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమర్థించుకున్నారు. 2017 తెలుగు మహాసభల సందర్భంగా అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒక పుస్తకం ప్రచురించిందని.. ఆ పుస్తకానికి ముందుమాట రాసింది కేసీఆరేనని గుర్తుచేశారు. ఆ పుస్తకంలో 'మంచం పొత్తు - కంచం పొత్తు' అని ఉంటుందని చెప్పుకొచ్చారు . తెలుగు వ్యాకరణ భాషపై తనకు పట్టు- ఉందని ఉద్ఘాటించారు తీన్మార్ మల్లన్న. ఏ పదాలు వాడాలి, ఏ పదం వాడకూడదనేది తనకు తెలుసునని నొక్కిచెప్పారు. 'కంచం పొత్తు - మంచం పొత్తు' అంటే బీసీల భాషలో వియ్యం పొత్తు అనే అర్థం వస్తోందని గుర్తుచేశారు. వాళ్ల భాషలో 'మంచం పొత్తు' అంటే ఏంటో తనకు తెలియదని విమర్శించారు.

# కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

## ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

**హైదరాబాద్,జూలై14:**కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు.

# రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం చిత్రీకరణ

## ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్,జూలై14:** రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం-పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీ-ని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ-.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటు-న్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటు-ంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం

# పూజలు సక్రమంగా జరిపించడం లేదు

అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు- నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులు కావడం విశేషం. ఈ మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు హరియాణా గవర్నర్‌గా పనిచేసిన బండారు దత్తాత్రేయ పదవీకాలం ముగిసింది. అలాగే మహారాష్ట్ర గవర్నర్‌గా పనిచేసిన విద్యా సాగర్ రావు పదవీకాలం కూడా గతంలోనే ముగిసింది. ఆయనకు మళ్లీ పొడగింపు ఇవ్వ లేదు. ఇప్పుడు దత్తాత్రేయకు కూడా పొడగింపు లేదని స్పష్టమయ్యింది. ఇకపోతే విజయనగరం జిల్లా ప్రజలకు, రాష్ట్ర రాజకీయ వర్గాలకు పరిచయం అక్కర్లేని పేరు పూసపాటి అశోక్ గజపతిరాజు. విజయనగర సంస్థానాధీశుల వారసుడే అయినప్పటికీ రాచరికపు పోకడలకు దూరంగా ఉంటూ నిరాడంబర ప్రజానాయకుడిగా అశోకగజపతి రాజు గుర్తింపు పొందారు. నీతి, నిజాయతీలకు నిలువుటద్దంగా నిలిచారు. నమ్మిన సిద్ధాంతాలకు తుది దాకా కట్టుబడే నైజం అశోక్ సొంతం. విజయనగరం మహారాజు అయిన డాక్టర్ పీవీజీ రాజు కుమారుడైన అశోక్ గజపతి రాజు జిల్లా ప్రజలకు రాజుగారిగా చిరపరిచితులు. జిల్లా తెదేపా శ్రేణులు ఆయనను పెద్దాయనగా గౌరవించి ఆ పేరుతోనే సంభోదిస్తుంటాయి. అశోక్ గజపతిరాజు 1951 జూన్ 26న జన్మించారు. గ్వాలియర్‌లోని సింధియా, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, విశాఖలోని ప్రభుత్వ కృష్ణా కళాశాలలో చదువుకున్నారు. పుట్టింది రాజవంశంలోనే అయినా సామ్యవాద భావాలను చిన్నప్పటి నుంచే పుణికి పుచ్చుకున్నారు. విద్యార్థి దశలో కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రభుత్వ దమనకాండను నిరసిస్తూ ప్రత్యక్ష రాజకీయ అరంగేట్రానికి తెరతీశారు. జయప్రకాశ్ నారాయణ, జార్జ్ ఫెర్నాండెజ్, చంద్రశేఖర్ వంటి సోషలిస్టు నాయకుల ఉపన్యాసాలకు ఎక్కువగా అశోక్ ప్రభావితమయ్యారు. 1978లో మొట్టమొదటిసారిగా జనతా పార్టీ తరఫున విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు.. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు. నాటి నుంచి ఆ పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా విజయం సాధించారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో తెదేపా తరఫున గెలిచారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ- చేసి జయకేతనం ఎగురవేశారు. 2014లో కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం మంజూరు విషయంలో కీలకంగా వ్యవహరించారు. అశోక్ సతీమణి సునీలా గజపతిరాజు విజయనగరం మున్సిపల్ ఛైర్మన్‌గా సేవలందించారు. అశోక్ గజపతిరాజుకు అదితి గజపతిరాజు, విద్యా గజపతిరాజు కుమార్తెలు. అదితి గజపతిరాజు ఇప్పుడు టిడిపి తరఫున ఎమ్మెల్యేగా ఉన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో ఎక్సైజ్, వాణిజ్య, ఆర్థిక, రెవెన్యూ, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రిగా సేవలందించారు. ప్రస్తుతం తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ముక్కుసూటి తనం వల్ల అప్పుడప్పుడూ ఇబ్బందులు ఎదురవుతున్నా ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. అశోక్ గజపతిరాజుకు క్రీడలంటే చాలా ఇష్టం. ఒక దఫా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. ఆయన తన పనులను తానే చేసుకోవడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటారు.

# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

## కొలీజియ సిఫార్సులతో రాష్ట్రపతి ముర్ముఉత్తర్వులు

**న్యూఢిల్లీ,జులై14:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు కొత్త ప్రధాన న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం త్రిపుర హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేశారు. కొలిజియం చేసిన సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో ఈ బదిలీ అమలులోకి వచ్చింది. సోమవారం విడుదల చేసిన కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం నాలుగు రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. అందులో భాగంగా త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను తెలంగాణ హైకోర్టుకు నియమించారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌కు ఇది ఒక కీలక బాధ్యత. 2023 ఏప్రిల్ 11న ఆయన త్రిపుర హైకోర్టు సీఎంజేగా నియమితులయ్యారు. ఆయనకు పుట్టిన కోర్టుగా జార్ఖండ్ హైకోర్టు గుర్తింపు ఉంది. న్యాయరంగంలో ఆయనకు ఉన్న అనుభవం, తీర్పుల్లో ఆయన చూపిన నిష్పక్షపాతత, న్యాయశాస్త్రంపై గల లోతైన అవగాహన తెలంగాణ న్యాయవ్యవస్థకు తోడ్పాటు-ను అందించనుందని న్యాయవర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# షోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్రస్థాయి సమావేశం బేగంపేటలోని టూరిజం ప్లాజా వేదికగా సోమవారం నాడు ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మంత్రి సీతక్క అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పోషకారంపై పనిచేస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్, సీఎఫ్‌టిఆర్ఐ (మైసూర్), ఎయిమ్స్, ఇక్రిసాట్, యూనిసెఫ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రథం, ఆంధ్ర మహిళా సభ, హర్మన్, బాల రక్షభారతి వంటి స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోషకాహారం అందిం చడం లో లైన్ డిపార్ట్ మెంట్లు-గా వ్యవహ రిస్తున్న పలు సంక్షేమ శాఖలు, సివిల్ స్లప్లైస్, విద్యా శాఖ, టీజీ ఫుడ్స్, సెర్ప్, ఐ అండ్ పీఆర్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ విలువైన అభిప్రాయలు తెలియ చేశారు. వారి అభిప్రాయలను, అనుభవాలను, ఆలోచనలను ఆసక్తిగా విన్న మంత్రి సీతక్క వారి సూచనలతో తెలంగాణ పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల విజయ పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లీ, తృణ ధాన్య పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు- వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలను, అనుభవాల ఆదారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి, అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను వివరించారు. ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీ కేంద్రాల సేవల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్వాడీల్లో ఎన్నో పోషకాలున్న కోడిగుడ్డు సరఫరాను నిలిపి వేయగా..తెలంగాణలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలకు పోషకాహారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు- చెప్పారు. నిపుణుల సలహ మేరకు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందన్నారు. అన్ని రంగాల్లో ముందజలో ఉన్న తెలంగాణలో పోషకార లోపంతో పిల్లలు భాదపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు- వెల్లడించారు.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు- తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, మహిళా స్వయం సహాయక బృందాల సహకారాన్ని తీసుకుంటామన్నారు. అంగన్వాడీలపై తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పెంచేలా సేవల నాణ్యత పెంచుతున్నామని చెప్పారు. అమ్మ ఒడి నుంచి చిన్నారులు అంగన్వాడి బడి లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. అంగన్వాడీల్లో ఆహారంతో పాటు- అక్షరం, ఆరోగ్యం లభిస్తుందని పేరెంట్స్ కు తెలియ జెప్పాలని సూచించారు. ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్వాడీలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. నాక్, జె ఎన్‌టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్దం చేస్తున్నట్లు- తెలిపారు. హైదరాబాద్ లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్వాడీలు నిర్వహిస్తామన్నారు. వారానికి కనీసం రెండు సార్లు అయా ప్రాంతాల్లో పోషకాహారన్ని అందిస్తామని తెలిపారు. ఇక అంగన్వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తిని తెలిపిన నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణానికి ఆరోగ్యవంతమైన చిన్నారులే కీలకమన్నారు. అందుకే అంగన్వాడి కేంద్రాల సేవలపై పూర్తి దృష్టి సారించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# ఆహారభద్రతకు ప్రభుత్వం కృషి

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ సిఎం ట్వీట్

**హైదరాబాద్,జూలై14:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. సన్నబియంయం పంపిణీతో తెలంగాణ పల్లెల్లోని రేషన్ షాపుల వద్ద సందడి సంతరించుకుంది. కొత్త రేషన్ కార్డుల కోసంపేదవాడి పదేళ్ల ఎదురు చూపులు నేడు ఫలించబోతున్నాయి. రాష్ట్రంలో 5.61 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు, 3.10 కోట్ల మందికి ఆహార భద్రత, ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం.

# వెన్నాడుతున్న కెసిఆర్ పాలనా వైఫల్యాలు

## ఎపి ప్రాజెక్టులను పట్టించుకోకుండా ఇప్పుడు విమర్శలు

## వ్యవసాయారంగాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ లక్ష్యం

## పాలేర్ రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన భట్టి,పొంగులేటి

**ఖమ్మం,జూలై14:** కేసీఆర్ పాలనలో చేసిన తప్పిదాలకు నేడు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గతంలో శ్రీశైలంపైన ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టలు కడుతుంటే అడ్డుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కేసీఆర్, హరీష్‌రావు, కేటీ-ఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమపై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి కాపాడుకుంటామని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్, ప్రాజెక్టలు అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం, రైతులకు అండగా నిలిచిందని చెప్పారు. సోమవారం ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



విడుదల చేశారు. జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి 1500 క్యూసెక్కుల సాగు నీటిని రెండో జోనుకు మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఇవాళ సాగర్ రెండో జోన్‌కు సాగునీరు విడుదల చేశామని తెలిపారు.గత కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలు తెలంగాణ రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు పెట్టు-బడిగా రైతు భరోసా, రూ.9 వేల కోట్లు- ఇచ్చామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో సన్నవడ్లకు బోనస్ ఇచ్చామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేదని భట్టి విక్రమార్కమండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే.. వ్యవసాయం, కరెంటు-, ప్రాజెక్టులు అని అన్నారు. ఎపి ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతుంటే..మాజీ సిఎం కెసిఆర్ పట్టించుకోలేదని విమర్శించారు. ఆనాడు తప్పిదాలు చేసిందంటే కెసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు అని తెలియజేశారు. తప్పులు చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు-కుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు. 2,55,324 లక్షల ఎకరాలకు సాగునీటిని విడుదల చేశామని తెలిపారు. గత ఏడాది కనీవినీ ఎరుగని వరదల కారణంగా సాగర్ మెయిన్ కెనాల్ పూర్తిగా కొట్టు-కుపోయిందని.. దానిని పునరుద్ధరించామని తెలిపారు. నాగార్జున సాగర్ ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా బేసిన్‌లో వచ్చే నీటితో మొదటి పంటకు ఎలాంటి ఢోకా లేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వరుణ దేవుడి అండ ఉందని.. ఇది శుభసూచకమని అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసినా.. తమ ప్రభుత్వంలో రైతులకు అండగా నిలబడ్డామని నొక్కిచెప్పారు.

తెలంగాణ పత్రిక
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
జూలై 15, 2025
కరీంనగర్



# అగనిమట్టి దందా కోట్ల రూపాయల లో వ్యాపారం

తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై14 : మట్టే కదా? ఏం చేసుకుంటారని అనుకోవచ్చు. అలా అనుకుంటే పొరపాటే మరి. ఆ మట్టితో కోట్ల రూపాయల్లో వ్యాపారం జరుగుతోంది. తల్లాడ, ఏన్కూర్ మండలాలలో ఆగని మట్టి మాఫియా.పలు గుట్టలు తోడేస్తున్నారు!అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రిప్పర్ లారీలు.యథేచ్ఛగా మట్టిదందా!అనుమతి గోరంత.. తవ్వకాలు కొండంతకరుగుతున్న గుట్టలు, కొండలురాత్రింబవళ్లు యథేచ్ఛగా సాగుతున్న రవాణాఅక్రమ వ్యాపారులకు అధికారుల వత్తాసుఅధికార పార్టీ నేతల అండదండలు సైతంఅసైన్డ్, ప్రభుత్వ భూముల్లో , గుట్టల లో తవ్వకున్నోళ్లకు తవ్వకన్నంత మట్టి అన్న చందంగా సాగుతోంది అక్రమ వ్యాపారం. గోరంతకు అనుమతులు తీసుకొని కొండంత కొల్లగొడుతు న్నారు. దీంతో గుట్టలు, కొండలు మాయం అవుతున్నాయి. రాత్రింబవళ్లు యథేచ్ఛగా రవాణా సాగిస్తూ రూ.కోట్లు వెనుకేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారు. తల్లాడ, ఏన్కూర్ ప్రాంతంలో నీ గ్రామాలలో గుట్టలు అక్రమంగా రాత్రింబవళ్లు తవ్వకాలు జరిపి సొరంగాలుగా మారుస్తున్నారు. భయంకరమైన లోతులో తవ్వకాలు జరుపుతున్నారు. ఈ తవ్వకాలు కూడా ప్రభుత్వ,ప్రైవేట్ భూముల్లో జరుపుతుండటం గమనార్హం. ఈ మట్టిని నిబంధనలకు విరుద్ధంగా లారీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం కల్పించే ఈ మట్టిని ఇష్టారాజ్యంగా తరలిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారం మాదే.. మమ్మల్ని అడ్డుకునేది ఎవరనే ధీమాతో వ్యాపారాన్ని సాగిస్తున్నారు పలువురు వ్యాపారులు. నామ్‌కేవాస్తే నాలుగైదు ఎకరాల అనుమతి పొంది వందల ఎకరకాల్లో మట్టి తవ్వకాలు





జరుపుతున్నారు. రెవెన్యూ,పోలీసు, మైనింగ్ శాఖ అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై మట్టి తరలింపును నిరాటంకంగా కొనసాగిస్తున్నారు. అధికారులంతా అధికార పార్టీ నేతల చేసే వ్యాపారానికి వత్తాసు పలుకున్నారు.అసెన్డ్ భూముల్లో మట్టి తవ్వకాలు ఇక్కడి రెవెన్యూ అధికారులకు అక్రమ ఆదాయాన్ని సమకూరుస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఏన్కూర్,తల్లాడ, పరిసర ప్రాంతాల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. రెవెన్యూ అధికారుల కళ్లముందే ఈ తతంగం జరుగుతున్నా తమకేందుకులే అన్నట్లు వ్యహరిస్తుండటం గమనార్హం.మాముళ్ల మత్తులో అధికారులు!అసైన్‌మెంట్ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్న విషయాలను స్థానికులు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోతుందని వాపోతున్నారు. ఫిర్యాదు చేస్తే అక్కడికి వెళ్లే రెవెన్యూ, పోలీస్ సిబ్బంది కొద్దిసేపు అక్కడ హడావుడి చేసి మట్టి వ్యాపారుల దగ్గర మామూళ్లు తీసుకొని అక్కడ ఉన్న జేసీబీ, ట్రాక్టర్‌లను అక్కడి నుంచి పంపించి వేసి సమాచారం ఇచ్చిన వారికి ఫోన్ చేసి అక్కడ ఎవరూ లేరే? మీరు ఎప్పుడు చుశారు? అంటూ సమాచారం ఇచ్చిన వారినే ఎదురు ప్రశ్నిస్తుండటం గమనార్హం. ఇంత జరుగుతున్నా మట్టి తవ్వకందారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికార పార్టీ నేతలే అధికం!ఈ మట్టిదందాలో ప్రధాన రాజకీయ పార్టీల నాయకుల పాత్ర ఉన్నట్లు తెలుస్తున్నది. అధికార పార్టీ నాయకులైతే మమ్మల్ని ఎవరూ అడ్డుకుంటారనే ధీమాతో వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ మట్టి దందా పంచాయితీ పోలీసుల వద్దనే జరుగుతుందటే ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. మట్టి దందా అధికార పార్టీ నాయకులే ఎక్కువగా నడిపిస్తున్నారు. మట్టి వ్యాపారులు ఇచ్చే డబ్బులతో అధికారులు కూడా చూసినడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వ్యాపారంలో ఒకరిపైఒకరు గిట్టని వారు అధికారులు పరస్పర ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఆ తర్వాత తిరిగి సెటిల్‌మెంట్లు చేసుకుంటున్న పరిస్థితి. మట్టి దందా పంచాయితీలను ప్రభుత్వ అధికారులు దగ్గర ఉండి సెటిల్‌మెంట్లు చేస్తుండడం గమనార్హం.

# కష్టాల కడలి లో కొట్టుమిట్టాడుతున్న పంచాయతీ కార్యదర్శులు




తల్లాడ,(తెలంగాణ పత్రిక)జూలై13 :గ్రామ కార్యదర్శులు కష్టాల కడలిలో కొట్టుమిట్టాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమయానికి నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారు. గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. సర్పంచుల పదవీకాలం ముగిసిన ప్పటి నుంచి పల్లె పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచా యతీ ఖాతాల్లో డబ్బుల్లేక పనులకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోంది. మరోవైపు నిధుల గండం అభివృద్ధికి ఆటంకంగా మారింది. విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.గ్రామంలో ఏ పని కావాలన్నా సర్పంచులు వారే ముందుగా ఖర్చు చేసి తర్వాత బిల్లులు డ్రా చేసుకునేవారు. సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. మండలం లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు సొంతంగా రూ. లక్షలలో ఖర్చు చేశారు. మరికొందరు వారి వేతనాలు విడుదల కాగానే అందులో నుంచి వెచ్చిస్తున్నారు. ట్రాక్టర్ నిర్వహణ, డీజిల్ ఖర్చులు, నీటి కోసం మోటార్ల వంటి పనులకు కార్యదర్శులే సొంతంగా ఖర్చు చేశారు. ఈ విషయం ఉన్నతాధికారులకు కూడా తెలుసు. ఖాతాల్లో డబ్బులు లేకున్నా పాలనను ముందుకు నెట్టుకొస్తున్న నిధులు విడుదల చేయడంలో జాప్యం చేయడం తో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్యదర్శులు ఆవేదన చెందుతున్నారు.

# రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారం డివిజన్ లోని రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 కాలనీ వాసుల ఆహ్వానం మేరకు కాలనీలలో పర్యటించారు. అనంతరం నూతన సీసీ రోడ్ల ఏర్పాటు కొసం రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి 84 లక్షలతో కూడిన సీసీ రోడ్లు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా



పాలనలో ప్రజల సంక్షేమానికి ముఖ్యమైన ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోలేని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నేడు ఇన్ ఛార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రజా నాయకుడి వద్దకు వచ్చే మీ సమస్యకు పరిష్కార మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాథం, సురేష్, మహేష్, జగన్నాథం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





వేములవాడ జులై 14 తెలంగాణ దినపత్రిక :వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రేవ్ యార్డు కోసం కార్పొరేటర్ కి వినతి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో నివసిస్తున్న క్రిస్టియన్ సోదరులు గ్రేవ్ యార్డ్ కొసం సోమవారం కార్పొరేటర్ కోలుకుల జగన్ కి స్థానిక నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే గ్రేవీ యార్డ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో భూదేవి హిల్స్ క్రైస్తవ సంఘం సభ్యులు నేహమయ్య, జోసెఫ్, అయోధ్య, మల్లేష్, వైకుంఠం, నరేష్, శ్రీను, రాజకుమార్, ప్రభుదాస్, స్వామి, రాము, పవన్, సువర్ణ, సంతోష్ కుమార్, ఇస్మాయిల్, రాజారాం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రేణుక మాత గౌడ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ జవ్వాజి అంజయ్య గౌడ్ కి ఘన సన్మానం

వేములవాడ, జూలై,14, తెలంగాణ పత్రిక : వేములవాడ రేణుక మాత గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్ ఆధ్వర్యంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ జానపద కళ వైభవ సామ్రాట్ అవార్డు గ్రహీత జానపద రత్న జానపద బ్రహ్మ నంది అవార్డు గ్రహీతకు డాక్టర్ జవ్వాజి అంజయ్య గౌడు. మారుమూల పల్లె నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన జాతీయ అంతర్జాతీయ అవార్డులు పొందిన అంజయ్య, పొన్నం శ్రీనివాస్ గౌడ్ రేణుక మాత గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం సభ్యులంతా కలిసి డాక్టర్ జవ్వాజి అంజయ్య గౌడు కి ఘనంగా సన్మానం చేశారు. రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ జవాజి అంజయ్య గౌడు ఎన్నో అవార్డులు రివార్డులు కొడుతూ మరియు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ఎంతోమందికి అవార్డులు అందజేస్తూ 500 మందికి అవార్డులు ఇచ్చిన ఘనత మన డాక్టర్ అంజయ్యకే దక్కిందన్నారు.ఆయన చేస్తున్నటువంటి ఒక కలల పైన గాని



సామాజిక సేవలు పైన గాని మన గౌడ ముద్దుబిడ్డగా ఎంతో మందిని ప్రతిభవంతులను చేస్తూ మా కూడా ఎంతో ఆనందంగా ఉంది. ప్రపంచ రికార్డులు రావడం నేషనల్ అవార్డు రావడం మన గౌడ జాతి ముద్దుబిడ్డగా నాకెంతో గౌరవంగా ఉందన్నారు వారు చేస్తున్నటువంటి సేవలలో కలలను ప్రోత్సహిస్తున్నాడంటే వారిని ఈరోజు ఘనంగా సన్మానం చేయడం జరిగినది 85 మంది కుల సభ్యులందరం కలిసి ఈరోజు అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ కు వారు రాబోయే రోజుల్లో ఇంక ముందుకు ఎదగాలని కోరుకుంటూ వారికి ఈరోజు విజయవంతంగా ఘనంగా సన్మానం చేయడం జరిగినది మా రేణుక మాత గౌడ సభ్యులంతా ఆనందంలో మునిగిపోయారు. పొన్నం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మా ఎదుగుదలను గౌరవించి మమ్ములను సమాజంలో గర్వించేలా రేణుక మాత గౌడ సంఘం తరఫున మాకు ఘనంగా సన్మానం చేసినందుకు మన రేణుక మాత గౌడ సభ్యులందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బత్తిని ఎల్లా గౌడ్, పంజాల వెంకటేశం గౌడ్, పొన్నం రవిచంద్ర గౌడ్ ,పులి రాంగోపాల్ గౌడు ,వికృతి అంజయ్య గౌడు భైరగొని, మల్లేశం గౌడ్, సంపనూరి శ్రీనివాస్ గౌడ్, పులి ,రాజు గౌడ్ బాల్సాని ,తిరుపతి గౌడు వెంగళ ,అంజయ్య గౌడు ,సుధాగోని రమేష్ గౌడు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గణేష్ గౌడు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని సన్మానం విజయవంతం చేశారు

# వేములవాడలో కూల్చివేత పనులను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



వేములవాడ, జూలై,14, తెలంగాణ పత్రిక :వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.

# సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

సంగారెడ్డి జూలై 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి జిల్లా సిగాచి పరిశ్రమ ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఎంఎస్, మరియు హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్, మాట్లాడుతూ యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ప్రతి పరిశ్రమల్లో యాజమాన్యాలు కార్మికులకు సహకరించకుండా కార్మికులకు ఏ విధమైన అవగాహన తెలుపకుండా పనిచేసుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. సిగాచి పరిశ్రమలో పని చేసినటువంటి ఎనిమిది మంది కార్మికుల అసలు జాడనే లేదని. ఇలాంటి అప్పుడు పరిశ్రమ యజమాన్యం ఏమి చేయాలో తోచక చేతులెత్తేసిందని ఆయన మండిపడ్డారు. మొత్తం తప్పు యాజమాన్యాన్ని పెట్టుకొని పరిశ్రమలో జరిగిన ప్రమాదానికి గురైన వారిని కోటి





రూపాయల పరిహారం ఇస్తామని ఇదివరకు చప్పుడు చేయడం కూడా లేదని ఆయన మండిపడ్డారు. మాట ప్రకారం పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు యధావిధిగా పని చేయించుకుని చెప్పిన విధంగా వారి డబ్బులు వాళ్ళకి ఇస్తే వారి కుటుంబాలు బాగుపడతాయని లేనిచో ధర్నాలకు దిగి ఆ యొక్క పరిశ్రమ యజమానిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ కార్మికులకు న్యాయం చేసే విధంగా సహకరించాలని వారు కోరారు.

# తీన్మార్ మల్లన్న పై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

- సారంగాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) జూలై 14 :కల్వకుంట్ల కవిత పై ఒక మహిళ అని చూడకుండ అనుచిత వాక్యాలు చేసిన తీన్మార్ మల్లన్న పై చట్టరీత్యా కేసు నమోదు చేయాలని సారంగాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి సీనియర్ ఉద్యమ నాయకులు బైరి మల్లేశం, వోడ్నాల జగన్, చుక్క అంజి, సాంబారి గంగాధర్, మ్యాకల జలందర్ , అత్తినేని నరేష్, హనుమండ్ల, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సికింద్రాబాద్ ఉజ్జయిని అమ్మవారి రంగం,ఊరేగింపు డాక్టర్ కోట నీలిమ

- భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై14 తెలంగాణ పత్రిక :తెలంగాణ ప్రజల ఆత్మభిమానానికి, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండగ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో వైభవంగా జరిగాయని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ తెలియజేశారు.పండగలో భాగంగా ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి బోనం సమర్పించారని పేర్కొన్నారు. డప్పు సప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు,తీన్మార్ డ్యాన్సులు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని,భక్తులు తమ సంప్రదాయ దుస్తుల్లో డప్పుల తాళాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అమ్మవారిని కీర్తించారని తెలిపారు. ముఖ్యంగా శక్తి స్వరూపులైన పోతరాజులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారని చెప్పారు. పండుగలో భాగంగా ఆదివారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పించి రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారని తెలిపారు.జాతరలో రెండో రోజు ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యర్యంలో పవిత్రమైన రంగం కార్యక్రమం నిర్వహించామని,ఇందులో భాగంగా అమ్మవారి భక్తురాలైన



మాతంగి స్వర్ణలత పచ్చి కుండపై నిలబడి భవిష్యవాణి వినిపించారని పేర్కొన్నారు.ఈ ఏడాది ఏర్పాట్లు సంతోషాన్ని కలిగించాయని అమ్మవారు భవిష్య వాణిలో ప్రకటించారని తెలిపారు.రంగం అనంతరం అంబారీపై అమ్మవారి ఊరేగింపు,బలిపూజ,గావు పట్టడం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని ఆమె తెలిపారు. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అంటేనే సామాన్యుల దేవత అన్నారు. బోనాల విజయవంతానికి కృషి చేసిన అన్ని శాఖల అధికారులను అభినందించారు. బోనాల నిర్వహణకు బడ్జెట్ కేటాయించి ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ కు కోట నీలిమ కృతజ్ఞతలు తెలిపారు..

# తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



వేములవాడ, జులై, 14, తెలంగాణ పత్రిక :వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సీసీ కెమెరాలు ప్రజల పాలిట రక్షణ కవచాలు

- వీణవంక ఎస్సై కి సోలార్ కెమెరా అందజేత
- కాంగ్రెస్ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్




**వీణవంక ప్రతినిధి, జులై 14( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమ వారం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ.. నిఘా నేత్రాలు నేర పరిశోధనలో ప్రముఖ పాత్ర వహించని, గ్రామ గ్రామాన అనుకోని ప్రమాదాలు, రాత్రి సమయంలో దొంగతనాలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు, దొంగలను పట్టుకునేందుకు, నిఘా నేత్రాలు, ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ, ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేయకుతుందన్నారు. సోలార్ సిసి కెమెరా ను అందజేసినందుకు మద్దుల ప్రశాంత్ పటేల్ కు, ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కత్రం నిర్మల మృతి బాధాకరం

- కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు



**కోదాడ : జూలై 14 :** కత్రం నిర్మల మృతి బాధాకరమని కోదాడ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. సోమవారం అనంతగిరి మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కత్రం నారాయణరెడ్డి కోదాడ పబ్లిక్ క్లబ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి పబ్లిక్ క్లబ్ ను అభివృద్ధి చేయటంలో కృషి చేశారని కొనియాడారు. నారాయణరెడ్డి భార్య కత్రం నిర్మల మృతి చెందడం పట్ల ఎర్నేని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.వారి వెంట కొనతం శ్రీనివాస్ రెడ్డి, సుంకరి నాగయ్య, రావెల్ల కృష్ణారావు ఉన్నారు.

# వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటాడిన వీణవంక ఎస్సీ కాలనీవాసులు



**వీణవంక ప్రతినిధి,జులై 14( తెలంగాణ పత్రిక) :** తెలంగాణలో వర్షాకాలం ప్రారంభమై, రెండు నెలలు గడుస్తున్నా, వర్షాలు సమృద్ధిగా కురకపోవ డంతో చెరువులు కుంటలలో నీరు లేక వెలవెల బోతు న్నాయి.వీణవంక మండలంలో వాతా వరణ పరిస్థితులు అనుకూలించ కపోవ డంతో వర్షాలు సకాలంలో సమృద్ధిగా కురవకపోవడంతో అన్నదాతలు బావుల వద్ద నాట్లు ప్రారంభమైన, సాగునీటి కోసం తిప్పలు పడుతున్నారు. కానీ, కల్వల ప్రాజెక్ట్,వీణవంక చెరువు కింది భూములు సాగు నీరు లేక పచ్చిక బయళ్లను తలపిస్తుంది. వీణవంక మండల కేంద్రంలో వర్షాలు సకాలంలో కురవాలని , ఎస్సీ కాలనీ వాసుల ఆధ్వర్యంలో కప్పతల్లి ఆటను, వాన దేవుని పాటలు పాడుతూ, ఇంటింటికి తిరుగుతూ, యువకులు, కుల పెద్దలు, కులస్తులు గ్రామ పురవీధుల గుండా, ఇంటింటికి వెళ్తూ, వారు మాట్లాడుతూ... వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా వానదేవుడు కనికరించడం లేదని, వర్షం సమృద్ధి కురిస్తేనే, వ్యవసాయదారులకు బావులలో చెరువులలో
నీరు పుష్కలంగా ఉంటుందని, ఇప్పటికే సగం వానకాలం గడిచిపోయిందని, బావుల వద్ద వేసిన పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి దాపిరించాయని, అందుకే వానదేవుడు కనికరం చూపించాలని, కప్పతల్లి ఆటను ఆడడం జరిగిందన్నారు.

# సన్నబియ్యం ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే

- మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా
- దుగ్గొండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్



**నర్సంపేట జులై 14 తెలంగాణ పత్రిక :** నిరుపేదలు,సామాన్య ప్రజలు,ధనికుల ఒకె రకమైన సన్నబియ్యం తినాలనే ఉద్దేశ్యంతో దేశంలో మొదటిసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ప్రారంభించారని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్ అన్నారు.ఇటీవలే నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్సు చేసి దేశంలో చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందపరించిన విధంగా అన్ని పథకాలు అమలు చేస్తున్నదని వాటి అమలును ప్రజల్లోకి మండల పార్టీ సహకారంతో తీసుకెళ్తానని పేర్కొన్నారు. తనకు గత 30 ఏండ్లుగా రాజకీయ అనుభవం ఉన్న నేపథ్యంలో దుగ్గొండి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిపించుకుంటానని రమేష్ గౌడ్ హామీ ఇచ్చారు.తమపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యత ఇచ్చిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి,సహకరించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## భారీ వాహనాల రాకపోకలకు అనుమతించాలని ఎస్హెచ్ఓ రామ్మోహన్ కు వినతి



**మంచిర్యాల జిల్లా :** భారీ వాహనాల రాకపోకలకు అనుమతించాలని జన్నారం ఎస్హెచ్ఓ రామ్మోహన్ ను సామాజికవేత్త శ్రీరాముల భూమాచారి కోరారు. సోమవారం జన్నారంలోని ఎస్హెచ్ఓ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎస్హెచ్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ నుండి జన్నారం మీదుగా ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు భారీ వాహనాలను అనుమతించాలన్నారు. దీంతో స్థానిక నిరుద్యోగులకు ఉపాధి దొరికి అభివృద్ధి జరుగుతుందని ఆయన వివరించారు

# ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారుల సంతాపం

**వేములవాడ, జులై, 14, తెలంగాణ పత్రిక :** తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు ప్రముఖ సినీ నటుడు కోట శ్రీనివాసరావు మృతి పట్ల కళాకారులు సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ప్రముఖ సినీ నటుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కోట శ్రీనివాసరావు మరణము చిత్ర పరిశ్రమకు కళాకారులకు తీరనిలోటు అన్నారు విలక్షణమైన పాత్రల్లో నటించి ఎంతోమంది ప్రేక్షకులను మెప్పించారని గుర్తు చేశారు




సుమారు నాలుగు దశాబ్దాల పాటు నాటక రంగాలకు ఆయన చేసిన కళాసేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయమన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా ఉద్యమకారుల కళాకారుల అధ్యక్షులు బొజ్జ కనకయ్య వారాల దేవయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదా నేరెళ్ల తిరుమల గౌడ్ జిల్లా కళాకారుల ఉపాధ్యక్షులు బుర్రి శంకరయ్య కనపర్తి హనుమాన్ ఆడెపు చందు గుమ్మడి రాజేశం జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ చిలుముల రమేష్ ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య అన్నారపు హరీష్ బోయినపల్లి మండల కళాకారులు అధ్యక్షులు మొగిలోజి లక్ష్మీరాజం సావనపల్లి లక్ష్మీరాజం తదితర కళాకారులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేయాలి

- 1500 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం వల్ల చివరి భూములకు నీరు అందదు
- రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ధర్నా




**నేరేడుచర్ల: జులై 14 తెలంగాణ పత్రిక :** సాగర్ ఎడమ కాలవ ఆయకట్టు రైతా గానికి నీటి విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తాసిల్దార్ కార్యాలయం ముందు నీటి విడుదలను డిమాండ్ చేస్తూ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ. ప్రస్తుతం సాగరు నీటి మట్టం 550 అడుగులకు పైగా ఉన్నదని గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా జూలై నెలలోనే ఐదువందల యాభై అడుగులు నీరు చేరడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేస్తూ ఆయకట్టు పరిధిలో రైతాంగం వరి నారు మళ్ళు సిద్ధం చేసుకున్నారని అయితే గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో నారుమళ్లు ఎండిపోతున్నాయని వాటి రక్షణ కోసం నీటి విడుదల ఎంతో అవసరంగా భావించి ప్రభుత్వం తక్షణమే నీటి విడుదల చేయాలని కేవలం 1500 క్యూసెక్కులు కాకుండా ఎక్కువ పరిమాణంలో నీళ్లు విడుదల చేయాలన్నారు.చివరి భూములు కూడా నీరు అందాలంటే కనీసం 5000 తీసుకొని విడుదల చేయాలని ఈ సీజన్లో యూరియా కొరత ఉన్నట్లుగా రైతాంగం ఆందోళన చెందుతున్న విషయాన్ని వ్యవసాయ అధికారులు గమనించి యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని బ్లాక్ మార్కెట్కు తరలకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నదని అధిక రేట్లకు యూరియా విక్రయిస్తున్న డీలర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆయన వెంట రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నల్ల మేకల వెంకన్న పంగా నరసింహారావు మాలోతు మంగత జక్కుల అంజయ్య మాతంగి రామకృష్ణ పులిగిల్ల మునెయ్య పాల్గొన్నారు.

# స్పందన నాట్య కళామండలి హుజూన గర్ వారి ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం

**మఠంపల్లి, జూలై 14(తెలంగాణ పత్రిక) :** పౌరాణిక జానపద చరిత్ర మక సాంఘిక నాటికలు,నా టకాలు ,ఏకపాత్రాభినయాలు, నృత్య రూపకాలు, నృత్యాలు అనేక ప్రదేశాలలో ప్రదర్శించి అవార్డులు,రివార్డులు పొంది పేరు ప్రఖ్యాతలు గడించి ఇటీవల గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో విజేతగా నిలిచిన సూర్యాపేట జిల్లా హుజూనగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు స్పందన నాట్య కళామండలి పుష్ప కిరీటం శాలువా మెడల్ సీల్డ్ సన్మాన పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభ ప్రారంభకులుగా ధూళిపాళ్ల రామకృష్ణ ప్రసాద్, సభ అధ్యక్షులుగా గొట్టె రామయ్య ప్రార్థన గీతం గోకన పోయిన




వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన తన్నీరు మల్లికార్జునరావు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ చరమంద రాజు,ఏఎస్ఐ బలరాం రెడ్డి,ప్రముఖ కళాకారులు కంబాల శ్రీనివాస్,ధరమూరి వెంకటేశ్వర్లు,దొంతగాని సత్యనారాయణ, గోపు సెలినమ్మ, సోమ గాని రామన్న ,కోలా శ్రీనివాస్, చిలకరాజు లింగయ్య ,కొట్టు రాము వేల్పుల మోస ,ఇందిరాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పందన నాట్య కళామండలి అధ్యక్షులు కొట్టు లక్ష్మీనారాయణ బాబు మాట్లాడుతూ డాక్టర్ గుంటి పిచ్చయ్యకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ రావడం హుజూర్ న గర్ నియోజకవర్గానికి తెలంగాణ ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో కవులు,కళాకారులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**కామారెడ్డి టౌన్, జులై 14 (తెలంగాణ పత్రిక) :** జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్ మరియు చందర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాల నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలిని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తగిరంచ నరసింహారెడ్డి వ్రాసిన వీడియో సాంగ్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ పోటీనిహరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ
అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1




నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయనీ, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారనీ చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల విడుదల చేస్తామన్నారు.
పోటీ ఐదు విభాగాలలో..1. 1వ తరగతి నుండి 5వ తరగతి, 2. 6వ తరగతి నుండి 8వ తరగతి3. 9వ తరగతి నుండి 12వ తరగతి4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు5. ఇతరులు / సాధారణ పౌరులుపోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్ర %https:// ecomitram.app/nspc/%అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందనీ, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందనీ, ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పోటీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దారాం రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ ఎస్ ప్రభుత్వం లో నే వందల కోట్ల నిధులు మంజూరు.లికాంగ్రెస్లో వచ్చిందేమీ లేదు నర్సంపేటకు నిధులు తెచ్చింది ఏమీ లేదు

- పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ ప్రచారం
- గత ప్రభుత్వంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తున్నారు.
- మార్పు అంటే పాత పనులు రద్దు లేదంటే సొంత కాంటాక్ట్ కంపెనీకి అగ్రిమెంట్ అదేనా మార్పుఅంటే.
- యూరియా పై ఎప్పుడైనా సమీక్షించారా మళ్లీ రైతులు యూరియా కోసం చెప్పులను లైన్లో పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు



**నర్సంపేట జులై 14 తెలంగాణ పత్రిక :** నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ....ఈ సందర్భంగా మాట్లాడుతూ....రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా వరంగల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రాముఖ్యతను తగ్గించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నర్సంపేట లో బిఆర్ఎస్ ప్రభుత్వం లొ వచ్చిన వందల కోట్ల నిధులను పనులను ఆపి పాత పనులను మాధవరెడ్డి సొంత కాంట్రాక్ట్ గా మార్చుకుంటున్నాడు.వంద శాతం తండాలలో కొన్ని కోట్ల బిటి రోడ్ల పనులు రద్దు..మీ అవగాహన లేని ప్రభుత్వం రైతు రుణ మాఫీ పూర్తి కాలే ...అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్క పని చేయలేదు..ఇందిరమ్మ ఇల్లు పేరిట కాంగ్రెస్ పార్టీ వసూలు తో దోపిడీ చేస్తున్నా ముఠా..వడ్లబస్తాకి 5 కిలోలతో రైతుల దగ్గర దోపిడీ చేసిన కాంగ్రెస్ పార్టీ కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను దోపిడీ చేశారు .అధికార కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లాలో కుక్కల పోటీ తో అభివృద్ధి శూన్యం ....మన రాష్ట్రంలో వరంగల్ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యతను తగ్గించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను రద్దు చేస్తుంది.గత ప్రభుత్వం లో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తున్నారు. గ్రామం లో మధ్యలో కనెక్టివిటీ కోసం మంజూరు చేసిన రోడ్లను మార్పు పేరుతో అభివృద్ధి అడ్డుకుంటున్నారు.జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల మధ్య కుక్కల కొట్లాట గా మారింది. సొంత కాంట్రాక్ట్ పనుల కోసం పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ
ప్రచారం చేసుకుంటున్నారు.లీగల్ గా అగ్రిమెంట్ చేసుకున్న పనులను ఎందుకు రద్దు చేస్తున్నారు. మార్పు అంటే పాత పనులు రద్దు లేదంటే మీ సొంత కాంట్రాక్ట్ కంపెనీకి అగ్రిమెంట్ అదేనా మార్పు అంటే.గతంలో రెండో విడత నష్టపరిహారం కోసం మంజూరు చేసిన నిధులను విడుదల కోసం ప్రయత్నం చేసి రైతులను ఆదుకోండి.అది చాత కాదు కానీ పనులను రద్దు చెయ్యండి అధికారులపై ఒత్తిడి చెస్తున్నారు.యూరియా పై ఎప్పుడైన సమీక్షించారా.! మళ్ళీ రైతులు యూరియా కోసం చెప్పులను లైన్ లో పెట్టే పరిస్థితి తీసుకొచ్చారు.రెవిన్యూ అధికారులు మట్టి దందా లో వాటా దారులు గా ఉన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాలం లో ఎమ్మెల్యే అడ్డుకున్న పనులను, రద్దు పనులను, వాళ్ళ నాయకుల అరాచకాలను ప్రజలకు వివరిస్తాం. ప్రజల తీర్పుతో అధికారపార్టీ నాయకులు ఆగడాలకు అడ్డుకట్ట వేస్తాం....ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర మాజీ డైరక్టర్, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీ లు మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు....

# పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత

- గత పది సంవత్సరలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు
- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**వేములవాడ,జులై,14, తెలంగాణ పత్రిక :**పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండలం పరిధిలోని 9 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్,అర్హులైన 44 మందికి 14 లక్షల 20 వేల విలువ గల, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్బన్, పట్టణ పరిధిలోని 10 లక్షల 72 వేల విలువ గల 32 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విప్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన కానీ ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడ రద్దు చేయకుండా నూతన పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.గత పది సంవత్సరాల్లో పది రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదన్నారు. తెలంగాణా వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారికి కార్డులు ఇస్తూ వెంటనే 6 కిలోలో సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 61 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు,27 లక్షల 83 వేల అదునపు ఇంటి సభ్యులను రేషన్ కార్డుల్లో నమోదు చేసినట్లు తెలిపారు.నిరుపేదలకు పక్క ఇంటి నిర్మాణం కోసం వారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ సమావేశంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని అమలు చేసేందుకు పంచాయతీ రాజ్ చట్టం-2018కి సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దహన భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14:** ఈరోజు 14-7-25 ,భారతీయ జనతా పార్టీ ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షుడు బిఆర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పులంగ్ చౌరస్తా వద్దా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది బట్టి విక్రమార్క పదవిలో ఉండి ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా భారతీయ జనతా పార్టీ మీద మాట్లాడటం చాలా సిగ్గుచేటు ముఖ్యంగా రోహిత్ వేముల దళితుడు కాదని తాను బీసీ వడ్డెర వర్గానికి సంబంధించిన వ్యక్తి అని సైబరాబాద్ పోలీసులు హైకోర్టు ఇచ్చిన నివేదికలో పేర్కొనడం జరిగింది అలాగే 2024 మే 4న సైబరాబాద్ పోలీసులు హైకోర్టు ఇచ్చిన నివేదిక ప్రకారం రోహిత్ వేముల ఆత్మహత్యకు కుల వివక్ష కారణం కాదని అలాంటి ఆధారాలు ఏది కూడా దొరకలేదని వారు సమర్పించడం జరిగింది కోర్టు తీర్పును కూడా తక్కువ చేసి మాట్లాడుతున్న బట్టి విక్రమార్క గారు ఇదేనా మీరు రాజ్యాంగానికి ఇచ్చే విలువ గౌరవం కోర్టు తీర్పు అంగీకరించని నేతలు అధికారంలో ఉండడం చాలా ప్రమాదకరం ముఖ్యంగా ఎఫ్ఐఆర్లో లేని వారి పేర్లు వారు కారణమని చెప్పడం ఇంకా దుర్మార్గం ఈ చర్యలను భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తీవ్రంగా ఖండిస్తూ ఉంది హైకోర్టులో ఈ కేసు విచారణ ముగిసింది ఇప్పుడు మళ్లీ ఈ కేస్ ని ప్రస్తావించడం కేవలం బురదజల్లే రాజకీయాలు చేయడం లేనిపోని ఆరోపణలు చేసిన బట్టి విక్రమార్క గారు వెంటనే క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్ దాసారం కుమార్ దేవర్ సంజు సాయి వర్ధన్ బాలకృష్ణ ముత్యాలు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికైన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఎంప్లాయిస్ యూనియన్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14 :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన రామ్ చందర్ నాయక్ పేర్కొన్నారు.ఏకగ్రీవంగా ఎన్నికైన ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా ఎ.ఎన్ నరహరి నాయక్,ట్రెజరర్ గా ధరమ్ సింగ్ నాయక్, ఆర్గనైజర్ సెక్రటరీగా ఎల్ రవీందర్ లను ఎన్నుకున్నట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆదేశాల మేరకు వారి ప్రత్యేక చొరవతో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులందరూ తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకొని బంజారా ఐక్యత ఏంటో మరోసారి చాటి చెప్పారన్నారు. అదేవిధంగా ఈ పదవులు తమకు శాశ్వతం కాదని ముఖ్యంగా బంజారా ఉద్యోగుల సమస్యలను అలాగే బంగారు తాండాలలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే అంతవరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తామని అన్నారు. బంజారా ఉద్యోగులు అందరూ ఉద్యోగ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ధైర్యంగా ముందుకు వచ్చి తమ కార్యవర్గం దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

# తమ పంట పొలంలోకి అక్రమంగా ప్రవేశించి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- బాధితుడు మహిపాల్ రెడ్డి ఆవేదన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14:** డొంకేశ్వర్ మండలం గాదేపల్లి గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి యొక్క పంట భూమి జి.జి నడుకుడ గ్రామ శివారులోని తమ సాగు భూమి 1129 సర్వేనెంబర్ లో 5 ఎకరాల ఏడు గుంటల భూమి తన పేరుపై ఉందని అయితే తమ భూమి ఇరు ప్రక్కన ఉన్న 1128,1130 సర్వే నెంబర్లలో ఉన్న మోతే రమణ,మోతే గంగారెడ్డి లకు సంబంధించిన కుటుంబ సభ్యులతో పాటు మరో సర్వే నంబర్ కు చెందిన బద్దం మల్లారెడ్డి, గంపల కళ్యాణ్ కుటుంబ సభ్యులు తన పంట భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే గతంలో డొంకేశ్వర్ మండలం సర్వేయర్ అందరికీ మూడుసార్లు నోటీసులు ఇచ్చి సర్వేనెంబర్ 1128,1129, 1130 సర్వే భూముల్లో హద్దులు పాటించి పంచనామ చేశారని తెలిపారు.అయితే గతంలో ఆర్మూర్ ఆర్డీవో సర్వే నెంబర్ 1129కి రక్షణ కల్పించాలని నందిపేట్ ఎస్ హెచ్ ఓ కి,డొంకేశ్వర్ ఎమ్మార్వో కి ఆదేశాలు సైతం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఆర్డీవో ఆదేశాలు స్థానిక ఎమ్మార్వో ఆదేశాలు పోలీసులకు సైతం లెక్కచేయకుండా వారు తమపై అక్రమ కేసులు బనాయిస్తూ తమ కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇప్పటికీ కూడా అధికారుల ఆదేశాలు పట్టించుకోకుండా తమ పక్కనున్న సర్వేనెంబర్ 1128, 1130 కి చెందిన వారు ట్రాక్టర్లతో తమ పంట పొలంలో దున్నుతూ తమను సాగు చేయకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని బాధితులు మైపాల్ రెడ్డి వేడుకున్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొండి

- ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన అర్లీ గొడిసెర గ్రామస్తులు
- కొందరు నకిలీ డి-1 పట్టాలు సృష్టించి కబ్జాకు పాల్పడుతున్నారంటూ ఆరోపణ




**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 14 (తెలంగాణ పత్రిక):** ప్రభుత్వ భూమికి నకిలీ డి-1 పట్టాలు సృష్టించి కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడు తున్నారంటూ లోకేశ్వరం మండలంలోని అర్లీ -గొడిసెరా గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్లీ-గొడిసెరా గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 40, 312,320 లలో సుమారు 50 నుంచి 60 ఎకరాల ప్రభుత్వ భూమి కలదని దీనిపై కన్ను వేసిన మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూమన్న మరియు నాలం గంగయ్య అనే ఇద్దరు వ్యక్తులు అధికారులను మచ్చిక చేసుకుని నకిలీ డి1 పట్టాలను సృష్టించి మా గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గ్రామస్తులకు గానీ, పశువుల మేతకు గానీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని అదేవిధంగా కబ్జాకు పాల్పడుతున్న సదరు వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గోపిడి రమణ రెడ్డి, మాస్కట్ పోతన్న, లచ్చన్న, రాజు, వినోద్, ప్రవీణ్, కోమటి సాయన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 94 ఫిర్యాదులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 94 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లతో పాటు మెప్మా పీ.డీ రాజేందర్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి పెళ్లి పత్రిక అందజేసిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు



**సంగారెడ్డి జూలై 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె జయ రెడ్డి గారి పెళ్లి ఆహ్వాన పత్రికను కాంగ్రెస్ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కుటుంబ సమేతంగా సోమవారం అందించారు. ఆగస్టు ఏడవ తేదీన సంగారెడ్డి లోని శ్రీ రామ మందిరంలో జరిగే తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని రాహుల్ గాంధీని కోరారు. ఆయన వెంటనే టి జి ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి భార్య మరియు కుమార్తె జయ రెడ్డి, కుమారుడు దత్తు రెడ్డి ఉన్నారు. సంగారెడ్డి లో జరిగే పెళ్లికి రాహుల్ గాంధీ వంటి అగ్ర నేతలు రావడం చాలా అభినందనీయమని వారు తెలిపారు. నిశ్చితార్థ సమయంలో కూడా వివిధ ప్రముఖులు రావడం మరియు సీఎం, రేవంత్ రెడ్డి కూడా రావడం జరిగినది మంత్రులు అందరూ రావడం జరిగినది కాబట్టి. వివాహానికి రాహుల్ గాంధీ గారికి ఆహ్వాన పత్రిక అందించడం అభినంద ీనీయమని వారు కోరారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలి మండల వ్యవసాయ అధికారి జావిద్..



**( తెలంగాణ పత్రిక రేగోడు జులై 14) :**రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలని మండల వ్యవసాయ అధికారి జావిద్ అన్నారు. సోమవారం మండలంలోని మర్పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటను మండల వ్యవసాయ అధికారి జావిద్, ఉద్యాన అధికారి సంతోష్ ఆయిల్ ఫామ్ తోట ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ఎకరా వరి సాగుకు సరిపోయే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ తోటను సాగు చేయ వచ్చన్నారు. ఒక ఎకరా కి 57 చెట్లు వేస ుకోవచ్చు అన్నారు, ఒక చెట్టుకు 200 రూపాయలు ఉంటే ప్రభుత్వం 20 రూపాయలకే రైత ులకు అ ం ది ం చ డ ం జరుగుతుందన్నారు , డ్రిప్పులో కూడా ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ బీసీ రైతుల కు90 శాతం ఓసి రైతులకు 80% లభిస్తుందని అన్నారు, ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండానే కంపెనీవాలే ఆయిల్ గేలలను కొనుగోలు చేస్తారని తెలిపారు.

రైతుబంధు తో పాటు ఎకరానికి4200 సాగు ఖర్చుల కింద ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.

# గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వేములవాడ, జులై,14, తెలంగాణ పత్రిక :**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట రాజన్న ఆలయ ఈవో రాధాబాయ్ ఉన్నారు.

# మునిపల్లి మండల ఇందిరమ్మ ఇండ్ల ఆర్.టి.ఐ చట్టం -2005 ప్రకారం వివరాలు అందించాలని

- కంటెస్టెడ్ ఎమ్మెల్యే శరత్ కుమార్



**తెలంగాణ పత్రిక జూలై 14మునిపల్లి :**మండలం లోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పూర్తి వివరాలను,లబ్ధి దారుల పేర్లు ,మొదలైన వివరాలు ఆర్.టి.ఐ చట్టం-2005 ప్రకారం వివరాలు అందించాలని కోరుతూ మునిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రామలింగం గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ డాక్టర్ సుల్తాన్ గారు మరియు విద్యార్థుల రాజకీయ పార్టీ సంగారెడ్డి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే శరత్ కుమార్ మాట్లాడుతూ అసలైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని,ఇళ్ల కేటాయింపులు పారదర్శకంగా ఉండాలని ,ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని కోరారు..ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మైనార్టీ నాయకులు సోషల్ జస్టిస్ సుల్తాన్ ,చంద్రశేఖర్,విద్యార్థి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ద

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి



**జన్నారం, జూలై 14 తెలంగాణ పత్రిక :**ప్రజావాణిలో ఐదు దరఖాస్తులను స్వీకరించామని స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం జన్నారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిదశాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో పెద్ద ఎత్తున చేరికలు



**భిక్నూర్ మండల్ జులై 14 ( తెలంగాణ పత్రిక ) :**భిక్నూర్ మండల కేంద్రంలో తిప్పపూర్ గ్రామంలో బీజేపీ, బి ఆర్ స్ నుండి కాంగ్రెస్ లోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. దాదాపు 50 మంది కార్యకర్తలు మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. చేరిన సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి అలాగే వారు అందించే సంక్షేమ పథకాలు ఎంతో ఆకర్శించాయి అని తెలియజేసారు. షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో పార్టీ ని బలోపేతం చేస్తాం అని పార్టీ కోసం సాయ శక్తుల పనిచేస్తాం అని తెలిపారు.

# అటవీ ఆంక్షలు ఎత్తివేయాలి



**మంచిర్యాల జిల్లా :** కవ్వాల్ అభయారణ్యంలో అటవీ ఆంక్షలు ఎత్తివేయాలని జన్నారం మండల అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అటవీ ఆంక్షలతో అభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అటవీ ఆంక్షలు ఎత్తివేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అభివృద్ధి కమిటీ కన్వీనర్ శ్రీ రామోజీ కొండయ్య, కోకన్వీనర్ కోడూరి చంద్రయ్య, బీసీ మహిళా సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు గూడ అశోక్, ఆడెపు లక్ష్మీనారాయణ, కడార్ల నర్సయ్య, దాసరి శ్రీనివాస్, ఒడిపల్లి రామన్న, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా బోరు వేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలంటూ వినతి



**మఠంపల్లి, జూలై 14(తెలంగాణ పత్రిక) :**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం భీల్యా నాయక్ తండా లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న ప్రభుత్వ భూమి లో బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నాయకుడు అక్రమంగా బోర్ ఏర్పాటు చేశాడని వెంటనే దానిని తొలగించాలని మండల తహసీల్దార్ కు, మండల అభివృద్ధి అధికారికి బి జె పి తరుపున సోమవారం వినతిపత్రం అందజేసినట్లు బీజేపీ నాయకులు బానోత్ రంగా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు గ్రామాన్ని ఇప్పటి వరకు దోచుకున్నారని ఆరోపించారు. మండల అధికారులు స్పందించి వెంటనే బోర్ ను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంమాలో బీజేపీ ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు ఆరాల సైదులు,భీల్యా నాయక్ తండా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దారావత్ నాగరాజు నాయక్, దారావత్ నాగా నాయక్,దారావత్ జగన్ నాయక్,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**భిక్నూర్ టౌన్, జులై 14 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నా సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ శాసనసభలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేయడంతో భిక్నూర్ మండలం బీసీ వర్గాల్లో హర్షం వ్యక్తపరిచారు రేవంత్ రెడ్డి చిత్రపటానికి భిక్నూర్ మండలం వర్గల వారు పల్లాభిషేకం చేసారు.”

RNI No. APTEL/2008/23008
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
Epaper.Telanganapatrika.in


# బదిలీపై వచ్చిన ఎస్ ఐ కి ఘన సన్మానం

- దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :** ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం యొక్క మెమొంటోను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఎస్ఐ తో మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తమరి దృష్టికి వచ్చినవి పరిష్కరించాలని శాంతి భద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులకు తగిన సూచనలు చేయాలని అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి,చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నగేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.?

# నూతన పాఠశాలలో ప్రవేశాలకై సర్వే



**జగిత్యాల జిల్లా జూలై (తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ని మాదాపూర్ కాలనిలో నూతనంగా ఏర్పాటైన ప్రాథమిక పాఠశాల లో ప్రవేశాలకై విద్యా శాఖ సిబ్బంది మరియు స్థానిక కౌన్సిలర్, మునిసిపల్ రిసోర్స్ పర్సన్,అంగన్ వాడి టీచర్,పరేన్స్ కమిటీ సభ్యులు మాదాపూర్ కాలనీ నందు సర్వే నిర్వహించారు.ఈ సర్వే లో 30 మంది విద్యార్థులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మినారాయణ, ఆర్ పి ఇర్ఫాన బేగం,అంగన్ వాడి టీచర్ అనసూయ,పేరెంట్స్
కమిటీ సభ్యులు షేక్ అజర్,రిహన బేగం,సి.ఆర్.పి లు టి.సత్యనారాయణ రావు,దేవేందర్, పి.గంగాధర్,మాన్విత,జ్యోతి లు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడి బ్రెయిన్ డెడ్



**మఠంపల్లి, జూలై 14(తెలంగాణ పత్రిక) :** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు సాముల కోటిరెడ్డి (45)బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా వారం రోజుల్లో ఆరోగ్యం విషమించడంతో అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ తరలించడం జరిగింది.22 సంవత్సరాలపాటు ఆర్మీ లో దేశానికి సేవలంధించిన కోటిరెడ్డి ఇటీవలే పదవివిరమణ చేసి తన స్వగ్రామానికి చేరుకున్నారు.జవాన్ కు బ్రెయిన్ డెడ్ కావడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

# కామారెడ్డి ప్రజావాణికి 95 అర్జీలు



**కామారెడ్డి, జులై 14 (తెలంగాణ పత్రిక) :** ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ ల తో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి ఆర్జి దారులకు న్యాయం చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**వేములవాడ జులై 14తెలంగాణ దినపత్రిక :** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రవేశించిన ఎమ్మెల్యేకి దేవస్థానం అధికారులు, అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వస్తితో స్వాగతం పలికారు. స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అద్దాల కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో శ్రీమతి రాదాబాయి ఎమ్మెల్యే కి శేష వస్త్రం కప్పి,స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు,ఏఈఓలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్,జి.అశోక్ కుమార్,ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస్ శర్మ, ఇన్స్పెక్టర్ ఎం.రాజేందర్ మరియు ఆలయ ఉద్యోగులు కూడా ఉన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ



**గంగాధర జులై 14 (తెలంగాణ పత్రిక):** గంగాధర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ భీమ్ రావ్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని, భవనం నిర్మించిన భూమి యొక్క వివరాలు, స్టేషన్ లో ఉన్న క్రైమ్ వాహనాలు, ప్రమాదానికి గురైన వాహనాల వివరాలు ,స్టేషన్ రికార్డ్స్, నీటి సరఫరా, కరెంటు సరఫరా, సిసిటివి ల పనితీరు, మొక్కల పెంపకం, స్టేషన్ కి కేటాయించిన ప్రాపర్టీ వివరాలు, పోలీసు వాహనాల పనితీరు, అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ లలో స్టేషన్ ఎస్సై వంశీ క్రిష్ణ, ఆర్ ఎస్సై తిరుపతి, ఎఎస్సై లు మల్లేశం, భగవాన్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు

# తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మహిళా కమిషన్ కు తెలంగాణ జాగృతి నాయకుల ఫిర్యాదు
- మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట నాయకుల ఆందోళన



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మహిళా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం తెలంగాణ మహిళా కమిషన్ కార్యాలయంలో ఈమేరకు ఫిర్యాదు చేశారు. చైర్ పర్సన్ నేరెళ్ల శారద అందుబాటులో లేకపోవడంతో కమిషన్ సభ్యులు సుదం లక్ష్మీ, రేవతి రావు, ఉమ, అఫ్రోజ్ సహీనాకు ఫిర్యాదు అందజేశారు. ముందస్తు సమాచారం ఇచ్చినా చైర్మన్ అందుబాటులో లేకపోవడంపై జాగృతి నాయకులు అసహనం వ్యక్తం చేశారు. చైర్ పర్సన్ అందుబాటులో లేరని చెప్తూ సెక్రటరీ సైతం ఫిర్యాదు లేఖను తీసుకోవడానికి అంగీకరించలేదని.. మహిళలను కించపరిచే వ్యక్తుల విషయంలో ఇలాంటి వైఖరి మంచిది కాదన్నారు. సభ్యులు స్పందించి ఫిర్యాదును చైర్ పర్సన్ దృష్టికి తీసుకెళ్లి తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు చేసిన వారిలో మహిళా జాగృతి అధ్యక్షురాలు మరిపల్లి మాధవి, సీనియర్ నాయకులు వరలక్ష్మీ, పడాల మనోజ, దేశపాక సుచిత్ర, సంధ్య రెడ్డి, షాహీన్, పరమేశ్వరి, కుసుమ రజిత, రజితా రెడ్డి తదితరులు ఉన్నారు.మహిళా కమిషన్ ఎదుట నాయకుల ఆందోళనతీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన తమను కమిషన్ లోపలికి అనుమతించకపోవడంపై తెలంగాణ మహిళా జాగృతి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకు కమిషన్ గేట్లు మూసేశారని, తమను ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. రెండు గంటల పాటు మహిళా కమిషన్ కార్యాలయం ఎదుట ఎండలో బైఠాయించి ఆందోళనకు దిగారు. మహిళలను కించపరిచిన వ్యక్తులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందా అని ప్రశ్నించారు. కమిషన్ చైర్ పర్సన్ జోక్యం చేసుకొని కొందరు నాయకులను లోపలికి అనుమతించడంతో ఆందోళన విరమించారు.

# ముప్కాల్ పోలీస్ స్టేషన్ ను ఖాళీ చేయండి:కలెక్టర్ ను కోరిన గంగపుత్రులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జూలై 14 :** తమ సంఘ భవనం లో ఉన్న పోలీస్ స్టేషన్ ను వెంటనే ఖాళీ చెయ్యాలంటూ ముప్కాల్ మండల గంగాపుత్రులు మూకుమ్మడిగా సోమవారం నిజామాబాద్ వచ్చి ప్రజావాణి లో ఉన్న కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ముప్కాల్ మండలం ఏర్పాటు అయ్యాక తాత్కాలిక అవసరాల కోసం తమ సంఘంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ఇచ్చామని అప్పటినుంచి ఇప్పటివరకు ఖాళీ చేయడం లేదని గంగపుత్రుల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు నూతనంగా పోలీస్ స్టేషన్ కొరకు ఒక సంవత్సరం పాటు అద్దెకు కోసం ఇచ్చామన్నారు. కానీ ఎనిమిది ఏళ్ళు గడుస్తున్నా ఇంకా ఖాళీ చేయడం లేదని వారు వాపోయారు.అప్పుడు అత్యవసర పరిస్థితుల్లో తమ గంగపుత్ర సంఘం ను పోలీస్ స్టేషన్ కోసం అద్దెకు ఇవ్వాలని ముప్కాల్ లోని అన్ని కులాల సంఘాలు తమ మీద ఒత్తిడి తెచ్చాయన్నారు.అందుకే అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు సంఘ భవనం పోలీస్ స్టేషన్ కొరకు ఇవ్వడంతో తమకు ఎలాంటి సంఘ భవనం అందుబాటులో లేకపోవడంతో మా సంఘం ముఖ్య కార్యక్రమాలు సమావేశాలు శుభ, అశుభ,కార్యక్రమాలు మరియు మత్స్యకారుల సొసైటీ అభివృద్ధి గురించి మాట్లాడుకునేందుకు ఆరుబయట నిర్వహించుకోవాల్సి వస్తుందన్నారు పోలీస్ సూచన మేరకు స్టేషన్ కోసం మరో చూపించమని ఆర్యవైశ్య సంఘం సభ్యుని భవనం చూపించడం జరిగింది. దానికి కావాల్సిన మరమ్మతులు ఖర్చు కొరకు అన్ని సంఘాల సభ్యులు రూ 1,92,లక్షలు జమ చేసి రెండు సంవత్సరముల కిరాయి కట్టడం జరిగిందన్నారు కానీ పోలీసులు స్టేషన్ ను ఆ సంఘం ఖాళీ చేసి కొత్త భవనం లోకి రావడానికి నిరాకరిస్తున్నారు.ఈ విషయము మీరు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుతున్నాము కావున మాకు న్యాయం చేయా లని కోరుతున్నామని ముప్కాల్ గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్య దర్శులు ఈ వినతి పత్రాన్ని ప్రజావాణిలో కలెక్టర్ కు అందజేశారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 14 :** జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్య వర్గం కృషి చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఈనెల 9న నిర్వహించిన టి యు డబ్ల్యు జే, ఐ జేయు జిల్లా శాఖ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. సురేంద్ర కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి ఇమ్రాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోపాల చారి, రాష్ట్ర మీడియా సెల్ సభ్యులు టీవీ సూర్యం, దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు ఆదిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందిస్తూ వారి సంక్షేమమే ధ్యేయంగా నూతన కార్యవర్గ సభ్యులు పని చేయాలని సూచించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతి నెల ఏదో ఒక మండల కేంద్రంలో నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నికల వరకే విభేదాలు ఉంటాయని, ఎన్నికల అనంతరం అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ ఆలీ ఆల్లె రాము, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, చింతల నరేష్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణకు తెర కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ షురూ

- జిల్లాలో 78,179 కుటుంబాలకు ప్రయోజనం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై 14(తెలంగాణ పత్రిక) :** పదేళ్ల నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన పత్రికా ప్రకటన జారీ చేశారు.జిల్లాలో కొత్తగా 78,179 రేషన్ కార్డులు,రాష్ట్రంలో కొత్తగా 5.61 లక్షల రేషన్ కార్డులు జారీ కానుండగా, కరీంనగర్ జిల్లాలో 78,179 తెల్ల రేషన్ కార్డులు పంపిణీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. జిల్లాలోని 16 మండలాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఒకటవ దశలో 38282 మంది, రెండో దశలో 47,120 మందిని కలుపుకొని మొత్తం 78,179 రేషన్ కార్డులు పంపిణీ కానున్నాయని ఆయన చెప్పారు.ఇక మండలాల వారీగా చూస్తే మానకొండూర్ మండలంలో 5113 కొత్త రేషన్ కార్డులు, తిమ్మాపూర్ మండలంలో 3,366,శంకరపట్నం మండలంలో 3,256 కార్డులు, గన్నేరువరం మండలంలో 1,520, కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో 18,484, కరీంనగర్ మండలంలో 4,381, కొత్తపల్లి మండలంలో 5,079, రామడుగు మండలంలో 4,315 , సైదాపూర్ మండలంలో 3,098, హుజూరాబాద్ మండలంలో 6,031, జమ్మికుంట మండలంలో 5,060, ఇల్లందకుంట మండలంలో 2,374, వీణవంక మండలంలో 3929, చొప్పదండి మండలంలో 3,842, చిగురుమామిడి మండలంలో 3,172, గంగాధర మండలంలో 5,159 కొత్త కార్డులు జారీ కానున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు.ఇక నుంచి పాత వారితోపాటు కొత్త రేషన్ కార్డు దారులు కూడా చౌకధరల దుకాణాల నుంచి సన్న బియ్యం పొందుతారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డులపై నాణ్యత కలిగిన సన్నబియ్యం ఇస్తున్న మాదిరిగా దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇవ్వడం లేదని ఆయన స్పష్టం చేశారు. కార్డుల జారీ ప్రకియ నిరంతర కొనసాగుతున్నందున ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 14 :** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో కలిసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిషనల్ అధికారి మధుసూదన్,కోరుట్ల, మెట్పల్లి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి శ్రీనివాస్,వివిధ జిల్లా అధికారు లు,తపసీల్దర్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంతడుపుల నాగరాజును సన్మానించిన(1991-92) బ్యాచ్




**మందమర్రి టౌన్ జులై 14 (తెలంగాణ పత్రిక) :** మందమర్రి,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల (ఒర్రగడ్డ) బడిలో సీనియర్ బ్యాచ్ (1990-91) మిత్రుడు అంతడుపుల నాగరాజుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గుర్తించి తెలంగాణ టూరిజం / సంస్కృతిక శాఖ మండలిలో సభ్యుడు గా నియమించిన సందర్భంలో సీనియర్ బ్యాచ్ (1990-91) మిత్రుల పిలుపు మేరకు.(1991-92) బ్యాచ్ తరపున వెళ్లి వారి యొక్క ర్యాలీ ప్రోగ్రాం లో పాల్గొని ర్యాలీ తదనంతరము సీనియర్ బ్యాచ్ మిత్రుడు అంతడుపుల నాగరాజు అన్న ధన్యవాదములు తెలిపి శాలువాతో సన్మానం చేయడం జరిగినది

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి

■ డిప్యూటీ తశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు



**చిగురుమామిడి,జూలై14 (తెలంగాణ పత్రిక):** చిగురు మామిడి మండలం నవాబుపేట్ గ్రామంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు.మా గ్రామ వాగులోని ఇసుక అక్రమంగా తరలించకుండ జాగ్రత్తలు తీసుకోవాలని.మా గ్రామం కరీంనగర్ జిల్లాలో చివరి గ్రామం అవ్వడం చేత సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటూ ఉంది కావున అక్రమాదారులు ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎదెచ్చగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు కాబట్టి అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుకను తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇసుక తరలింపు వలన భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది దాని వలన వ్యవసాయంలో కూడా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి పర్యావరణ దృష్ట్యా సానుకూలంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా నవాబుపేట గ్రామ వాగుకి సరిహద్దు లు నిర్ణయించాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణి నీ గ్రామ వాసులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు పచ్చిమట్టల అజయ్ కుమార్.టీ.ఆర్ ఏం. ఎస్.ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి.బోయినీ వంశీకృష్ణ. బోయినీ హరీష్.మట్టి ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపాన వ్యసనాన్ని విడనాడండి

■ సైకియాట్రిస్ట్ డా. బి ప్రవీణ్ కుమార్ పిలుపు



**సిరిసిల్ల టౌన్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :** సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పవర్లూమ్ కార్మికులకు మద్యపాన వ్యసన విముక్తికై ప్రముఖ సైకాలజిస్ట్ కె . పున్నం చందర్ కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని గణేష్ నగర్ లో సోమవారం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ బి ప్రవీణ్ కుమార్ హాజరై కార్మికులకు పలు సూచనలు చేశారు. మద్యపాన వ్యసనం మూలంగా శారీరక, మానసిక, కుటుంబపరమైన అనర్థాలను కార్మికులకు వివరించారు. లివర్ సమస్యలు గుండె సంబంధిత వ్యాధులు మెదడుపై ప్రభావం వలన మెమరీ లాస్, డిప్రెషన్, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఏర్పడతాయన్నారు. జీర్ణ సంబంధిత సమస్యలు ఏర్పడి ఎతోపాగస్, లివర్, ప్యాంక్రియాస్ సమస్యలు ఏర్పడి క్యాన్సర్లకు దారి తీస్తాయని వివరించారు. మానసిక భావజాల సమస్యలలో భాగంగా నిరాశ, డిప్రెషన్, ఆత్మహత్యకు ప్రయత్నాలు ఆందోళన కోపం పెరగడం నిర్ణయ సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు. సైకాలజిస్ట్ పున్నం చందర్ మాట్లాడుతూ కుటుంబ, సామాజిక పరంగా కుటుంబ కలహాలు, విడాకులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం, పనితీరు తగ్గిపోవడం వంటి అనర్థాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఆర్థికంగా దెబ్బతినడం అసామాన్య ప్రవర్తన ఏర్పడుతుంది అన్నారు. మద్యపానం మానేయడం వల్ల జరిగే మంచి గురించి కార్మికులకు వివరిస్తూ లివర్ గుండె ఆరోగ్యం మెరుగుపడి రక్త పోటు నియంత్రణలో ఉంటుం దన్నారు. ప్రతి కూల ఆలోచనలు కోపం తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సిరిసిల్లలోని ప్రభుత్వ సాధారణ వైద్యశాలలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనము నుండి విముక్తి కోసం అధునాతన వైద్య చికిత్సలు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికుడు మంచ మల్లయ్య, మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ సిబ్బంది రాపల్లి లత, బూర శ్రీమతి, కొండ ఉమా, కార్మికులు పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత కోసం ఓ కుటుంబం ఎదురుచూపు

**జమ్మికుంట జూలై 14 (తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి ఆ ఊరిలో నారగోని శ్రీనివాస్ కుటుంబం సంతోషంగానే ఉంది. శ్రీనివాస్, తన భార్య, ముద్దుల కుమారుడు, కుమార్తెతో కలిసి చిన్నపాటి కష్టాలైనా చిరునవ్వుతో ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నాడు. తల్లిదండ్రులకు ఆయనే అన్నీ. పెద్దయ్యాక తమకు అండగా నిలుస్తాడని, తమ వృద్ధాప్యంలో చూసుకుంటాడని ఆ తల్లిదండ్రులు కలలు కన్నారు.విధి ఆడిన వింత నాటకం

కానీ, 2021వ సంవత్సరం ఆ కుటుంబాన్ని చీకట్లోకి నెట్టింది. శ్రీనివాస్‌కు ఉన్నట్టుండి మెదడుకు సంబంధించిన తీవ్రమైన వ్యాధి సోకిందని తెలిసింది. ఆ మాట వినగానే కుటుంబం తల్లడిల్లిపోయింది. ఆపరేషన్ చేయాలని వైద్యులు చెప్పడంతో, ఉన్న కొద్దిపాటి ఆశలను అంటిపెట్టుకుని, కుటుంబ సభ్యులు ఎలాగోలా డబ్బులు సమకూర్చారు. అప్పులు చేశారు, చిన్నపాటి పొదుపును తీశారు. శ్రీనివాస్‌ను బతికించుకోవాలనే తపనతో ఆపరేషన్ చేయించారు. ఆపరేషన్ విజయవంతమైందని వైద్యులు ప్రకటించినప్పుడు, ఆ కుటుంబం గుండెల్లోంచి ఒక పెద్ద బరువు దిగిపోయినట్లనిపించింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. శ్రీనివాస్ కోలుకుని తిరిగి వస్తాడని ఆశపడ్డారు.కానీ, విధి మరో వింత నాటకానికి తెరతీసింది. ఆపరేషన్ తర్వాత శ్రీనివాస్ ఆరోగ్యం మెరుగుపడటానికి బదులు, క్రమంగా క్షీణించడం మొదలైంది. శరీరంపై నియంత్రణ కోల్పోయాడు. నెమ్మదిగా, కొద్దికొద్దిగా కదల్లేకపోయాడు. చివరకు, గత రెండు సంవత్సరాలుగా శ్రీనివాస్ మంచానికే పరిమితమయ్యాడు. కనీసం లేచి కూర్చోవడానికి కూడా ఆయనకు వేరొకరి సాయం కావాలి. కన్నీటి గాథ కుటుంబం పడిన వేదన అంతా ఇంతా కాదు. ఎన్నో ఆసుపత్రులు, పెద్ద పెద్ద నగరాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్... ఎక్కడికి వెళ్లినా ప్రయోజనం లేకపోయింది. వేలకు



వేలు, లక్షలకు లక్షలు నీటిపాలయ్యాయి. వైద్య పరీక్షల కోసం, మందుల కోసం శ్రీనివాస్ కుటుంబం తమకున్న ఆస్తిపాస్తులన్నీ అమ్ముకుంది. సొంత ఇంటి స్థలాన్ని అమ్ముకున్నారు. ఇంకా డబ్బు సరిపోకపోవడంతో, తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర అప్పులు చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయారు.

శ్రీనివాస్ తల్లి కన్నీటిపర్యంతమవుతూ, “మాకు ఒక్కగానొక్క కొడుకు వాడు. అల్లారుముద్దుగా పెంచుకున్నాం. పెద్దయ్యాక మాకు అండగా ఉంటాడని ఆశపడ్డాం. ఈ వయసులో మమ్మల్ని చూసుకుంటాడనుకుంటే, వాడే మంచానికే పరిమితమయ్యాడు. మా జీవితాలు తలకిందులయ్యాయి,” అంటూ గుండెలవిసేలా రోదిస్తోంది. శ్రీనివాస్‌కు భార్యతో పాటు, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్నపిల్లల భవిష్యత్తు, కుటుంబాన్ని పోషించాల్సిన భారం, వైద్య ఖర్చులు... ఈ ఆలోచనలన్నీ ఆ కుటుంబాన్ని నిరంతరం వేధిస్తున్నాయి. సహాయం కోసం ఆరాటం ఇప్పటికే ఆస్తులన్నీ కోల్పోయి, అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆ కుటుంబానికి ప్రస్తుతం వైద్య ఖర్చులకు, మందులకు, కనీసం పూట గడవడానికి కూడా డబ్బులు లేవు. వారి జీవితం ప్రశ్నార్థకంగా మారింది. నిస్సహాయ స్థితిలో ఉన్న



శ్రీనివాస్ కుటుంబం ఇప్పుడు సమాజం వైపు, దాతల వైపు, ప్రభుత్వం వైపు ఆశగా చూస్తోంది.ప్రభుత్వం గానీ, స్థానిక నాయకులు గానీ, కనీసం దాతలు గానీ ముందుకు వచ్చి తమ కుటుంబానికి అండగా నిలిచి, తోచిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వారు చేతులు జోడించి వేడుకుంటున్నారు. ఒకప్పుడు తమ కాళ్ళ మీద తాము నిలబడిన ఆ కుటుంబం, ఇప్పుడు కనీసం ఆకలి తీర్చడానికి కూడా పరుల సహాయం కోసం ఎదురుచూస్తోంది. ఈ కన్నీటి గాథ విన్న ప్రతి ఒక్కరి హృదయం కరిగిపోక మానదు. వారి ఆశలన్నీ ఇప్పుడు మన సహాయం మీదే ఆధారపడి ఉన్నాయి. ఎవరైనా ఆర్థిక సహాయం చేయాలనుకునేవారు నేరుగా గాని లేదా గూగుల్ పే, ఫోన్ పే నెంబర్ : 9652536615 (నారగోని మౌనిక ) ద్వారా గాని హార్దిక సహాయం అందించగలరని కోరుతున్నారు.

# ఎన్.హెచ్.ఆర్.సి మంచిర్యాల జిల్లా చైర్మన్ గా శ్రీపతి రాములు నియామకం

**నస్పూర్, తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 14:** నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గా నస్పూర్ పట్టణానికి చెందిన శ్రీపతి రాములు గౌడ్ ను నియమించినట్లు స్టేట్ చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి రాములు గౌడ్ మాట్లాడుతూ, సంస్థ నియమ, నిబంధనలు పాటిస్తూ, సంస్థ లక్ష్యాల కోసం పని చేస్తానని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూస్తానని, ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని, పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు.



# ఉర్దూ మీడియం పాటశాలలో కేబుల్స్ వైర్లు ధ్వంసం





**పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై14:** పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలోగుర్తు తెలియని ఆకతాయిలు పాఠశాల గదుల తాళాలు పగలగొట్టి సీలింగ్ ప్యాన్లు, వాటర్ బోర్ కేబుల్స్, ట్యూబ్ లైట్లు ధ్వంసం చేశారని పాఠశాల ప్రధానోధ్యాయులు సాయికుమార్ తెలిపినారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి రెండోవ శనివారం, ఆదివారం రెండూ రోజులు సెలవులు ఉండడంతో సోమవారం పాఠశాల తెరిచపుడు లోపలికి వెళ్లి చూసేసరికి పాఠశాలలోని ఓ గది తాళాలను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు.గదిలోకి చొరబడి సీలింగ్ ప్యాన్లు, వాటర్ బోర్ కేబుల్స్, ట్యూబ్ లైట్లు, విలువైన స్విచ్ బోర్డు, సర్వీస్ వైర్ ధ్వంసం చేశారు. దీంతో వాటర్ బోర్ పని చేయక విద్యార్థులు ఇబ్బందులూ పడిన పరిస్థితి ఏర్పడింది.పోకిరీలు గతంలో ఇలాంటీ సంఘ టనలకు పాల్పడుతున్నారనీ పేర్కొన్నారు. ఘట నకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను పిర్యాదు చేసినట్టు ప్రధానోపాధ్యాయులు సాయికుమార్ తెలిపారు.

# 29వ ఆవిర్భావ సభ కరపత్రం ను ఆవిష్కరించిన సంఘ నాయకులు

**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్,జూలై14(తెలంగాణ పత్రిక) :** సోమవారం రోజున ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ సభ కరపత్రం సంఘ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మానుపాటి రవి ఎరుకల మాట్లాడుతూ ఎరుకల హక్కుల పరిరక్షణ తమ లక్ష్యమని తెలిపారు. ఆగస్టు 3 తేదీన హైదరాబాద్ సుందరయ్య భవన్ లో జరుగు 29వ ఆవిర్భావ దినోత్సవానికి మేధావులు,విద్యావంతులు, ఉద్యోగులు,మహిళలు, సంఘ నాయకులు,అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు 29 సంవత్సరాలుగా ఎరుకల హక్కుల పోరాట సమితి అహర్నిశలు ఎరుకల జాతి హక్కుల కోసం పోరాడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎరుకుల హక్కుల



పోరాట సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బిజిలి శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బిజిలి శ్యామ్,ఉపాధ్యక్షులు బిజిలి శ్రీనివాస్,ఆలిండియా ఎరుకల ఉద్యోగుల సంఘం జాతీయ కో కన్వీనర్ దాసరి కిషన్,ఎరుకల ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కో కన్వీనర్ ఒలుగుత్తుల పోచయ్య మాజీ కార్పొరేటర్ కుర్ర తిరుపతి, మనుపాటి సంపత్ కుమార్, మానుపటి శ్రీనివాస్, మానుపాటి రాజయ్య, ఓలుగుత్తుల లచ్చయ్య, మనుపటి తిరుపతి, కుర్ర సంపత్, కట్ట మల్లేశం, ఓలుగుత్తుల, శ్రీకాంత్, సంఘ నాయకులు పాల్గొన్నారు

# ప్రాణం తీసిన చేపల వేట



**గంగాధర జులై 14 (తెలంగాణ పత్రిక) :** రామడుగు మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (28) అనే వ్యక్తి ఆదివారం రోజున సాయంత్రం సమయంలో గంగాధర మండలం కొండన్నపల్లి గ్రామ శివారులో ఉన్న వరద కాలువలో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి కాలువలో పడిపోయాడు. ఈత రాకపోవడం వలన నీటిలో మునిగి చనిపోయాడని అతని సోదరుడు ఇమ్రాన్ తెలిపాడు. ఇర్ఫాన్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు శోక సముద్రం లో మునిగిపోయారు. సోదరుని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ తెలిపారు.

# మానసిక రోగులకు వైద్య శిబిరం



**ఎల్లారెడ్డి, జులై14(తెలంగాణ పత్రిక ):** సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మానసిక వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం నిర్వహించినట్లు జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఫిట్స్,నిద్రలేమి,ఆల్కహాల్ సంబంధిత వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి,మందులు పంపిణీ చేశామన్నారు.అవసరం మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,బానిస కావొద్దని సూచించారు.మెడికల్ ఆఫీసర్ దివ్య,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరాజు,ఎస్ డబ్ల్యు రాహుల్ ఉన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణం

■ ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు



**హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :** మంచిర్యాల్ జిల్లా లక్షెట్టిపేట్ పట్టణము నుండి ఇంటింటా హనుమాన్ చాలీసా నిత్య పారాయణం చేస్తూ 4223 వ రోజుసందర్భంగా సుమారుగా 12 సంవత్సరాల నుండి హనుమాన్ చాలీసా భక్త బృందం జైన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కమిటీ సభ్యులు నాగేష్, రాంరెడ్డి,పరమేశ్వర్ ఆలయ సిబ్బంది మోహన్, ప్రవీణ్ ఆలయ అర్చకులు వంశీధరచార్యులు, నవీన్ శర్మ పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం చేసారు. ఈ సందర్భంగా వచ్చిన భజన భక్తులు మాట్లాడుతు మాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ రాములవారి దర్శనం చేసుకుని హనుమాన్ పారాయణము జైశ్రీరామ్, రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై అంటూ హనుమాన్ పారాయణంతో దేవాలయం అంత రామ నామాల తో ప్రతిధ్వనించడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ సుమారుగా 130 కిలోమీటర్ల దూరం నుండి వచ్చిన హనుమాన్ భక్త బృందానికి దేవుని కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలుతో ఉండాలని అభినందిస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శించుకున్న వారికి దేశంలో ఎక్కడి నుండి వచ్చిన భక్తులకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 26 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్.




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14:** ఈ రోజు నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమీషనర్పి సాయి చైతన్య, ఐ.పి.ఎస్., తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 26 ఫిర్యాదు లను స్వీకరించారు.

# సమస్యల పరిష్కారానికి వేదిక ప్రజావాణి



**మంచిర్యాల జిల్లా :** ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక ప్రజావాణి అని జన్నారం మండల తాసిల్దార్ రాజ మనో హర్ రెడ్డి అన్నారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారు స్వీకరించారు. జన్నారం పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో రోడ్డును బాగు చేయించాలని ఐద్వా మహిళా సంఘం అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ తో పాటు మహిళలు తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అలాగే కాలనీలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వాలన్నారు. పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, తదితర వాటిపై అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను సిబ్బందితో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఆ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంగీత, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, పలు శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణి



మఠంపల్లి, జూలై 14(తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర భారీ నీటి పారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను, బాధిత కుటుంబాలకు అంద జేయడం జరిగింది. మఠంపల్లి మండలం నిమ్మతండా కు చెందిన దారావత్ బుజ్జి భర్త బాబు 26000/- ,బానోతు అనిల్ తండ్రి దేవోజీ బోడబండతండా 15500/-,బానోతు లక్ష్మి భర్త దీప్ల, భీల్యానాయక్ తండా 21500/- బానోతు చాంది భర్త దేవోజీ బోడబండ తండా 60000/-,దారావత్ హసలి భర్త సీతలా, అంత్యతండా 27000/-, చెక్కులను మఠంపల్లి ప్రాధమిక సహకార సంఘం వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్ సోమవారం అందించారు,ఈ కార్యక్రమంలో దారావత్ నాగరాజు నాయక్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,దారావత్ రాజాఇతర నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో






మందమర్రి టౌన్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :చదువే జ్ఞానం.చదువే ధైర్యం..చదువే లక్ష్యం. చదువే మన గమ్యం చదువు చదివించుఅమ్మ ఆదర్శం యూత్ మందమర్రి పట్టణ మేదరి బస్తీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్లు మరియు స్కెచ్ పెన్నులు ఇవ్వడం జరిగింది,ఇట్టి కార్యక్రమం లో అమ్మ ఆదర్శం యూత్ వ్యవస్థాపకులు బండారి రవికుమార్, జిల్లా సెక్రటరీ మంతెన సుమన్, లింగంపల్లి శ్రీధర్, ఎనగందుల రజనీకాంత్, మంకాళి సతీష్, రత్నం సాగర్,కొనగంటి నరేందర్ మరియు చిలుక వెంకటేష్ లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, పాలుగోన్నారు

# నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ని కలిసిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14 :నిజామాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ టి. యాదగిరిరావు పుష్పగుచ్ఛంను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ని స్వాగతిస్తూ అభినందించారు.ద

# సుందరగిరి గ్రామం మీదుగా ఫోర్‌లేన్ వద్దు

- ఏకగ్రీవంగా తీర్మానించిన సుందరగిరి గ్రామస్తులు
- వందలాది ఇళ్లు కోల్పోతున్నామన్న బాధితులు
- ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని విజ్ఞప్తి



చిగురుమామిడి,జూలై14 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ నుంచి కొత్తపల్లి వరకు ఫోర్‌లేన్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెల్సిందే.అయితే రోడ్డు విస్తరణతో తాము ఇళ్లు కోల్పోతున్నామనిచిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామస్తులు అంటున్నారు.రోడ్డు విస్తరణతో ఇళ్లు పూర్తిగా కోల్పోతున్నామని,గ్రామం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని కోరుతున్నారు. గ్రామం మీదుగా రోడ్డు వద్దంటూ ఇటీవల హుస్నాబాద్ - కరీంనగర్ రహదారిపై ధర్నా నిర్వహించి తమ నిరసన తెలిపారు. తాజాగా సోమవారం సుందరగిరి గ్రామంలోని రైతువేదికలో సమావేశమై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఇందులో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులందరూ హాజరై గ్రామం మీదుగా కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని ఏకగ్రీవంగా ఆమోదించారు.రోడ్డు విస్తరణతో రూ.లక్షలు వెచ్చించి కట్టు?కున్న ఇళ్లు కోల్పోతామని,తమకు ఆధారమే లేకుండా అవుతుందని తెలిపారు.తమ ఆవేదనను గుర్తించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టవద్దని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్ తదితరులు హాజరయ్యారు.ఇళ్లు కోల్పోతున్న ప్రజలు వందలాదిగా తరలివచ్చారు.

## అన్నపూర్ణ సేవా సంస్థాన్లో హనుమాన్ చాలీసా భక్త బృందం



హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :లక్షెట్టిపేట్ పట్టణము నుండి హనుమాన్ చాలీసా భక్త బృందం గత 12 సంవత్సరాల నుండి 4223వ రోజున కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనం చేసుకుని అనంతరం అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ ఇల్లంతకుంట లో హనుమాన్ భక్త బృందం లక్షట్ పేట్ శ్రీనివాస్ బృందం హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమం నిర్వహించడం జరిగినది తదనంతరం వచ్చిన భక్త బృందమునకు అన్నపూర్ణ సేవాసమితి ద్వారా అన్న ప్రసాద వితరణ జరిపించడం జరిగినది. లక్షట్ పేట్ వైశ్యులు జైన శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా పూజలకు అన్ని సౌకర్యాలు కల్పించినందుకు అన్నపూర్ణ సేవ సమితి అధ్యక్షులు కాసం నగేష్ ను గౌరవప్రధమంగా శాల్వాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాసం నాగేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ సలహాదారులు కంభంపాటి శివ శంకర్, మాడిశెట్టి రాంబాబు, తమ్మిశెట్టి సాంబమూర్తి, కొమురవెల్లి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్



రంగారెడ్డి జూలై 14 ( తెలంగాణ పత్రిక):- నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవాలని, అనవసరమైన ఆపరేషన్లు,టెస్టులు,మెడిసిన్ పేరుతో జరిగే దోపిడీని అరికట్టి,ప్రయివేటు దయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలి అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.జగన్ అన్నారు.రంగారెడ్డి జిల్లాలో విచ్చల విడిగా ప్రైవేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడిని అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పాల శివశంకర్,చెనమోని రాఘవేందర్,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గజ్జల మహేష్,ఆవుల వినోద్,సొప్పరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం అన్యాయం

- బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆరోపణ




సిరిసిల్ల టౌన్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :ఇందిరమ్మ కమిటీల పేరు మీద కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడం అన్యాయమని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, గూడూరి ప్రవీణ్, గుండ్లపల్లి పూర్ణచందర్, గుండారపు కృష్ణారెడ్డి, ఎండి సత్తార్, సురేష్ నాయక్ తో కలిసి సోమవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ నేతలపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిష్పక్షపాత విధానాలతో అర్హులైన వారిని గుర్తించి డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వడం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కొందరు కాంగ్రెస్ నాయకులు కళ్ళుండి చూడడం లేదని, మెదడుండి ఆలోచించడం లేదని విమర్శిస్తూ మండేపల్లి, శాంతినగర్, రగుడు, పెద్దూర్ లో భారీ ఎత్తున డబుల్ బెడ్ రూమ్, ఇల్లు నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే అన్ని మండల కేంద్రాలలో, పలు గ్రామాలలో కూడా డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇచ్చామన్నారు. డబుల్ బెడ్ రూమ్ పేదవాడి కలగా పేర్కొంటూ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా ఇస్తామని చెప్పడం జరిగిందని ఇప్పుడు ఆ ఇసుక దొరకడం గగనమైపోతోందని విమర్శించారు. మూడు వేలకు తక్కువ కాకుండా ఇసుకకు డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇంటికి ఇచ్చే ఐదు లక్షలు, ఇసుకకే ఒక లక్ష రూపాయలు విచ్చించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అన్ని రకాల నిర్మాణాలకు ఇసుకను అందుబాటులో ఉంచేలా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలని ఆ ఇళ్లకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కలెక్టర్ మేడం... లోహిత్ సాయి ఆసుపత్రిపై విచారణ చేపట్టాలి

- వారంరోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం
- సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడు శ్రీకాంత్ హెచ్చరిక



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న లోహిత్ సాయి ప్రైవేటు ఆసుపత్రిపైన విచారణ చేపట్టాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కే.హైమవతిని కలిసి సమస్యను తెలిపి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ జులై 11వ తేదీన సిద్దిపేటకు చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి అపెండెక్స్ సర్జరీ నిమిత్తం లోహిత్ సాయి ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యిడని... , కేవలం వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఇర్ఫాన్ మరణించాడని ధ్వజమెత్తారు. ఈసీజీ, బీ.పీ, షుగర్, రక్తపరీక్ష వంటి తదితర వైద్య పరీక్షలు నిర్వహించకుండానే నేరుగా ఎక్కువ డోస్ ఉన్న అనస్తీసియా ఇంజక్షన్ ను ఆసుపత్రి వైద్యుడు దేవేందర్ ఇవ్వడం వల్లే ఇర్ఫాన్ అనే వ్యక్తి చనిపోయినట్లు తెలిపారు. అనుభవం లేని వైద్యునితో సర్జరీలు చేపిస్తున్నందునే అనేకమంది సామాన్య ప్రజలు ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ఒకసారి సర్జరీ చేసినట్లు, ఒకసారి తమ ఆసుపత్రిలో ఎలాంటి సర్జరీ చేయలేదని పొంతనలేని సమాధానాలు చెపుతున్నారని మండిపడ్డారు. ఒకవేళ అన్నిరకాల వైద్య పరీక్షలు చేసినట్లయితే రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనూ ఈ ఆసుపత్రిపైన ఎన్నో ఆరోపణలు ఉన్నట్లు గుర్తు చేశారు. ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ భాస్కర్ ఇప్పటికీ ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం లేదని ఆరోపిoచారు. తక్షణమే ఇట్టి ఆసుపత్రిపైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనల చేపట్టి ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం




హుస్నాబాద్, జులై 14 (తెలంగాణ పత్రిక) :సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం కారణంగా అనేక మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్లు లేనందున విద్యార్థులు ఎంసెట్ కౌన్సిలింగ్, డిగ్రీ, ఇంటర్ అడ్మిషన్లకు అర్హత కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.ఆర్ఐ తన బాధ్యతలపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, “నాకు టైం లేదు”, “రేపు రా” అనే తీరుతో విద్యార్థులను అవమానపరిచే స్థాయిలో తిరస్కరిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ రెవెన్యూ కార్యాలయాలు, మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు భవిష్యత్ భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, సర్టిఫికెట్ల జారీ పనిలో అలసత్వం వల్ల విద్యార్థుల సంవత్సరమే వృథా కావచ్చని, తక్షణమే పెండింగ్ ఉన్న సర్టిఫికెట్లు జారీ చేసి, వారి భవిష్యత్‌కు అండగా నిలవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఇంకా ఎన్ని రోజులు తిరగాలి?“ఏవరమైతే చదువు కోసం పోరాడుతున్నామో... అదే చదువు తలకిందులవుతోంది! అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు అప్రమత్తమై విద్యార్థులకు న్యాయం చేయాలని, కాలయాపన చేసే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# మహిళా సాధికారత సాధనే ప్రభుత్వ లక్ష్యం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి
- రూరల్ సెగ్మెంట్ లో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబురాలు
- కలెక్టర్ తో కలిసి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14: మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం విస్తృత కార్యక్రమాలను అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో ఇందిరా మహిళా శక్తి సంబురాలను సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. బోర్గం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, లోన్ బీమా, బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటుతో వ్యాపార లావాదేవీల నిర్వహణ ద్వారా సాధించిన ఆర్థిక ప్రగతి గురించి ఆయా సంఘాల మహిళా సభ్యులు వివరిస్తూ, తోటి సభ్యులలో స్ఫూర్తిని పెంపొందించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ చేపట్టిన వెనువెంటనే ఉచిత ప్రయాణాన్ని అమలులోకి తెచ్చిందని గుర్తు చేశారు. మహిళల ఉచిత ప్రయాణ చార్జీలను ప్రభుత్వమే భరిస్తోందని, 18 నెలల కాలంలోనే ఆర్టీసీకి రూ. 6500 కోట్లు చెల్లించిందని అన్నారు. మహిళా సాధికారతను కేవలం నినాదానికే పరిమితం చేయకుండా ఆచరణలో అమలు చేసి చూపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలను లబ్దిదారులుగా ఎంపిక చేస్తూ ఇందిరమ్మ ఇళ్ళను వారి పేరిట మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా లబ్దిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. స్వశక్తితో మహిళలు సాధికారత దిశగా పయనించేలా సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ అద్దె బస్సులు, పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు, మహిళా శక్తి బజార్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో బడులలో మౌలిక సదుపాయాల కల్పన పనులు, స్కూల్ యూనిఫామ్ ల స్టిచింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి అనేక అంశాలలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తూ వారి ఆర్థిక పురోగతికి బాటలు వేస్తోందని అన్నారు. ఏటా రూ. 25 వేల కోట్ల చొప్పున నాలుగేళ్లలో మహిళల సంక్షేమ, అభివృద్ధికి ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. కేవలం ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా రాజకీయ రంగంలో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించేలా చట్టసభలలో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళా సంఘాలకు సూచించారు. కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో పంపిణీ చేస్తోందని అన్నారు. జిల్లాలోని 20,547 మహిళా సంఘాలకు రూ. 21.69 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వివరించారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 5781 మహిళా సంఘాలకు రూ. 5.91 కోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ప్రమాద బీమా, బీమా లోన్, బ్యాంకు లింకేజీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ వివరించారు. ప్రమాద బీమా అమలు వల్ల బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల బీమా పరిహారం వర్తించడంతో పాటు మహిళా సంఘం యధావిధిగా కొనసాగేందుకు బీమా దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో మహిళల అభ్యున్నతి కోసం విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ వేడుకలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, సొసైటీల చైర్మన్లు, జిల్లా, మండల మ హి ళా సమాఖ్యల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# దళిత ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. కొప్పుల రమేష్ మాదిగ పుట్టినరోజు ని ఘనంగా నిర్వహించిన

- పుట్టినరోజు నాడు ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం. జిల్లా ప్రధాన కార్యదర్శి. భూపతి శ్రీనివాసరావు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం: నియోజకవర్గం పరిధిలోని. కొత్తగూడెం క్లబ్బులో. దళిత ముద్దుబిడ్డ. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు. కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు. కొత్తగూడెం ఆర్ సి రిపోర్టర్. కొప్పుల రమేష్ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని. కేకు కట్ చేసి. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిన. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి. భూపతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో. బహుజన సమాజ్ వాజ్ పార్టీ. కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు. కురుమేల్ల శంకర్. మనం టౌన్ రిపోర్టర్. యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు. కోదాడ శ్రీనివాస్ యాదవ్,చదరవాడ సూరి. మాదిగ ఐక్యవేదిక నాయకులు. వేల్పులు భాస్కర్. ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్. రామకృష్ణ. భద్రాద్రి న్యూస్ ఎడిటర్. సైదులు. మురళి. బీసీ సంఘం నాయకులు. శ్రీరంగి శ్రీనివాస్. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్. అఫ్జల్. రాము నాయక్. మాగం నరేష్, మంద వెంకటేశ్వర్లు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్. సూర్య భాయ్. యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# ఆగని కల్తీ కల్లు దందాకల్తీ కల్లుకు అమాయకులు బలి

- కోట్లకు పడగలెత్తిన విక్రయదారులు
- దాడులు చేసేకొద్దీ లభ్యమవుతున్న మత్తు పదార్థాలు




**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అనుమతి లేని కళ్ళు దుకాణాలతో పాటు అనుమతి ఉన్న దుకాణాల్లో కల్తీకల్లు తయారీ విచ్చలవిడిగా సాగుతోంది. కల్లు తాగిన వారు ఇల్లు గుల్ల చేసుకుంటుండగా కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. ఒక వైపు కల్తీ కల్లు తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నా యదా విధిగా కళ్ళు విక్రయాలు కొనసాగుతున్నాయి. జీడిమెట్ల రామ్ రెడ్డి నగర్ లో కల్తీ కళ్ళు కలకలం సృష్టించింది. ఆదివారం జీడిమెట్లలో కల్లు తాగిన నిజామాబాద్ కు చెందిన దంపతులు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తుండడంతో సికింద్రాబాద్ గాంధీ ధవాఖానకు తరలించారు. గత శుక్రవారం కల్తీ కళ్ళు తాగి దాదాపు 9 మంది మృతిచెందగా ఇంకా 58 మంది నిమ్స్, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.బస్తీలే కళ్ళు కాంపౌండ్లకు అడ్డాలు...ప్రకృతి సిద్ధమైన తాటి ఈత కళ్ళు చెట్ల నుంచి తీసిన కల్లు ఆరోగ్యకరమైనది. స్వచ్ఛమైన కళ్ళు సేవించడం ద్వారా కిడ్నీ సంబంధిత వ్యాధులు కూడా తొలగిపోతాయి. సాధారణంగా చెట్ల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట కల్తీ తక్కువే. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడంతో అప్పటివరకు ఈ వృత్తిపై ఆధారపడిన గీత కార్మికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడం ఫలితంగా కల్లుకు కొరత ఏర్పడింది. గుడుంబా దొరక్కపోవడం, మద్యం ధరలు ఎక్కువ కావడంతో రోజువారి కూలీలు కృత్రిమంగా లభించే కల్లుకు అలవాటు పడుతున్నారు. ప్రజల్లోని కళ్ళు బలహీనతను కొంతమంది కళ్ళు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, అల్ఫాజోలమ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలను వినియోగించి కల్తీ కళ్ళును తయారు చేస్తున్నారు. తయారీ మోతాదుకు మించి రసాయనాలను వినియోగిస్తుండడంతో కల్తీకల్లును సేవించిన వారు అస్వస్థకు గురై ఆసుపత్రి పాలవుతున్నారు. కల్తీ కల్లును కట్టడి చేయలేరాకల్తీ మద్యం, నాన్ డ్యూటీ ఫెయిడ్ లిక్కర్ ను అరికట్టడంలో అధికారులు తీసుకుంటున్న శ్రద్ధ కల్తీ కల్లును కట్టడి చేయడంలో తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆల్ఫా జోలోమ్ అనే ప్రమాదకరమైన కెమికల్ ను కలిపిన కల్లు తాగిన అమాయక ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఎక్సైజ్ పోలీసుల దాడుల్లో ఆల్ఫాజోలం పట్టుబడుతున్నా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు కేసు విచారణలో లోతుగా వెళ్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మృతదేహం తరలించే స్థోమత లేకపోయే...శంషిగూడ శ్రీరామ్ నగర్ లో ఉంటున్న సీతారాం (47) గాంధీ ఆసుపత్రిలో సీపీఆర్ చేస్తుండగా గత బుధవారం ప్రాణాలు విడిచాడు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆ కుటుంబానికి మృతదేహాన్ని సొంతూరు తీసుకెళ్లే ఆర్థిక స్థోమత కూడా లేకపోయింది. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేసిన ఆర్థిక సాయంతో అంబులెన్స్ లో వనపర్తి జిల్లాలోని మదిగట్ల గ్రామానికి సీతారాం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు.బినామీ పేర్లతో లైసెన్స్ లు గీత కార్మికులు గ్రేటర్ హైదరాబాద్ లో తక్కువగా ఉంటారు. కొందరు బడా బాబులు బినామీ పేర్లతో ఎక్సైజ్ శాఖ వద్ద టిఎఫ్ టి (టీ ఫర్ ట్యాపర్స్) లైసెన్స్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. కల్లులో కలిపే భయంకరమైన కెమికల్స్ ను మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు సమాచారం. ఆల్ఫా జోలోమ్, డైజోఫాం వంటి మత్తు కెమికల్స్ ను కలిపి కల్తీ కళ్ళును తయారు చేసి విక్రయిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు. నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది..డైజోఫామ్ ఇతర రసాయనాలతో తయారుచేసిన కృత్రిమ కల్లును సేవించిన వారిలో నాడీ వ్యవస్థ దెబ్బతింటుంది. పిచ్చిపిచ్చిగా ప్రవర్తించడం నీరసం వంటి నొప్పులతో పాటు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉంది. మానసిక విచక్షణ కోల్పోయి పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తుంటారు. ఇటువంటి సమయంలో ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే ప్రాణాలకే ప్రమాదం. ఇటువంటి వారికి సర్జరీల సమయంలో నొప్పి నివారణ కోసం ఇచ్చే మత్తు ఇంజక్షన్లు కూడా పనిచేయవు. ఒక్కోసారి మోతాదుకి మించి కూడా డోస్ ఇవ్వాల్సి వస్తుంది. సాధ్యమైనంత వరకు కల్తీ కళు ్ళను సేవించకపోవడం ఉత్తమం.డాక్టర్ రాజేష్... న్యూరో సర్జన్

# తాడ్వాయి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డి, జులై14(తెలంగాణ పత్రిక):**తాడ్వాయి మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడుగా కాట్రోత్ నరేందర్,మండల ప్రధాన కార్యదర్శిగా మోహన్ నాయక్,సహాయ కార్యదర్శిగా భాష నాయక్,కోశాధికారిగా సేవియా నాయక్,గౌరవ అధ్యక్షుడిగా బాల్ సింగ్ నాయక్,ఆర్గనైజేషన్ కార్యదర్శిగా సేవలనాయక్ ను ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల కోసం మండలంలోని ఆయా తండాలకు చేందిన పెద్ద మనుషులు,కారోబార్లు హాజరై కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గానికి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు.ఆయనతోపాటు ఎలక్షన్ ఆఫీసర్ మోతిసింగ్ నాయక్,పెంటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బంజారా సోదరులందరికీ ఒకే తాటిపై తేవాలని బంజారా సేవా సంఘం ఎంతగానో కృషి చేస్తుందని,బంజారాల హక్కులకై నిరంతర పోరాటం చేస్తున్నదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా తండా వాసుల ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకున్నందుకు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.నూతన కార్యవర్గం బంజారాల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు.ద

ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల ఏఐబిఎస్ మండల అధ్యక్షులు రాంచందర్,మోతిరం నాయక్,సదర్ నాయక్,శ్రవణ్ నాయక్,లస్కర్నాయక్, మోతిరం, రమేష్,సత్తి పండు, రమేష్, విజయ్,సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన

- కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కొప్పుల రమేష్



**కొత్తగూడెం ఆర్ సి జూలై 14 (తెలంగాణ పత్రిక ) :** కొత్తగూడెం:- హైదరాబాదులోని ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా. బాధితుల చేపట్టి. తెలంగాణ రాష్ట్రంలోని. నివారియుడు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ. ప్రజా సమస్యలపై. ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మంత్రిగా. ఏ ప్రభుత్వమైనా. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో. పుట్టి పెరిగి. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో. వాటం మంటే ఎరగని నాయకుడు. ఎన్నో మంత్రి పదవులు చేబుని.జిల్లాలో సీనియర్ మంత్రిగా రాష్ట్రం లేని. ఏకైక సీనియర్ మంత్రిగా. తనకంటూ ముద్ర వేసుకొని. వ్యవసాయ రంగంలో. కొత్త సంవత్సరాలను తీసుకొచ్చిన మంత్రిగా. పేరు గావించారు. ఆయనే మన తెలంగాణ ముద్దుబిడ్డ. మన తుమ్మల నాగేశ్వరరావు. ఆయననే ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో. పార్టీ స్థితిగతులు పైన వారికి వివరించడం జరిగింది. నేను 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసినాను. నా మీద నమ్మకంతో లక్ష్మీదేవి పెల్లి మండల అధ్యక్ష పదవి కేటాయించాలని. మంత్రి కి వేడుకొనటం జరిగింది. ఆయన స్పందించి. కంపల్సరిగా నీకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని. రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి. నటరాజ్ తో మాట్లాడి. జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య తోసంప్రదించి. నీకు తగు న్యాయం జరిగే విధంగా చర్య తీసుకుంటాను అని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. కష్టపడే కార్యకర్తలకు గుర్తింపుగా పదవులు ఇవ్వాలని. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వం లో స్థానిక సంస్థ ఎన్నికల్లో. ప్రతి కార్యకర్త గుర్తింపుగా. వార్డు మెంబర్లుగా సర్పంచులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా అవకాశం కల్పించాలని. మంత్రి ని కలిసి విన్నవించుకోవడం జరిగింది. ఈసారి జిల్లాకు వచ్చినప్పుడు మల్ల ఒకసారి కలిసి మాట్లాడుతానని. ఆయన చెప్పడం జరిగింది. ఆప్యాయతంగా పలకరించి. జాగ్రత్తగా వెళ్ళండి మీకు నేనున్నానని భరోసా కల్పించారు

# తీన్మార్ మల్లన్న పై హత్యా ప్రయత్నం దుర్మార్గం

- భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్. మల్లెల రామనాథం



**కొత్తగూడెం ఆర్ సి జూలై 14 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం:-తరతరాలుగా అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్న బీసీల గురించి బడుగు బలహీన వర్గాల గురించి గొంతెత్తుతున్న తీన్మార్ మల్లన్న క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి మల్లన్నను హత్య చేయడం ద్వారా భవిష్యత్తులో బీసీల గురించి మాట్లాడే వాళ్లు ఎవరికైనా ఇదే గతే మీకు పడుతుందనే హెచ్చరిక చేయడానికి చేసిన అగ్రకుల అహంకార కుట్రనే నిన్న మల్లన్న పై జరిగిన దుర్మార్గం.అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బీసీల గురించి ఏమి చేయకుండా ,స్థానిక సంస్థలలో ఉన్న రిజర్వేషన్ శాతాన్ని 33 నుంచి 23 కి తగ్గించిన అగ్రకుల పార్టీ నాయకురాలు అయినా కలవకుంట్ల కవిత ఇవాళ బీసీల గురించి మాట్లాడటం ఒక డ్రామా అని,బీసీల గురించి మాట్లాడే అర్హత ఆమెకు లేదు అనే కోణంలో,మీకు మాకు కంచం పొత్తు లేదు బిమంచం పొత్తు లేదు అనేటువంటి తెలంగాణ సామెతని ఉదాహరించడమే పెద్ద నేరంగా ఘోరంగా,గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్న సామెత లాగా కవిత తన అగ్రకుల అహంకారాన్ని ప్రదర్శించడం అత్యంత దుర్మార్గం .అసలు రాజకీయాలలో సంస్కారం లేని భాషకు శ్రీకారం చుట్టిందే తమ కుటుంబ సభ్యులు అనే విషయాన్ని కవిత మరిచిపోవడం శోచనీయం . కాబట్టి సమాజం మొత్తం కూడా జరిగిన పరిస్థితిని అర్థం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారంలో భాగస్వాములను చేయటానికి కలిసి రావాలని బీసీలు తమ వర్గాల పట్ల జరుగుతున్న దుర్మార్గాలను ఐక్యంగా ఎదుర్కోవటానికి సిద్ధం కావాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఒకవేళ మల్లన్న ఏదన్న తప్పు మాట్లాడి ఉంటే దానికి సమాధానంగా చెప్పడానికి మీడియా ఉంది .పోలీసులు ఉన్నారు. న్యాయస్థానాలు ఉన్నాయి .ఇవన్నీ వదిలేసి రాజ్యాంగాన్ని గంగలో కలిపి తమ ఆధిపత్యానికి ప్రమాదంగా బీసీలు తయారవుతున్నారన్న బాధతో దుర్మార్గంగా ఆఫీస్ పై దాడి చేసి హత్యా ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంలో అత్యంత దుర్మార్గం .దీనిని సభ్య సమాజం ఖండించవలసిందిగా కోరుతున్నాము.

# కప్పపహాడ్ గ్రామానికి బస్సులు సమయానికి నడపాలి

- సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాసు



**ఇబ్రహీంపట్నం జూలై 14 ( తెలంగాణ పత్రిక):**-ఇబ్రహీంపట్నం మండలంలోని కప్పపహాడ్ గ్రామానికి బస్సులు సమయానికి నడపాలని సోమవారం రాస్తారోకో చేసి ధర్నా నిర్వహించారు.ఈ సంధర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్ మాట్లాడుతూ గతంలో బస్సు రెగ్యులర్ గా వచ్చేదని అన్నారు.సమయానికి బస్సు గతంలో 8 గంటలకు వచ్చే బస్సు ఇప్పుడు 8 గంటల 30 నిమిషాలకు రావడం జరుగుతుందన్నారు.అర్ధగంట లేటుగా రావడంతో స్కూల్ విద్యార్థులు,ఉద్యోగస్తులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.తక్షణమే పాత పద్ధతిలో కప్పపహాడ్ వచ్చే ప్రతి బస్సు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఇబ్రహీంపట్నం బస్సు డిపో ముందు పెద్ద ఎత్తున ఆందొళన కార్యక్రమం చేపడుతామని హేచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి జంగిలి ప్రభుదాస్,గ్రామ శాఖ కార్యదర్శి పల్లపు విగ్నేష్,సిపిఎం నాయకులు సురేష్,నర్సింహా, నారాయణ ,సంజీవ,ఎస్ ఎఫ్ ఐ నాయకులు వంశీ,వినయ్,గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాజంపేట మండల కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డి, జులై14(తెలంగాణ పత్రిక):**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం గ్రామీణ స్థాయిలో విస్తృతంగా బలోపేతం చేయడానికి మండలా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ సురేందర్ పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం రాజంపేట మండలంలో ఆల్ ఇండియా బంజారా నూతన కమిటీని జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ నాయక్,జిల్లా ఎన్నికల అధికారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతీసింగ్,పెంటయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.రాజంపేట మండల అధ్యక్షులుగా మూడవత్ గణేష్,మండల ప్రధాన కార్యదర్శిగా పండరి,మండల ఉపాధ్యక్షులుగా జైసింగ్ వస్రం,జాయింట్ సెక్రెటరీగా శివ కుమార్,బాలరాం,కోశాధికారిగా రవీందర్,గౌరవ అధ్యక్షులుగా కేతావత్ రవి మరియు ఇతర కమిటీ సభ్యులను నియమించి నియామక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో రాజంపేట మండలంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘాన్ని బలోపేతం చేసి బంజారాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు.తమకు కమిటీలో చోటు కల్పించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రవణ్ నాయక్,సదర్ నాయక్,మోతిరం నాయక్, లస్కర్,సత్తిపండు,శంకర్ నాయక్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతోకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది



**పరకాల నియోజకవర్గం జులై 14 తెలంగాణ పత్రిక :** పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అదేశాల మేరకు గీసుకొండ మండల పరిధిలోని కొమ్మాల గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన బాస్కె. స్వప్న శ్రీనివాస్ ఇల్లుకు ముగ్గు పోయుటకు పంచాయితీ కార్యదర్శి శంకర్రావు తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయిలి. ప్రభాకర్ . సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదవారి ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు నిర్మాణంపై నిర్లక్ష్యం వహించవద్దని,ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించేలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగారపు. స్వామి గ్రామ కమిటీ అధ్యక్షులు. ఈర్ల. ప్రవీణ్ బస్కే. మనీ మామునూరు స్వామి ఉంద్రా తి. స్వామి రాజు చంద్రు తదితరులు పాల్గొన్నారు

# గంగిరెడ్డి వెంకటరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం ఆర్ సి జూలై 14 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. పాండుంంగాపురం రైతు,గంగిరెడ్డి వెంకటరెడ్డి,రోడ్డు ప్రమాదంలో మణుగూరులో మరణించగా, పాల్వంచ కు తీసుకువచ్చారు. సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని, పాండురంగాపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి సోదరులు,కుటుంబసభ్యులు గంగిరెడ్డి సుందర్ రెడ్డి, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, డాక్టర్ గంగిరెడ్డి యుగంధర్ రెడ్డి,సూరసాని భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సోమా వెంకట్ రెడ్డి, కలగొట్ల నాగిరెడ్డి,మార్గం అంకయ్య, అడేపు చిన్న వెంకట్రామయ్య, అడేపు దయాకర్, కందుకూరి రాము, మాలోత్ కోటి నాయక్ ఉండేటి శాంతి వర్ధన్, డిష్ నాగేశ్వరరావు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మల్లురవి కి శుభాకాంక్షలు తెలిపిన కూన శ్రీశైలం గౌడ్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి జన్మదినాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మల్లు రవి నివాసంలో ఆయనను సోమవారం కలిసి శు భాకాంక్షలు తెలి యజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్,మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారీ

- గుడుంబా తయారీకి వినియోగించే బెల్లం, పటిక పట్టివేత



**హుస్నాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి హుస్నాబాద్, అక్కన్నపేట మండలం మరియు కోహెడ తదితర మండలాల పరిధి లోగల తండాలలో గుడుంబా తయారీ గుట్టు చప్పుడు కాకుండా నడుస్తుంది దీనికి తయారీకి వినియోగించే పటిక మరియు బెల్లాన్ని హుస్నాబాద్ ఎక్సైజ్ అధికారులు తమ సిబ్బందితో కలిసి పట్టుకున్న సంఘటన హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. అక్కన్న పేట వద్ద బోత్తల పర్రె తండకు చెందిన భూక్య రమేష్ అనే వ్యక్తి నుండి ఐదు కిలోల పటిక, 20 కిలోల బెల్లం రెండు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ పవన్ తెలిపారు. అయితే ఈ దందా గుట్టు చప్పుడు కాకుండా నడుస్తుందని కొందరి ఆవేదన. తండాలలో మళ్లీ గుడుంబా ఏరులై పారుతుందని దాని ద్వారా సామాన్య ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని గుడుంబాకు బానిసై చిన్న చితక కుటుంబాలు చిద్రమవుతున్నాయని ఇలా ఎక్సైజ్ అధికారులు స్పందించి దాడులు నిర్వహిస్తే దాదాపుగా గుడుంబా తయారీ అదుపులో వస్తుందని ప్రజలు కోరుతున్నారు.

## పచ్చని చెట్లు పరిరక్షణకు మెట్లు చెట్లను నాటి పరిరక్షించాలి

- డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గీత



చిన్నశంకరంపేట. జూలై.14 (తెలంగాణ పత్రిక) :ప్రతి ఒక్కరు గ్రామంలో చెట్లను నాటి పరిరక్షించుకోవాలని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గీత అన్నారు. చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తాండ గ్రామంలో సోమవారం గ్రామంలోని పాఠశాలలో చెట్లు నాటే వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, చెట్లు నాటడం కాదు వాటిని సంరక్షించుకోవాలన్నారు. పర్యావరణ కోసం ఇంటింటికి 5 చెట్లను నాటాలని ప్రజలకు సూచించారు. చెట్లు దత్తత తీసుకొని పెరిగే వరకు బాధ్యత వహించాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం, ప్రధానోపాధ్యాయులు ఫారెస్ట్ అధికారులు శ్రీనివాస్ కృష్ణ, ఖాజాపూర్ తాండవాసులు ధరావత్ రమేష్ లాల్య నాయక్ జగన్ ఇస్రా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక మధుసూదన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ జులై 14 ( తెలంగాణ పత్రిక):-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఒక ప్రయివేటు కార్యక్రమం నిమిత్తం సోమవారం మధ్యాహ్నం రామోజీ ఫిల్మ్ సిటీ కి విచ్చేసిన సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ి

## ఘనగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక జూలై 14 పుల్కల్ మండలం :లోని ఓ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ఏర్పాటుచేసిన సభలో శివనోల్ల గణపతి మాట్లాడుతూ ఉద్యమ చరిత్రను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను, భవిష్యత్ కార్యాచరణను వివరిస్తూ ప్రసంగించారు. ఈ 30 ఏళ్ల కాలంగా సహకరించిన గ్రామ పుర ప్రముఖులు, వివిధ కులాల పెద్దలు, రాజకీయ ప్రముఖులు, తదితర పెద్దల్ని వారు చేసిన సహకారాన్ని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపి భవిష్యత్ పోరాటానికి కూడా అండదండలు అందించాలని అణగారిన వర్గాల ఐక్యతకు బాటలు వేయాలని కోరడం జరిగింది. అనంతరం సహకరించిన శ్రేయోభిలాషులందరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈకార్యక్రమంలో .దప్పు మాణిక్యం. లక్ష్మణ్. శివనొల లక్ష్మయ్య. చంద్రయ్య .నారాయణ .కొనింటి మల్లేశం .తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసం ఒక రోజు పూసి వాడిపోయే పువ్వులకి ఎంత ఆత్మవిశ్వాసం ఉందో కదాలి





పుల్కల్ జూలై 14 :మనుషులం మనం ఆ మాత్రం ఉండదా మనకు ఆత్మ స్థర్యం మనిషి అన్నవాడు ఎప్పుడు ధైర్యంగా ఉండాలి. అంతేకాదు కష్టమైనా, సుఖమైనా, సమాభావనతో ఉంటూ నవ్వుతూ ఉండాలి అప్పుడే మనిషికి జీవితం అంటే భయం ఉండదు మరియు భవిష్యత్తు అంటే బాధ ఉండదు వర్షం కురిసిన తర్వాతనే ప్రకృతి మరింత అందంగా కనిపిస్తుంది, అలాగే మనిషి జీవితం కూడా అంతే సమస్యలు, కష్టాలు అధిగమిస్తేనే జీవితం విలువ తెలుస్తుంది, బేగరి రవికుమార్ (తెలంగాణ పత్రిక )ప్రతినిధి ఉమ్మడి పుల్కల్

## పైడిపల్లి మనోహర్ పేద ప్రజల బాగోగుల కోసం శ్రమించిన వ్యక్తి

- మనోహర్ దశదినకర్మల్లో పాల్గొన్న కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూలై 14 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని పాల్వంచ మండల కేంద్రంలో,కాంగ్రెస్ నాయకులు మనోహర్,పేద ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, దశదినకర్మల్లో కొత్వాల, పాల్గొన్నారు. సోమవారం పాల్వంచ పట్టణ పరిధి ఘట్టాయిగూడెం, లోని మనోహర్, స్వగృహంలో ఫ్లెక్సీకి కొత్వాల ,ఆయన కుమారుడు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, తో కలసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల్వంచ ప్రాంత ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న వ్యక్తి మనోహర్,అన్నారు..మనోహర్, ఆత్మకు శాంతి చేకూర్చాలని కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతి వర్ధన్, మాలోత్ కోటి నాయక్, నల్లమల సత్యం, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు,శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, ఎస్ కే భాష, మల్లికార్జున్, శివ, దప్పు రాము, గద్ద రాఘవయ్య, అలెక్స్, జగన్నాథం అజిత్, సరేష్, వేణు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుకాటుకు గురైన మహిళ సహాయం కోసం ఎదురుచూపులు



తెలంగాణ పత్రిక జూలై 14 ధర్మారం :ధర్మారం మండలం నాయకంపల్లి తండా తట్ల కవిత (35 ) తేలు కాటుకు గురై ఒళ్ళంతా విషం పాకి ప్రాణాపాయ స్థితిలో ఉంది..ప్రస్తుతం నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ లో చికిత్స తీసుకుంటున్నారు. హాస్పిటల్ ఖర్చులు 4 నుండి 5 లక్షల వరకు అవుతుందని డాక్టర్లు చెప్పుతున్నారు. ఇదివరకే వారి భర్త చనిపోవడం జరిగింది తట్ల కవితకు ఒక కుమారుడు తట్ల శ్రీధర్ (21) వారు నాయకంపల్లి తండా లో నిరుపేద జీవితం గడుపుతున్నారు. వారికి చాలా ఆర్థిక ఇబ్బందిగా ఉంది కావున మీకు తోచినంత ఆర్థిక సహాయం చేయగలరని కోరుతున్నాను...మీరు పంపే డబ్బులు వారికి ఎంతో అవసరంగా ఉంటుంది.. ఒక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారు.ఫోన్ పే 91 6300-575870 ఆదేవరతో కోరుతున్న తట్ల శ్రీధర్ ప్రజా ప్రతినిధులు వారికి సహాయం చేయాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

## రామన్నగట్టు రిజర్వాయర్ పనులు ప్రారంభించకపోతే ఆందోళన చేపడతాము

- నిధులున్న నిర్లక్ష్యమెందుకు
- పరిపాలన చేతకాక ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం
- మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి









తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి జూలై 14: వనపర్తి మండలం కాశింనగర్ ఎర్రగట్టు తండాకు చెందిన ఏ.నరసింహా, నీలేశ్వర్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 మంది కార్యకర్తలు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లు వేశామని కానీ ఉన్న సంక్షేమ పథకాలకు కోతలు పెట్టడం, రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ నిర్లక్ష్యం చేయడంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వల్లే అభివృద్ధి సాధ్యం అని పార్టీలో చేరుతున్నాం అని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాసింనగర్ చుట్టూ పక్కల తండాలు సాగునీటి కోసం పడుతున్న కష్టాలు చూసి కె.సి.ఆర్ ని ఒపించి 3.10.2023 రోజున 50కోట్ల రూపాయలు రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ కోసం మంజూరు చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వాయర్ నిర్మాణ పనులు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బంది పెడుతుందని ఆయన విమర్శించారు. వెంటనే ప్రభుత్వం రామన్న గట్టు రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేతకాక సంక్షేమ పథకాలు రైతు భరోసా, రైతు భీమా,రైతు రుణ మాఫీ,ధాన్యంపై బోనస్ ఎగ్గొట్టారని అన్నారు. కె.సి.ఆర్ హయాములో 11విడతలుగా రైతు బంధు 72వేల815కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎకరానికి 15వేలు ఇస్తామని మోసం చేసిందని దుయ్యబట్టారు కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ యువతకు 2లక్షల ఉద్యోగాలు,ఆసరా పింఛన్లు 4వేలు,తులం బంగారం, మహిళలకు 2500అని ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, జిల్లా ఎస్.టి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్, మాధవ రెడ్డి, ం ధర్మా నాయక్, మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ పూర్ నరసింహ రవి ప్రకాష్ రెడ్డి, నరేష్ ఏర్పుల్సాయి ప్రసాద్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాలరాము, గోపాల్ నాయక్, రేవెల్లి రాము సక్రూ నాయక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి దేవాలయంలో (రంగం) భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత

- కమనీయంగా సాగిన రంగం(భవిష్యవాణి)
- భవిష్యవాణిలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కోట నీలిమ,
- జిల్లా కలెక్టర్ హరి చందనా దాసరి
- అద్భుతంగా సాగిన పోతురాజుల విన్యాసాలు
- అంబారీ ఊరేగింపు తిలకించేందుకు తరలివచ్చిన భక్తులు,పుర ప్రజలు
- ఐదు వారాలు సక పోయాలి..
- భవిష్య వాణిలో..రక్తం సైతం కళ్ళు చూస్తారు హెచ్చరిక..









సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై14 తెలంగాణ పత్రిక :సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆలయానికి మంత్రి పొన్నం ప్రభాకర్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,టిపిసిసి ఉపాధ్యక్షురాలు సనత్ నగర్ ఇంచార్జ్ డాక్టర్ కోట నీలిమ,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,ఉత్తర మండల డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ అమ్మవారిని దర్శించుకున్నారు. లిఅమ్మవారి రంగం భవిష్యవాణి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయంలో రంగం( భవిష్యవాణి) కార్యక్రమం కమనీయంగా సాగింది. సోమవారం దేవాలయంలో భవిష్యవాణి వినిపించిన మాతంగి స్వర్ణలత.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు వారాలు పప్పు బెల్లం నైవేద్యం అందించాలని, వచ్చే జాతర కూడా అంగరంగ వైభవంగా చేపట్టాలని, ప్రజా శ్రేయస్సు,ప్రకృతి శ్రేయస్సు, పచ్చని పంటలు, అధికంగా వర్షాలు పడే విధంగా నా ఆశీర్వచనాలు తప్పక అందుతాయని, అలాగే ముఖ్యంగా దేవాలయంలో పూజా కార్యక్రమాల నిరంతరం కొనసాగాలని లేని యెడల నష్టం తప్పదని, నా ప్రజలంతా సంతోషంగా బోనాలతో డప్పుచప్పుళ్ళు,సకలతో చేసిన పూజలు స్వీకరిస్తున్న,బోనాల జాతర కు సంతోషం గా సాకలు పోసి బాగా చేసారు.ప్రతి ఏటా ఏదో ఒకటి తప్పు చేస్తూనే ఉన్నారు. ప్రతి సారి చేసినట్లే ఈ సారి కూడా పొరపాటు చేసారు, ప్రతి సంవత్సరం నా కోరిక చెప్తున్న ఐన పట్టించుకోవడం లేదు.తల్లి దండ్రులు వారి బాలలు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు.నా బిడ్డల ను కడుపులో పెట్టుకొని కాపాడు కుంటాను.ప్రతి సంవత్సరం చెబుతున్నా.నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి.వేల రాసులు నేను రప్పించుకుంటున్నా.నాకు రక్తం బలి ఇవ్వడం లేదు.మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకోన్ని చస్తారు.అందుకే మరణాలు పెరుగుతున్నాయి.నేను అన్నలు ఆ విషయం లో అడ్డపడను.నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారి కి నేను ఎప్పుడు తోడు గా నిలబడుతాను.రాబోయే రోజుల్లో మరో మహమ్మారి వస్తుంది,ప్రజలు జాగ్రత్త ఉండాలి.అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి.ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి.ఐదు వారాలు పాటు సక, పూజలు,పోసి ఆనంద పరచాలి.నాకు రక్తం (బలి) చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది.నా రూపాన్ని ఈ ఏడు ప్రతిష్టించక పోతే,అది జరగకుండా ఎవరెవరు అడ్డుకుంటున్నారో వారు రక్తం కక్కుతారు అన్ని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి లో వెల్లడించింది.అలాగే బోనాలు,రంగం సందర్భంగా అన్ని విభాగాల వారీగా చేపట్టిన కార్యక్రమాలు సంతోషాన్ని సంబరాన్ని నింపాయని ఆమె అన్నారు. ఏనుగు అంబారీ పై అమ్మ వారు ఊరేగింపు:- తదుపరి ఆలయ మర్యాదలతో ఏనుగు (లక్ష్మి) అంబారి పై అమ్మవారిని ఉంచి దేవాలయం ప్రాంగణంలో పోతురాజుల విన్యాసాలతో దేవాలయం చుట్టూ అలాగే బాట వరకు కన్నుల పండుగగా ఊరేగింపు సాగింది. ఈ ఊరేగింపులో భక్తులతో పాటు,పుర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని తిలకించారు.ఈ రంగం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,డిసిపి సాధన రష్మీ పెరుమాళ్,డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, దేవాలయ చైర్మన్ రామేశ్వర్, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు,ఈవో మనోహర్ రెడ్డి, హక్కుదారులు,కమిటీ సభ్యులు, అధికారులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. లిభవిష్యవాణి కార్యక్రమం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా లక్షలాది మంది బోనాలు సమర్పించి అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని వేడుకున్నారు. ఈరోజు భవిష్యవాణి కార్యక్రమం జరిగిందిరాబోయే కాలంలో సమృద్ధి వర్షాలు పాడి పంటలతో,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.అమ్మవారు కోరిన విధంగా ప్రభుత్వం తరుపున అన్ని చేస్తాం.అమ్మవారి కోరిక విధంగా తరుపున శాస్త్రీయంగా జరగాల్సిన పూజలు నిర్వహిస్తాం,1815 లో ఏర్పడిన అమ్మవారి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేస్తాం. ప్రజలంతా సహకరించారు.ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అమ్మవారి ఆశీర్వాదంతో ఈ కార్యక్రమాలు జరిగాయి అమ్మవారికి గతంలో బంద్ అయిన బలి రక్తం అమ్మవారు కోరిన విధంగా ఆ అంశాన్ని ప్రభుత్వం పరిశీలన చేస్తుంది పొన్నం ప్రభాకర్ తెలియజేశారు..

## ఎక్కడివి ఆవులు పట్టణంలో పదుల సంఖ్యలో సంచరిస్తున్న గోవులు

- ప్రయాణికులు,వాహనదారుల రాకపోకలకు ఆటంకం..
- పోద్యం చూస్తున్నఎంమున్సిపల్ అధికారులు..





మణుగూరు జూలై 14/ తెలంగాణ పత్రిక :మణుగూరు: పట్టణం ప్రధాన రహదారి సురక్ష బస్టాండ్ నుంచి స్టేట్ బ్యాంకు పక్క సందులో అలాగే అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు గత కొంతకాలంగా పదుల సంఖ్యలో రాత్రీ పగలు సమయాలలో ఆవులు ప్రధాన రహదారికి మధ్యలో, వాహనాల రాకపోకలకు అడ్డంగా పడుకొని, ఒకదానికి ఒకటి పొట్లడుకుంటు, దారిన వెళ్లే ప్రయాణికులకు, వాహన దారులకు, ఆర్టీసీ బస్సు లకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఆవులు పొట్లాడుకుంటు గుద్దు తెలియని వ్యక్తిని కడుపులో కొమ్ములతో పొడవడం తో ఆసుపత్రి పాలై పడికట్టు వేయించుకుని ప్రాణాపాయం నుంచి బ్రతికి బయట పడ్డాడు. అదేవిధంగా దారెంట వెళ్లే వారి చేతిలో కూరగాయలు, పండ్లు కనిపిస్తే చాలు వెంటపడి తరుముతూ ప్రయాణికుల చేతిలో నుంచి కూరగాయలు, పండ్లు లాక్కుని తింటున్నాయి. మెయిన్ రోడ్డు మీద నుంచి వెళ్లాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా వాహదారులకు ప్రాణసంకటంగా మారింది.ప్రతి రోజు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు పట్టు అంతాయింత కాదు.ఒక్కసారి కూడా అధికారులు గట్టిగా చొరవ తీసుకోక పోవడం బాధాకరం. వాహనాలను తప్పించుకొని వెళ్లామనుకున్నాఅడ్డంగా పడుకొని ఉన్న గేదలవల్ల ఎన్నో మార్లు ఆక్సిడెంట్లు జరిగిన సందర్భాలు అనేకం. ఈరోజు కనిపించిన ఆవులు నాలుగైదు రోజుల్లో మారిపోతుండడం గమనార్హం. అసలు ఎక్కడివి గోవులు ఎక్కడి నుండి వస్తున్నాయనేది అంతుచిక్కడం లేదు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలను రక్షించే విధంగా రోడ్డు కు అడ్డంగా పడుకొని ఉన్న ఆవులను, స్టేట్ బ్యాంకు పక్క సందులో సంచరిస్తున్న ఆ వులను గోశాల ఉన్న చోటికి తరలించి బాటసారులకు,వాహనదారులకు ప్రమాదాల నుంచి విముక్తుల్ని చేయాలని పలువురు కోరుతున్నారు.

## చౌకబారు ఆరోపణలు మానుకోవాలి

- దమ్మంటే బిజెపి కేంద్ర పాలిత రాష్ట్రాలలో పేద ప్రజలకు ఇల్లులను కట్టించాలి
- పిరినాకి నవీన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



మణుగూరు జూలై14/ తెలంగాణ పత్రిక :మణుగూరు: పేదోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేస్తుంటే కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ కి కడుపు మండుతుందని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ మండల కార్యాలయ సమావేశంలో పీరినాకి నవీన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లపై బీజేపీ నాయకులు నోటికి వచ్చిన విధంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ నాయకులు దమ్ముంటే సాక్ష్యాధారాలను మీడియా ముఖంగా నిరూపించాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గంలో అర్హులైన పేదలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుంటే ఏ రకంగా నైనా కాంగ్రెస్ పార్టీపై నిందలు వేయాలనే ఉద్దేశంతో పత్రికా సమావేశాలు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా బిజెపి నాయకులు చూస్తున్నారని మండిపడ్డారు. ఖబడ్దార్ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసి దేశ సంపదను పందికొక్కుల వలె మెక్కుతున్న మీరు చిత్తశుద్ది ఉంటే బిజెపి పాలిత రాష్ట్రాలలో పేదోళ్లకు ఐదు లక్షల రూపాయల ఇళ్లు లు మంజూరు చేయాలని కోరారు. బిజెపి అగ్ర నాయకుల పై ప్రెస్ మీట్ పెట్టండి మీ తోక పార్టీ బీఆర్ఎస్ ని కాపాడాలని వాళ్ళ ఉనికి కోసం మీరు పాటుపడడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇంకోక సారి ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం పైన నిరాధారమైన వాక్యాలు చేస్తే సహించేది లేదు అని, మీకు మీ పార్టీకి మీ తోక పార్టీకి పేద ప్రజలే బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భువనగిరి శివ సైదులు, నీల కంటేశ్వర ఆలయం చైర్మన్ కూచిపూడి బాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సురపురెడ్డి తరుణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య,పాల్వంచ రాములు,మైనార్టీ నాయకులు రహీం పాషా, మండల నాయకులు మాదాడి రాజేష్, చింతల కృష్ణ, పల్లం నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారి మానవ కోటికి ఉపయోగపడతాయి

- పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- నాటిన మొక్కను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత
- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిరణ్ కుమార్









వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,15 (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఫారెస్ట్ సెక్షన్ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానములో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఫారెస్ట్ అధికారులు ఎస్సై రాజు రెవెన్యూ సిబ్బంది కళాశాల లెక్చరర్స్ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది కలిసి కళాశాల మైదానంలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ అధికార కిరణ్ కుమార్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ కోసం అందరం కృషి చేయాలని సూచించారు. భూమి మీద ఉన్న ప్రతి ఒక్క జీవికి ఆక్సిజన్ ఇచ్చేదే అడవులు అందుకు ప్రతి ఒక్కరు అడవులను సంరక్షించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు పొలం గట్ల పైన ఇంటి ముందర బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించుకోవాలని సూచించారు. నేటి మొక్కలే రేపటి వృక్షాలుగా మారి మానవ జీవకోటికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, ఎస్సై రాజు, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నరసింహులు సిబ్బంది దామరంచ ఫారెస్ట్ శిక్షణ అధికారి ఖలీల్, ఫారెస్ట్ బీట్ అధికారి భరత్, స్నేహలత, ఈజీఎస్ ఏపీవో రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిన్ రాములు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు మెమోరండం అందజేత

- ఆదివాసి సంక్షేమ పరిషత్



నూగూర్ వెంకటాపురం, ( తెలంగాణ పత్రిక )జులై 14 : ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా కలెక్టర్ కి షెడ్యూల్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా నాయకులు కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్ సంప్రదించి ఆదివాసి అభివృద్ధి శాంతి భద్రతలు, నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదివాసులపై ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి, సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసి జీవన మరణ పోరాటంలోనికి నెట్టివేసింది.ఆదివాసి చట్టాలను కాపడతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండల ఏజెన్సీ ప్రాంతాలు ముత్తారం, శాంతినగర్,కలిపాక,కల్వర్టు,రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ కి విన్నవించడం జరిగింది.షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలు, హక్కులు, సమస్యలు పరిష్కరించాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాం బాబు, మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివశంకర్, సోడి గోపి, బాడిశ కన్నయ్య, కుర్సం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నదీ నీటిని సమృద్ధిగా వినియోగానికి చర్యలు డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క

- కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసిన డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు, మంత్రి పొంగులేటిలు





కూసుమంచి, జూలై 14 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :కృష్ణా నది నీటిని తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వినియోగించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సి.ఎం., రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, కూసుమంచి మండలంలో సోమవారం పర్యటించి, పాలేరు వద్ద పాలేరు రిజర్వాయర్ నుండి నాగార్జున సాగర్ లెఫ్ట్ లాల్ బహదూర్ కెనాల్ ద్వారా ఆయకట్టుకు ఖరీఫ్ సాగుకు సాగు నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ నాగార్జున సాగర్ జోన్ 2, పాలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు సాగునీరు నేడు విడుదల చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ రంగం, విద్యుత్, బహుళ సార్థక ప్రాజెక్టులకు మన ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయంలో చేసిన అసంబద్ధ చర్యల కారణంగా మనకు నష్టం వాటిల్లిందని, కృష్ణ, గోదావరి నదులలో మన వాటా సాధన, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు వద్ద రాయలసీమ నిర్మాణం వల్ల నాగార్జున సాగర్ ప్రాజెక్టు జోన్ 1, 2 ప్రాంతాలు ఇబ్బందులకు గురి అవుతాయని పదే పదే అప్పటిలో చెప్పినప్పటికి గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఏపి ప్రభుత్వం శ్రీశైలం నుంచి రోజుకు 11 టిఎంసీల నీరు తరలించేందుకు నిలువ ప్రాజెక్టుల నిర్మాణానికి గత ప్రభుత్వం సహకరించిందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేస్తూ ముందుకు పోతున్నామని అన్నారు. కృష్ణ నది పై పెండింగ్ ఉన్న కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా,కోయిల్ సాగర్, పాలమూరు రంగారెడ్డి ఎస్.ఎల్.బీ.సీ. వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు నూతనంగా నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ప్రభుత్వం నిర్మిస్తుందని, కృష్ణా నదిలో వీలైనంత మేరకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత ఏడాది వచ్చిన భారీ వరదల కారణంగా పాలేరు లోని నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ (యూ.టి) ప్రమాదానికి గురైందని, దీనిని 14 కోట్ల 20 లక్షల రూపాయలతో యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు పూర్తి చేసి పునరుద్ధరణ చేశామని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు రైతులకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి అందించామని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ, 29 లక్షల వ్యవసాయ పంప్ సెట్లకు 18 నెలల కాలంలో 17 వేల 500 కోట్ల విద్యుత్ సబ్సిడీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ , రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల అమలు ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, మన రాష్ట్రం అన్నపూర్ణగా, విత్తన భాండాగారంగా తయారు చేయడం జరిగిందని, 65 శాతం ఆధారపడిన వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న 2 లక్షల 53 వేల ఎకరాల నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేశామని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాలో అనేక ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని, నాగార్జునసాగర్ ప్రధాన కాలువ, అనేక యూ.టి. లు కొట్టుకు పోయాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చేశామని తెలిపారు. ప్రస్తుతం 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశామని, క్రమ పద్ధతిలో 5 రోజులలో పూర్తి సామర్థ్యంతో నీటి విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. భగవంతుని ఆశీర్వాదంతో కృష్ణ బేసిన్ లో కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న కుంభవృష్టి వర్షాలతో ముందుగా శ్రీశైలం నాగార్జున సాగర్ రిజర్వాయర్లలో 15 రోజులు ముందుగానే వరద ప్రవాహాలు వచ్చాయని తెలిపారు. రైతును రాజు చేసేందుకు ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ఒకే విడతలో రైతు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం 10 వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తే ప్రజా ప్రభుత్వం ఆ సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్ల విడుదల చేసిందని అన్నారు. వరి పంటను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తూ సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు





తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 14 సంగారెడ్డి జిల్లా : ప్రజావాణికి 76 దరఖాస్తులుప్రజావాణి లో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య అన్నారు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తు లను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ప్రజా వాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికేందుకు ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాల సమిష్టిగా చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాల సీజనల్ వ్యాధులను రాకుండా అరికట్టాలి నేతకాని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని

- వెంటనే పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలి



నూగూరు వెంకటాపురం, జూలై14, (తెలంగాణ పత్రిక) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో పలు గ్రామాలలో పారిశుధ్య సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు ఉందని, పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ నేతకాని సంక్షేమ వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని, ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. వర్షాకాల సీజన్ ప్రారంభం అయినందున టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదాలు ఉన్నాయని, వెంటనే సీజనల్ వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని ప్రతి గ్రామాన్ని సందర్శించాలని, పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, అన్ని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలని, గ్రామాలలో రోడ్ల పక్కన ఉన్న చెత్త చెదారాన్ని శుభ్రం చేయాలని, మురికి కాలువలు శుభ్రం చేపించాలని, రోడ్ల పక్కన గడ్డి, చెట్ల పొదలు లేకుండా చేయాలని కోరారు. నీటి నిల్వలు ఉన్న చోట ప్రభుత్వమే మట్టితో నీటి గుంతలను పూడ్చాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం కోసం , సీజన్ వ్యాధులకు తగ్గట్టుగా ఆసుపత్రిలో మెడిసిన్ ఉండేలా ముందే ప్లాన్ చేసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సదుపాయాలు లేక పేద ప్రజలు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆస్తులు అమ్ముకుంటున్నారని, అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వ ఆసుపత్రిలో సీజన్ వ్యాధులకు తగ్గట్టుగా వైద్య సదుపాయాలు ముందే కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన కరీంనగర్ అడిషనల్ డీసీపీ



గంగాధర జూలై 14 (తెలంగాణ పత్రిక):గంగాధర మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ భీమ్ రావ్ తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ భవనాన్ని, భవనం నిర్మించిన భూమి యొక్క వివరాలు, స్టేషన్ లో ఉన్న క్రైమ్ వాహనాలు, ప్రమాదానికి గురైన వాహనాల వివరాలు ,స్టేషన్ రికార్డ్స్, నీటి సరఫరా, కరెంటు సరఫరా, సిసిటివి ల పనితీరు, మొక్కల పెంపకం, స్టేషన్ కి కేటాయించిన ప్రాపర్టీ వివరాలు, పోలీసు వాహనాల పనితీరు, అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీ లలో స్టేషన్ ఎస్సై వంశీ క్రిష్ణ, ఆర్ ఎస్సై తిరుపతి, ఎస్సై లు మల్లేశం, భగవాన్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మర్రి నిరంజన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ జూలై 13( తెలంగాణ పత్రిక):-అబ్దుల్లాపూర్ మెట్ మండలం రామోజీ ఫిలిం సిటీలో సోమవారం శ్రీ మద్ భాగవతం పూటింగ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని టిపిసిసి సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి స్వాగతం పలికారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గారికి ఫిర్యాదు ఇందిరమ్మ ఇండ్ల ఆమోద పత్రాలు మరియు ఇంటి కొలతలు



తెలంగాణ దిన పత్రిక అదిలాబాద్ జిల్లా :జులై 14 2025జిల్లా మున్గ్ల వేదికానికి అదిలాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లను , పదవి ఆయిపోయిన తర్వాత పిలవడం గురించి ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? పలుమార్లు మున్సిపల్ కమిషనర్ ని ఈ విషయం అడగగా దాట వేస్తున్నారూ అని కలెక్టర్ గారికి ఫిర్యాదు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లని ఏ హోదాతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆమోద పత్రాలు ఇవ్వడానికి పిలుస్తున్నారు తెలుపగలరు మాజీ కౌన్సిలర్లని పిలిచి వారితో ఆమోద పత్రాలు ఇప్పాలి మరియు ఇంటి నిర్మాణం ముగ్గులు వేయాలి అని ఆదేశాలు ఏమైనా ఉన్నాయా ప్రభుత్వపరంగా లేదా ఈ విషయంపై వెంటనే చర్య తీసుకొని మాజీ మున్సిపల్ కౌన్సిలర్లని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కార్యక్రమానికి పిలువ వద్దు అని ఆదేశాలు ఇవ్వండి అని కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాత్రమే పిలవాలి అని మనవి చేసినారు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆదిలాబాద్

## కందుకూరి బాలరాజ్ కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయల ఆర్థిక సహాయం

- అందజేసి గొప్ప మనసు చాటుకున్న మాజీ సర్పంచ్ డా.రాజునాయక్



యాచారం జూలై 14 (తెలంగాణ పత్రిక):- నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మాజీ సర్పంచ్ డా.రాజు నాయక్ తన గొప్ప మనసును చాటుకున్నారు. నందివనపర్తి గ్రామానికి చెందిన కందు కూరి బాలరాజ్ అనారోగ్యం కారణంగా ఇటీవలె మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా.వర్త్యావత్ రాజునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి 15,000 రూపాయల ఆర్థిక సహాయం అంద జేశా రు.అనంతరం రాజు నాయక్ మాట్లాడుతూ బాలరాజ్ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యంజాల చంద్రశేఖర్,బిఆర్ఎస్ నాయకులు వర్త్యావత్ గణేష్,సీనియర్ నాయకులు రాండాస్,కొంగరి బిక్షపతి,యంజాల ఈశ్వరయ్య,యంజాల యాదయ్య,మాలి జంగయ్య,గుండ్రపల్లి బుగ్గరాములు,యంజాల వెంకటేష్,మాలి రాజు,యంజాల రాములు,పంది సురేష్,పంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- 244 దరఖాస్తుల రాక





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 14 : ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓ కు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11,:ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు 4, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి కి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ



**జన్నారం జులై 14: జనం పవర్ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం...ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు సోమవారం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసుకుంటున్న లబ్ధిదారులు.. తొడసం హేమలత, గంగు పటేల్, వారు మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉండే చిరకాల స్వప్నం. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటి నిర్మాణం చేయాలంటే ఖర్చు తడిసి మోపెడవుతోంది. ఈ కార్యక్రమానికి జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ దుర్గం గంగాధర్, విలేజ్ కమిటీ అధ్యక్షులు కట్కూరి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ద్యావల్ల భీమయ్య, ఉమారాణి,మాజీ వార్డు సభ్యులు నెమలికొండ గోపి, బీమరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీస్ పై దాడిని త్రీవంగా ఖండించిన

- వాడ బలిజ సేవా సంగం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్




**నాగూర్ వెంకటాపురం, (తెలంగాణ పత్రిక) జులై 14 :**ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీద మరియు న్యూస్ ఆఫీస్ జరిగిన దాడిని ఖండిస్తున్న బీసీ సంఘాలు ముఖ్యంగా వాడ బలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బీసీ ఉద్యమ నాయకుడు తీన్మార్ మల్లన్న బీసీ నినాదంతో ముందుకు వచ్చి బీసీల హక్కుల కోసం పోరాడుతున్నటువంటి నాయకుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలోని బీసీ బిడ్డలందరినీ కూడా ఒక తాటిపై తీసుకు వస్తున్నటువంటి నాయకుడు తీన్మార్ మల్లన్న అటువంటి నాయకుడిపై మరియు %ు% న్యూస్ ఆఫీసుపై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్న తెలంగాణ రాష్ట్ర వాడ బలిజ సేవా సంఘం (బిసిఏ) ఏదైనా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి గానీ దౌర్జన్యంగా దాడులు చేయడం సరికాదని బీసీలు ఐక్యమవుతుంటే చూడలేని వివిధ సంఘాల నాయకులు రెచ్చగొట్టే ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మును ముందు ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఇదే రిపీట్ అయితే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడి మిమ్మల్ని తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా తిరగబోనివ్వమని హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**తెలంగాణ పత్రిక జులై 14 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన పేదింటి బిడ్డ అత్యవసర చికిత్స కోసం దగ్గరుండి హాస్పిటల్ లో చేర్పించిన రామసహాయం లి గతంలో మంత్రి పొంగులేటితో కలిసి ఆ కుటుంబానికి పరామర్శ.. మంత్రి సూచనలతో హైదరాబాద్ లో సత్వర చికిత్సకు చర్యలు ఖమ్మం గిరిజన తండాకు చెందిన ఓ పేదింటి బిడ్డకు అత్యవసర వైద్య చికిత్స అందించేందుకు హైదరాబాద్ లోని కార్పొరేట్ హాస్పిటల్ లో దగ్గరుండి చేర్పించి, వైద్య సిబ్బందికి సూచనలు చేసి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈనెల మూడో తేదీన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి కూసుమంచి మండలం ధర్మ తండా పర్యటనకు వెళ్ళినప్పుడు.. మంచంలో అచేతన స్థితిలో ఉన్న సింధు పరిస్థితిని కళ్లారా చూసి మంత్రి, ఎంపీ స్పందించారు. ఈమె తండ్రి ఇటీవల చనిపోవడం, వైద్యం చేయించేందుకు ఆర్థిక స్థోమత లేదని తల్లి గోడు వెల్లబోసుకోగా.. దగ్గరుండి చికిత్స చేయిస్తామని ఆరోజు మంత్రి పొంగులేటి అభయమిచ్చిన విషయం విధితమే. ఈ క్రమంలో సోమవారం..ఎంపీ రఘురాం రెడ్డి స్వయంగా వెళ్లి హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్ లో వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. న్యూరో సర్జన్ డాక్టర్ భవానీ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బందితో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని కోరారు. తదుపరి వైద్యంపై సంబంధిత వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. కావాల్సిన మందులు కూడా ఇప్పించి, ఆర్థిక సాయం అందించి ధైర్యంగా ఉండాలని బాధితురాలి కుటుంబ సభ్యులకు సూచించారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు.. ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజావాణికి 75 ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





**ఏటూరునాగారం(ములుగు)జులై14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులురాగాఅత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతరశాఖలకుసంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండివచ్చినఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రాలను అందజేసిన డీఈఓ వెంకటేశ్వర్లు



**సంగారెడ్డి జూలై 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం :**సంగారెడ్డి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో సిఆర్టిలుగా నియమితులైన 11 మందికి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సంగారెడ్డి లోని సమగ్ర శిక్ష నా కార్యాలయంలో సోమవారం నియామక పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిడిఓ సుప్రియ సీఎంఓ వెంకటేశం అధికారులు పాల్గొన్నారు. 11 మంది సీఆర్ టీలుగా నియమితుల అయినందున వారు కూడా సమగ్ర శిక్షణ పొంది విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాంశాలు తీసుకోవాలని తెలిపారు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని లేనిచో వారికి తగిన చర్య తీసుకోవాల్సి ఉంటుందని విద్యాధికారి తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యాబోధన మెరుగుపడే విధంగా రూపొందించుకోవాలని అలాంటప్పుడే బాలికలు ముందంజలో ఉంటారని ఆయన తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను స్వతరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి








**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై14 తెలంగాణ పత్రిక :**ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించి అర్జీలను సత్వరమే విష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి,కది రవన్ పలన్ లు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి లో వివిద సమస్యలపై ప్రజల అందించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్లు ముకుంద రెడ్డి, కదిరవన్ లు స్వీకరించారు.ప్రజలు ఎక్కువగా రెండు పడకల ఇండ్లకు దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు.ప్రజావాణిలో ఇందిర్మ ఇందు (హౌసింగ్)( 52), రెవెన్యూ (15) వివిధ పెన్షన్ల కోసం (24) అలాగే ఇతరములు(38) మొత్తం (129) దరఖాస్తులను స్వీకరించి ప్రజల సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు.వచ్చిన దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు అందజేసి సత్వరమే దరఖాస్తులను పరిశీలించి అలాగే అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రజాభవం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్లో వచ్చిన అర్జీల పురోగతి పై అదనపు కలెక్టర్ సమీక్షించారు.పెండింగ్ లో ఉన్న దఖాస్తులపై ఎలాంటి జాప్యం లేకుండా,ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అదేవిదంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను జాప్యం లేకుండా చూడాలని, పరిష్కరించిన పిదప ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో ఆప్లోడ్ చేయాలని తెలిపారు.ప్రజల సమస్యలను పరిష్కరించ డమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.ఈ ప్రజావాణిలో హైదరాబాద్ డివిజన్ ఆర్డిఓరా మకృష్ణ, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- కనీస వేతనం నెలకు . 26,000 చెల్లించాలి
- కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్







**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జులై 14:** సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు జిల్లా 4 వ మహాసభలు పెబ్బేరు అంబేద్కర్ చౌరస్తా నుండి సుభాష్ చౌరస్తా, సహార ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభను సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు. చుక్క రాములు. పాలడుగు భాస్కర్'లు మాట్లాడుతూ ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి. ఎన్.పి.ఎస్-యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి. పిఎఫ్, బోనస్పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి. దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపి వేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి. ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి. విద్యుత్ సవరణ చట్టం-2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి. అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం, 2023-అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నిటినీ తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పనివారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలి. బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బ తీసే, దేశ సమాఖ్య దెబ్బ తీసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విధానాలు కందిస్తున్నాం ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ జయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టాంజనేయులు జిల్లా అధ్యక్షులు మండల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, సూర్యవంశం రాము, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహమూద్, సునీత, గంధం మదన్, నిక్సన్, బుచ్చమ్మ, ఉషన్న, దేవన్న, ఆహ్వాన సంఘం అధ్యక్షులు బాలయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు

## ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు

- మహిళా సంఘాల మగువలకు ఆర్థిక చేకుర్పు.
- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ.





**ఏటూరునాగారం(ములుగు)జులై14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మహిళలకు విరివిగా బ్యాంకు రుణాలు అందించుట జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. ) సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.గత ఆర్థిక సంవత్సరం 2024-25 కు గాను రూ.223 కోట్ల లక్ష్యానికి గాను 2596 సంఘాలకు రూ.230 కోట్లు ప్రగతి (103.80%) సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా పురస్కారం అందుకున్నదని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2025 -26 గాను రూ.222 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 618 సంఘాలకు గాను రూ.54 కోట్ల 39 లక్షల ప్రగతి సాదించడం జరిగినదని, వ్యవసాయ పెట్టుబడితో పాటుగా ఇట్టి బ్యాంకు రుణాలతో మహిళలు వివిధ రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, చిన్న తరహా వ్యాపారాలు ఫ్యాన్సీ స్టోర్లు, కిరాణం, హోటల్, పిండి గిర్నీలు, చికెన్ షాపుల వంటి వ్యాపారాలకి పెట్టుబడులుగా ఉన్న వ్యపారాలు పెంపొందించుకొడానికి ఉపయోగించుకోవడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

- తుంగను తొలగించడంలో అలసత్వం.కాలనీవాసుల ఇబ్బందులు
- ఐలేని మల్లికార్జున్ రెడ్డి బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి



**హుస్నాబాద్, జూలై 14 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ పట్టణం లోని 7 వార్డు లోని పోస్ట్ ఆఫిస్ వెనుక భాగం లో ఖాళీ గా ఉన్న వ్యవసాయ భూమి లో బాగా తుంగ మొలసి దానితో తుంగ మీది దూది పువ్వు లగా ఏర్పడి గాలిలో కొట్టుకో వచ్చి భూమి చుట్టూ ఉన్న ఇండ్లలోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని టిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. సోమవారం కాలనీవాసులతో కలిసి తుంగమొలిసిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతమందికి తుంగ పువ్వు దుది పువ్వు శరీరం మీద పడటంతో దద్దుర్లు ఏర్పడటంతో చర్మ వ్యాధులు వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే ఖాళీ గా ఉన్న భూమి లో తుంగ మొలసి దానితో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తుంగ ను వెంటనే తొలగించాలని మునిసిపల్ కమిషనర్ దృష్టికితీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని , అధికారులకు, ప్రజల ఇబ్బందులు పట్టింపు లేనట్లు గా కనబడుతుందని కనీసం ఇప్పటికైన మున్సిపల్ అధికారులు పట్టించుకోని తుంగను తొలగించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు.మున్సిపల్ సిబ్బంది పట్టించుకోని వెంటనే తుంగను తొలగించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని లేనియెడల కాలనీవాసులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పట్టణ బి ఆర్ యస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, పార్టీ నాయకులు జెరిపోతుల సునీత లక్ష్మన్, కాలనీ వాసులు రెమిడీ వెంకట్రాం రెడ్డి, వెల్దండి శ్రీనివాస్, రామ సిరికొండ వెంకటేశ్వర్, దేవాదాస్ సర్వస్వతి, తదితరులు పాల్గొన్నారు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

## అన్ని గ్రామ పంచాయితీలకు అధిక సంఖ్యలో నిధులు సమకూర్చుతున్నది కేంద్ర ప్రభుత్వమే

- జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

**నర్సంపేట జూలై 14 తెలంగాణ పత్రిక :** చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో మండల ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో పాపయ్యపేట గ్రామం అమ్రుతండా వాసులు కోరే మల్లేశం,మెర్గు స్వామి,మెర్గు రాములు,మెర్గు నవీన్,లావుడ్యా రమేష్,తేజావత్ సురేష్,బోడ కృష్ణ,బోడ లక్ష్మణ్,బోడ సాగర్,బోడ వెంకన్న,బోడ శ్రీను తదితరులకు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈనాడు పల్లెలు ఈ మాత్రం పరిశుభ్రంగా ఉండాడానికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణం రేషన్ బియ్యం



అయినా,రైతులకు అతి తక్కువ ధరకు యూరియా బస్తా దొరకడం లోనైనా,రైతులకు పెట్టుబడికి డబ్బులు ఇవ్వడంలో నైనా,గ్రామాలలో శ్మశానా వాటికలు నిర్మించడం లోనైనా,పల్లె ప్రకృతివనం,డంపింగ్ యార్డులు,సీసీ రోడ్ల నిర్మాణం,వీది లైట్ల ఏర్పాటైన , ఎంపీ జి ఎస్ వై ఎన్.ఆర్.ఇ . జి.ఎస్ .నిధుల ద్వారా అనేక రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను చేపట్టింది,ఇంకా మరెన్నె అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వామే నిధులు మంజూరు చేస్తుందని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ ,సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య , బీజే వైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు ,మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్ ,మండల కార్యదర్శి కొండ్లే లక్ష్మీ నారాయణ ,బూత్ అధ్యక్షులు మారాటి ఉప్పలయ్య ,మెర్గు యాకయ్య ,కోటగిరి నారాయణ ,సర్దార్ లాల్,పాల్తీయ శశీందర్,కాటి హరీష్,పడిదం హరికృష్ణ, సంతోష్, వెంకన్న,నరేష్,శ్రీనాథ్ ,భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా అవసరం

- ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి
- ఆన్లైన్ ఆటలకు మోసపోయి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
- సాధారపు సదానందం, ఏసీపీ హుస్నాబాద్

**హుస్నాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :** నూతనంగా నియామకమై విధుల్లో కొనసాగుతున్న హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కానిస్టేబుళ్లకు హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించి, క్రమశిక్షణ, ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, డిపార్ట్మెంట్లో నడుచుకోవాల్సిన విధానం గురించి హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధారపు సదానందం దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూయూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని,ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు



పోలీస్ డిపార్ట్మెంట్లో యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని, యూనిఫాంలో ఉన్న వారిని పది మంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు, శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని,క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరియు ఆర్థిక క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమని చెడు వ్యసనాలకు వెళ్లి ఆర్థిక క్రమశిక్షణ కూలిపోతే వేరే వేరే ఆలోచనలు వస్తాయని సూచించారు.పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్న ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖ లో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. మీకు కేటాయించిన గ్రామాలకు వారానికి మూడు నాలుగు సార్లు వెళ్లి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిగా పెట్టాలని తెలిపారు.

## హుస్నాబాద్ పట్టణంలో వాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించాలి

- పార్కింగ్ స్థలం లేక వాహనదారుల ఇబ్బందులు
- హుస్నాబాద్ ఏసీపీకి వినతిపత్రం అందించిన
- వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలలింగం

**హుస్నాబాద్, జూలై 14 (తెలంగాణ పత్రిక) :** హుస్నాబాద్ పట్టణంలో వాహనాల పార్కింగ్ స్థలము ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రాంతం వినియోగదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. బాలలింగం అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారి వ్యాపారస్తుల కూడలిలో పార్కింగ్ స్థలం లేక చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వినియోగదారులు వారి వారి అవసరాలకు సంబంధించిన నిత్యవసర సరుకులు, ఇతరత్రాల ఎన్నో రకాల వస్తువులు కొనుగోలు చేయడానికి హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండల గ్రామాల ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారని, వినియోగదారులు వారు తీసుకొచ్చిన వాహనాలను దుకాణం ముందు బండి పెట్టి తనకు అవసరం ఉన్న సరుకులు



దుకాణాల్లో కొనుక్కొని బయటకు వచ్చేసరికి పోలీసులు వచ్చి బండి ఫోటోలు కొట్టుకొని పోతున్నారని, వినియోదారులు ఫైన్ కడుతున్నారని, అందువలన హుస్నాబాద్ చుట్టూ పక్కల గ్రామాల , పట్టణ వినియోగదారులు దుకాణం ముందు బండి పెట్టడానికి భయపడుతున్నారని వాపోయారు. పోలీస్ వారు ఏటు నుంచి వచ్చి బండి ఫోటోలు కొట్టి పోతున్నారని ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. వినియోదారులు దుకాణంలో సామాను కొనుక్కో వాలా? లేక బండికి ఫైన్ పడుతుందా అని ఆలోచించడమా? అనే పరిస్థితి ఉన్నది కావున దయచేసి హుస్నాబాద్ పట్టణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసే వరకు వాహనాలకు ఫోటోలు కొట్టి ఫైన్ వేయకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్ లేకపోవడం వలన ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు వెంటనే ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. సోమవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో, హుస్నాబాద్ ఏసిపి కి వినతిపత్రం సమర్పించారు. హుస్నాబాద్ ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్, పోలీస్ అధికారులు హుస్నాబాద్ ప్రధాన రహదారి వెంట ఏదైనా ఒక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే , రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీమంతుల నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన మందులు ఇచ్చారంటూ సూపరిండెంట్ కి ఫిర్యాదు

- జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో గంగాధర గోళం
- పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి హామీ

**జమ్మికుంట జూలై 14 (తెలంగాణ పత్రిక) :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో గందరగోళం జరిగింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన తాళ్లపల్లి కావ్య గర్భిణీతో ఉన్నందున వైద్య పరీక్షల నిమిత్తం జూలై 10వ తేదీన ఆసుపత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకొని ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లారు. గడిచిన మూడు రోజుల తర్వాత శనివారం రాత్రి ఆస్పత్రిలో ఇచ్చిన మందులను వేసుకొని పడుకున్నారు. తెల్లవారుజామున లేచి చూసేసరికికాలం మొహంపై దద్దుర్లు రావడంతో గమనించిన తన భర్త ఆయన తాళ్ల పెల్లి హరీష్ తన భార్యకు ఏమైందోనని, కంగారుపడి ఆమె వేసుకున్న మందులను గమనించాడు. ఆసుపత్రి లో తన



భార్యకు ఇచ్చిన మందులను చూడగా మందులపై అవి జూన్ 25 వరకు చివరి తేదీ ఉండడం చూసిన భర్త హరీష్ దానివల్లనే తన భార్యకు అస్వస్థత అయిందని గుర్తించి ఆసుపత్రికి వచ్చి వైద్య సిబ్బందిని అడగాడు. మీరు నా భార్యకు ఇచ్చిన మందులు కాలం చెల్లి ఉన్నాయని, అవి వేసుకొగానే నా భార్య అస్వస్థతకు గురైందని, వైద్య సిబ్బందితో గొడవకు దిగాడు. జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రి సూపర్డెంట్ శ్రీకాంత్ రెడ్డి కి ఫోన్ చేసి తన బాధని వ్యక్తపరచాడు. వెంటనే శ్రీకాంత్ రెడ్డి స్పందించి సోమవారం రోజున తాళ్ల పెల్లి హరీష్ ను పిలిపించి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి వద్ద ఉన్న మందులు మా ఆస్పత్రికి కాదని ఆ సిరిస్ మా ఆసుపత్రిలో మందులు లేవని,తమ ఆసుపత్రిలో వీరి వద్ద ఉన్న సిరీస్ నెంబరు కు మా ఆస్పత్రికి ఎటువంటి సంబంధం లేదని ఈ మందులు మేము వారికి ఇవ్వలేదని, తమ ఆసుపత్రి రికార్డును మీడియా ముందు ప్రవేశపెట్టాడు. అయినా తాళ్లపల్లి హరీష్ ఈ మందులు మీరే ఇచ్చారంటూ ఆసుపత్రి పై సూపరిండెంట్ కు ఫిర్యాదు ఇచ్చాడు. ఫిర్యాదును స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డి విచారణ జరిపి ఆస్పత్రి సిబ్బంది ఒకవేళ మీకు కాలం చెల్లిన మందులు వేరే ఇచ్చినట్టయితే జిల్లా వైద్యాధికారికి, కలెక్టర్ కి కలిసి ఆస్పత్రి సిబ్బందిపై చర్యలు తీసుకునేలా అవసరమైతే బాధ్యతనుండి తొలగించేలా చూస్తానని బాధితులకు హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పడకేసిన పరిపాలన

- మహిళలను అవమానించిన ఎమ్మెల్సీ మల్లన్న వెంటనే క్షమాపణ చెప్పాలి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్
- నారుమళ్లు ఎండిపోతున్నాయి తక్షణమే సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 14:** మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటిరెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రామాల్లో పడకేసిన పరిపాలన..కార్యదర్శులు అప్పుల పాలు..తెలంగాణ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఉన్నప్పుడు పరిపాలన ఎంత మంచిగా ఉందో మీ అందరికీ తెలిసిన విషయమే, కేంద్ర ప్రభుత్వ నిధులు ఆ గ్రామాలకు ఎంత వస్తే దానికి సరి సమానంగా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ప్రతి నెల కేసీఆర్ తప్పకుండా వారికి అందజేసి గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత అదే విధంగా ఆ కార్మికుల యొక్క జీతభత్యాలు వాటన్నిటిని కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి పరిశుభ్రమైన వాతావరణంలో గ్రామ పరిపాలన కొనసాగింది.. కానీ ఈనాడు ఆ పరిస్థితి ఎక్కడ కూడా కనబడటం లేదు.. హరితహారం లో ఏవెన్యూ ప్లాంటేషన్ ఎక్కడా



లేదు అదే విధముగా పరిశుభ్రత అనేది ఏ గ్రామ పంచాయతీలో కూడా కనబడటం లేదు.. మోరీలు తీసే వాళ్ళు లేరు బల్బులు పోతేబల్బులు వేసేవారు లేరు..ప్రస్తుత ముఖ్యమంత్రి కి ఏ సబ్జెక్టు మీద అవగాహన లేదు, ప్రాజెక్టుల మీద లేదు, గ్రామ పరిపాలన మీద లేదు స్థానిక సంస్థలు వాటి మీద కూడా లేదనీ వాపోయారు. రేషన్ కార్డుల పంపిణీ తో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం ప్రతిపక్షలపై దాడి చేస్తూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు లక్ష రూపాయల తుల బంగారం ఎటుపోయిందని వాపోయారు. 19 నెలలు పూర్తయితున్న దెవలప్మెంట్లో వెనుకంజ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న మంత్రులు ఇకనుంచి అయినా రైతు సంక్షేమానికి ప్రభుత్వ సహకరించాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ నారుమళ్ళు ఎండిపోతున్నాయి రైతాంగం ఆగం అయిపోతుంది సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని మొత్తం కూడా ఖమ్మంబి పాలేరుకు తరలిస్తా ఉంటే మన జిల్లాకు భారీ నీటిపారుదుల శాఖ మంత్రి ఉన్నా కూడా మన ప్రాంత ఆయకట్టు రైతులకు నీరును అందించడం లేదు..త్వరితగతిన మన ప్రాంత ప్రజలకు నీళ్ళని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. థర్మల్ ప్రాజెక్టు ప్రాంతంలో భూములు కోల్పోయిన 575 మంది కార్మికులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ ఎలక్షన్ల కోసం రైతుబంధు రేషన్ కార్డులు పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ..అదేవిధంగా స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామన్న ఈ ప్రభుత్వం ఆ మాటను నిలబెట్టుకోవాలని బీసీల పక్షాన మాట్లాడారు.అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలన అంతా కూడా అస్తవ్యస్తంగా మారిందని ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడంలేదని కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వీరి ప్రభుత్వం ఎన్నిక అయి రెండు సంవత్సరాలు కావస్తున్నా కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదని ఘాటుగా విమర్శించారు. మహిళలను అవమానించిన తీన్మార్ మల్లన్న మాటలను తీవ్రంగా ఖండిస్తూ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి,చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,దుర్గంపూడి నారాయణరెడ్డి,జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్ ,ఎండి. మోశిన్ అలీ,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, ఎండి యూసుఫ్, చౌగాని బిక్షం గౌడ్, మట్టపల్లి సైదయ్య యాదవ్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, కట్టా మల్లేష్ గౌడ్, పేరాల కృపాకర్ రావు, నినావత్ కోటి నాయక్ ,పూనాటి లక్ష్మీనారాయణ, చిర్రా మల్లయ్య యాదవ్ ,గోపాల్ రావు, పెండ్యాల పద్మ, కోదాటి రమ, బచ్చు సాయన్న, రామకోటి, నాగరాజు,

తిరందాసు విష్ణు, మాలోతి కిషన్ నాయక్ ,దసురు నాయక్, జాన్సన్, శ్రీనివాస్, ధీరావత్ రవి నాయక్, మాలోతు రవీందర్ నాయక్, షేక్ ఫయాజ్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నంగునూరు, జులై 14 (తెలంగాణ పత్రిక):** ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం పనులు జోరందుకున్నాయి. నంగునూరు మండలంలోని నంగునూరు, పాలమాకుల గ్రామాలలో సోమవారం టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత పదేళ్లలో రెండు పడక గదుల ఇళ్ళు నిర్మించి ఇస్తామని గత ప్రభుత్వం నమ్మించి నిరుపేదలను మోసం



చేసిందన్నారు. గత పదేండ్ల పాలనలో ఇండ్లు లేని పేదల నిరుపేదలకు, ఇందిరమ్మ ఇండ్ల పథకం వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో చెలికాని యాదగిరి, గౌరబోయిన సంపత్ కుమార్, కరెడ్ల వెంకట్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, దాసరి కిషన్, తుపాకుల శ్రీనివాస్, సాదుల పవన్, భాస్వరాజు రాములు,చేర్యాల బాలయ్య, రాగుల కనకయ్య, శివరాత్రి తిరుపతి, రంజిత్ గౌడ్, దుద్దెడ రాములు, వర్దోళ్ల సాగర్, బోగి శ్రీనివాస్,బండి ఎల్లయ్య,చిన్న బాబు శిరీష, రంగు రాజు, కొంక రాములు పాల్గొన్నారు.

## గొర్రెల చోరీ నిందితులను పట్టుకోవాలి

- ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 14) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాకలో గొర్రెల చోరీ నిందితులను వెంటనే పట్టుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, డిమాండ్ చేశారు. కొదురుపాక లో సోమవారం బాధిత యాదవులతో మాట్లాడి చోరీ సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసులతో మాట్లాడి వెంటనే చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకోవాలని కోరారు. కొదురుపాకకు చెందిన పెంజర్ల తిరుపతికి చెందిన 21 గొర్రెలు, మల్యాల బాలయ్య కు చెందిన 10, ఎల్లయ్యకు చెందిన ఏడు గొర్రెలు దొంగలు ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవాలని యాదవులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## మెప్మా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ ని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి తో కలిసి పరామర్శించిన

- ముదిరాజ్ మహాసభ ఎన్నారై విభాగం రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజుకుమార్

**నర్సంపేట జులై 14 తెలంగాణ పత్రిక :** ఇటీవల చిరంజీవి తల్లి లక్ష్మి అనారోగ్యముతో చనిపోవడం జరిగింది, ఈ సందర్భంఘా ముదిరాజ్ సంఘం నాయకులు ముత్యాల స్వామి, పల్లె రమేష్, ఓరుగంటి తిరుపతి తో కలిసి సోమవారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వేక్తం



చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్ కుల పెద్దమనిషి దండు రవి ముదిరాజ్, గిన్నె నరసింహా స్వామి
మత్స్య శాఖ అధ్యక్షులు దండు నర్సయ్య కార్యదర్శి దండు రాజు మాజి ఉప సర్పంచ్
గిన్నె భాస్కర్ డైరెక్టర్ దండు రాజు వార్డు సభ్యులు తెప్ప శంకర్ మేక అనిల్ జటబోయిన ప్రభాకర్ గాలిబ్ సంపత్ మేక రాజు దండు సారంగం దండు రవి తదితరులు పాలుగోన్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయాలి

- రెండేళ్లుగా పంపిణి చేయని రాష్ట్ర ప్రభుత్వం
- పెంపకం దారులపై తీవ్ర భారం
- యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 14 :** గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు గొర్రెలు మేకలకు ఏడాదికి నాలుగు సార్లు నట్టల నివారణ మందులు వేయాల్సి ఉంటు ందని, ప్రభుత్వం నుండి ఏడాదికి రెండుసార్లు పంపిణీ చేసేదని రెండేళ్లుగా పంపిణీ చేయడం లేదని దీంతో గొర్రెలు మేకల పెంపకం దారులపై తీవ్ర భారం పడుతోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం మందులు సరఫరా చేయకపోవడంతో ప్రైవేట్ దుకాణాలను యాదవులు ఆశ్రయించటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో నట్టల నివారణ మందులను జీవాలకు తాగిపిస్తే ఆరోగ్యవంతంగా ఉంటాయని బరువు పెరిగి లాభదాయకంగా ఉంటుందని అన్నారు. మండలంలో మొత్తం గొర్రెలు 32వేలు, మేకలు 12వేల వరకు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని నట్టల నివారణ మందులు పంపిణీ చేయాలని కృష్ణ కాంత్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి జన్మదినం కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



**తెలంగాణ పత్రిక జూలై 14సంగారెడ్డి జిల్లా** :కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవిగారి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో వారికి పూలబొకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మరియు వైస్చైర్మన్ కొత్త కురుమ సత్తయ్ ..మరియు డైరెక్టర్లు మామిల్లపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, చిట్టి దేవేందర్ రెడ్డి, అడ్డి బొజా రెడ్డి, దొండపాటి వెంకటేశ్వర రావు కుంట రమేష్ రెడ్డి . అరేయ్ కో డి మాన్ ప్రెసిడెంట్ రాయికోడ్ మండల యూత్ ప్రెసిడెంట్ విదర్షన్ రెడ్డి

## 16 తేదీన పెద్దపల్లికి మంత్రుల రాక

### సభ ఏర్పాట్లను పర్శిలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు







**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 ( తెలంగాణ పత్రిక )** :పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క శ్రీధర్ బాబు తుమ్మల నాగేశ్వర్ రావు జిల్లా ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులు ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్న సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సభ ఏర్పాట్లను స్థాని పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలోని సమస్యల్ని పరిష్కరించాలి



**బోథ్, జులై 14,తెలంగాణ పత్రిక** : సోనాల మండలలోని సమస్యలపై ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని సోనాల బిజెపి మండల నాయకులు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇప్పటి వరకు జొన్నలకు సంభందించిన డబ్బులు రాలేదని, ఇప్పుడు రైతులకు పెట్టుబడి కోసం అవసరం అవుతాయి కావున జొన్నల డబ్బులు రైతులకు అందేటట్టు చర్యలు తీసుకోగలరని అడిగామని తెలిపారు. మూత్రశాలలు లేకప్రయాణికులకు ముఖ్యంగా మహిళ ప్రయాణికులకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు కావున మూత్రశాలల నిర్మాణం చేయాలని కోరినట్లు తెలిపారు.సోనాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అందే నాగేశ్వర్ ఇంటి వరకు రోడ్డు చాలా చెడిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు కనుక, ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టి కి తీసుకోవెళ్ళగలరని, బీజేపీ సోనాల నాయకుల తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుభాష్ సూర్య, మాజీ ఎంపీటీసీ రోహిదాష్, బీజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మనాల శేఖర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రంజిత్ సింగ్ మండల నాయకులు హరీష్, కార్తీక్ యాదవ్,సురేందర్, జాదవ్ పవన్,సచిన్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





**సంగారెడ్డి జూలై 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం** :సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 76 దరఖాస్తులు ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రావీణ్య తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి 76 దరఖాస్తులు అన్యాయాన్ని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ప్రవీణ్ అన్న కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ పద్మజరాణి, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులకు సమగ్ర విచారణ చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు ఎంతో ఆశతో వస్తుంటారని వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయిబాబా, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి. వివిధ శాఖల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల వాహనాలను విరివిగా తనిఖీలు చేయండి

- బీజేపీ నాయకులు మంద రాజేందర్



**వేములవాడ, జులై, 14, తెలంగాణ పత్రిక** :రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్టీవో కార్యాలయంలో ఎంవిఐ రజని దేవి కి వేములవాడ పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల వాహనాల గురించి బిజెపి నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది ఈ ఈ సందర్భంగా బిజెపి నాయకులు మంద రాజేందర్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాల వాహనాలను ప్రమాదకరంగా నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, పాఠశాలల వాహనాల అద్దాలకు ఎలాంటి గ్రిల్ లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలను నడుపుతున్నారని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తక్షణమే వాటిపై చర్యలు తీసుకొని విద్యార్థుల జీవితాలను ప్రమాదాలు జరగక ముందే కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిపల్లి రవి కిషోర్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు జంగం వంశీ, పెద్దపల్లి మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

## తిరుమలాయపాలెం పర్యటనలో మంత్రి పొంగులేటి





**తెలంగాణ పత్రిక జులై 14 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** : తిరుమలాయపాలెం : పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలో సోమవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అజ్మీర తండా గ్రామంలో రూ. 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు రూ. 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు రూ. 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో రూ. 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, రూ. 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు. గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను రూ. 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు రూ. 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు రూ.27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లేడు గ్రామంలో రూ. 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లేడు గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డులోని సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడు గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డు రూ. 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లేడు గ్రామంలో దాదాపు రూ. 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, నేటి నుంచి రూ. 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు. రూ. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం రూ. 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో రూ. 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రూ. 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ మోడల్ స్కూల్ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాను

- బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్



**బోథ్, జులై 14,తెలంగాణ పత్రిక** : బోథ్ పట్టణంలోని స్థానిక మోడల్ స్కూల్ ను బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని. పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ తెలిపారు. పలు సమస్యలను వివరిస్తూ పాఠశాలలో ఎక్కువ మొత్తంలో విద్యార్థులు ఉండడం చేత క్లాస్ రూమ్ లు సరిపోవడం లేదని కనుక బిల్డింగ్ పై భాగంలో క్లాస్ రూమ్ ల నిర్మాణం చేపట్టాలని, వాటర్ ప్యూరిఫికేషన్ మిషన్ చెడిపోయిందని, కొత్త వాటర్ ప్యూరిఫికేషన్ మిషన్ అందించాలని, పాఠశాల భవనంకు అక్కడక్కడ మరమ్మతులు చేయాలని కోరూతు వినతి పత్రం అందించడం జరిగిందని తెలిపారు. దీనిపై ఆడే గజేందర్ సానుకూలంగా స్పందిస్తూ గతంలో చెప్పిన వెంటనే 10 లక్షల రూపాయల రెడ్ గ్రావెల్ పోయించడం జరిగిందని గుర్తు చేస్తూ తాము చెప్పిన సమస్యలను అతి త్వరలో తీరుస్తానని పాఠశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఆడే గజేందర్ కి సన్మానం చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షాకీర్, గౌస్ అలీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలి

- జూలై చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు మండలంలో మొక్కలు నాటాలి
- ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండేలా చర్యలు
- గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో నమోదు చేయాలి
- గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్లకు బీమా కల్పించాలి
- ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 ( తెలంగాణ పత్రిక )** : గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్ లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తి జర్గకుండా పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా తీసుకోవాలన్నారు.మండలంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిశీలించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో సీజనల్ వ్యాధులను నియంత్రణ పై అవగాహన కల్పించాల న్నారు.గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లకు మనమే ప్రిమియం చెల్లించి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జేజేవై క్రింద బీమా తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా బీమా ఉండేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుడి,పై దాడి చేసిన, వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు



**హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక)** :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్మికులతో కలిసి కారోబార్ కార్మికుడి పై జరిగిన దారికి నిరసనగా విలేకరుల సమావేశం నిర్వహించి కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు భద్రత లేకుండా, బరోస లేకుండా, ప్రజల్లో చులకన భావంతోటి చూస్తున్నారని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై నానా దుర్భాషలాడి దాడి చేసిన వ్యక్తులపై వెంటనే, పోలీస్ శాఖ, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని, లేదంటే గ్రామపంచాయతీ విధులను నోటీసు ఇచ్చి బహిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య,

మండల నాయకులు రాచపల్లి మొగిలి, చందగల కుమార్, రాకేష్, దేవేందర్, మల్లేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 ( తెలంగాణ పత్రిక ) :అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతోకలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులో ఉన్న చిన్న కుంట చెరువు శిఖం భూమి కొందరు గ్రామస్తులు కబ్జా చేసి వారి పేరు నమోదు చేసుకొని అక్రమంగా అమ్ముకుంటున్నారని, పందిళ్ళ శిఖం భూమి పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కాల్వ శ్రీరాంపూర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామం మాజీ సర్పంచ్ %డ% గ్రామస్తులు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల జాబితా విడుదల చేయలేదని, గ్రామానికి సంబంధించిన అర్హుల జాబితా విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత అధికారులకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన జి. సదయ్య తాను దివ్యాంగుడినని తనకు గతంలో అంత్యోదయ బియ్యం కార్డు ఉండేదని 30 కోట్ల బియ్యం వచ్చేదని ప్రస్తుతం రావడం లేదని, తనకు 30 కేజీల అంజి ఉదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మొరం కేటాయింపు
- ట్రాక్టర్ ఇసుక రవాణాకు 1500 రూపాయలు మించి చెల్లించవద్దు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 14 :ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.వార్తా పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లు దృష్టి సారించాలని,లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారి పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్కలు వేయాలని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ లో మోరం అక్రమ రవాణా జర్గకుండా చూడాలని అన్నారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు.మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని , ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాట తో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ నేతన్న భరోసా పథకాలపై నిబంధనలు సవరించాలి



యాదాద్రి జిల్లా 14( తెలంగాణ పత్రిక) :చేనేత కార్మికుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాలలో నిబంధనలు సవరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పాల్గొని మాట్లాడుతూ.... చేనేత సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చేనేత పథకాలు కఠిన నిబంధనల కారణంగా పేద చేనేత కార్మికులకు అందడం లేదని, చేనేత రుణమాఫీ పై, బ్యాంకు డాక్యుమెంట్ ఉంటేనే రుణమాఫీ వర్తిస్తుందనే నిబంధనతో, బ్యాంక్ అధికారులు డాక్యుమెంట్లు భద్రపరచక పోవడం వారి నిర్లక్ష్యం వల్ల డాక్యుమెంట్లు దొరుకక పోవడం కారణంగా చాల మంది నిరుపేద కార్మికులు నష్ట పోతున్నారు. నేతన్న భరోసా ప్రభుత్వం ప్రకటించినప్పటికి నేత కార్మికుడు సంవత్సరానికి పది వార్పులు నేస్తేనే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధన సరికాదని నూలు రంగులు ముడి సరుకుల ధరలు పెరిగి, నేసిన బట్టలు అమ్మకాలు లేక మగ్గాలు నడవని పరిస్థితి ఉందని ఈ పరిస్థితిలో పది వార్పులు నేసిన వారికే ఈ పథకం వర్తిస్తుందన్న నిబంధనతో చాల మంది నిరుపేద కార్మికులకు అందకుండా పోయే అవకాశం ఉందని, ప్రభుత్వం పునరాలోచన చేసి నిబంధనలు సరిచేసి జియోట్యాగ్ కలిగి మగ్గం నేస్తున్న ప్రతి చేనేత కార్మికునికి ఈ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహా, చేనేత కార్మిక సంఘం నాయకులు చింతకింది సోమరాజు, తుమ్మ శ్రీను, ముషం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

# పది సంవత్సరాల పరిపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వని టిఆర్ఎస్ పార్టీ

- ప్రజాపాలనలో పేదింటి వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి, కల నెరవేరుస్తుంటే ఓర్వలేకపోతున్న టిఆర్ఎస్ పార్టీ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గత 10 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారం చెలాయించి, కనీసం ఏ ఒక్క నిరుపేదకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు. నేడు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇస్తుంటే టిఆర్ఎస్, బిజెపి ఇరు పార్టీలకు మింగలేక, కక్కలేక,నిద్ర రాక కాంగ్రెస్ పార్టీపై విషం చిమ్ముతున్నారని, జీవించుకోలేక ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని, కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు మహబూబ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ లు హెచ్చరించారు. తధానంతరం వారు మాట్లాడుతూ.. గూడూరు మండలం ఏజెన్సీ ప్రాంతం అయినందువల్ల, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్, రెవెన్యూ, భవనాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లతో చర్చించి, అదనంగా నియోజవర్గానికి 1000 ఇందిరమ్మ మంజూరు చేయించారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. ప్రజా ప్రభుత్వం ఈరోజు తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు మూడు లక్షల పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అన్నారు. గూడూరు మండలం అంటేనే మన ఎమ్మెల్యే కు ఎనలేని ప్రేమ అభిమానం అందుకే, అభివృద్ధి విషయంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ రోడ్లు, సైడ్ డ్రైనేజ్ పైపు లైన్ ల నిర్మాణం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు గూడూరు మండలానికి మంజూరు చేశారన్నారు. గూడూరు నుండి కేసముద్రం ఫోర్ లైన్స్ రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందని అన్నారు. జగన్ నాయకులగూడెం నుండి అర్పణ పెల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం, నాయకపల్లి నుండి పెనుగొండ వరకు డబల్ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గూడూరు మండలంలోని వివిధ గ్రామలలో గ్రామపంచాయతీ బిల్డింగులు, అంగన్వాడీ బిల్డింగులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వెల్ఫేర్ పాఠశాలలో సంధ్య అనే విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరపాలి

- పాఠశాల ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు
- జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్



యాదాద్రి జిల్లా జులై 14( తెలంగాణ పత్రిక) :చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో సంధ్య అనే విద్యార్థి మృతి చెందడంపై మృతి పట్ల సమగ్ర విద్య జరపాలని, పాఠశాల ప్రిన్సిపాల్ హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని సంధ్య కుటుంబానికి ప్రభుత్వమే ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అన్నారు... సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలోని తూప్రాంపేట గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న సంధ్య అనే విద్యార్థి పాఠశాల భవనంపై దూకి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విద్యార్థి మృతిపై సమగ్రమైన విచారణ చేపట్టాలని విద్యార్థులకు బిల్డింగ్ ఎక్కుతుంటే పాఠశాల వార్డెన్,వాచ్మెన్ పైన ఏం చేస్తున్నారని ప్రశ్నించడం జరుగుతుందని, సంధ్యా కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేటివ్ ఎక్స్గ్రేషియో, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, మృతి పై సమగ్ర విచారణ జరపాలని అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ హాస్టల్ వార్డులపై చర్యలు తీసుకోవాలని స్థానికంగా పాఠశాలలో హాస్టల్లోవార్డెన్ ఉండకుండా కాలయాపన చేస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి, విద్యార్థి మృతి పైన సమగ్రమైన విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తున్నాం.

# వివిధ పాఠశాలలో అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎంఈఓ టి మనయ్య



రాయికోడ్ తెలంగాణ పత్రిక జూలై 14 : రాయికోడ్ మండల విద్యాధికారి టి. మనయ్య సోమవారం రోజు ఉదయం ప్రాథమిక ఉన్నంత పాఠశాల సిరూర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో తరగతి గదులను పరిశీలించారు పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వహణ ఎం డి ఎం పర్యవేక్షించారు. అలాగే పాఠశాలలో సంభవించిన కంప్యూటర్ మానిటర్ దొంగతనానికి సంబంధించి, అలాగే ధ్వంసమైన సి పి యు విషయమై సంబంధిత సిబ్బందిని అడిగి విచారణ జరిపారు తదుపరి శ్రీ టి. మనయ్య ప్రాథమిక ఉన్నంత పాఠశాల మహబత్పూర్ పాఠశాలను సందర్శించి తరగతుల గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచనలు ఇచ్చారు ఈ పర్యటనలో ప్రాథమిక ఉన్నంత పాఠశాల రాయకోడ్ ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్ మండల విద్యాధికారి రాయకోడ్ మండలం

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ
- పేదరికానికిచిరునామా గుండాల మండలం
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు





గుండాల, తెలంగాణ పత్రిక: రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని దరఖాస్తుదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ మంత్రి ప్రగడ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, పెండింగ్ దరఖాస్తులను అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివకోటి హరికృష్ణ, ఎంపీడీఓ డి.దేవేందర్ రావు మండల పంచాయతీ అధికారి ఎండి సలీం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ లో ముమ్మరంగా కొనసాగుతున్న మొక్కలు నాటే కార్యక్రమం



మంచిర్యాల జిల్లా:జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని గ్రామ కార్యదర్శి విశ్వ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో 4 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 3000 మొక్కలు నాటినట్టు వారు వెల్లడించారు. ఇందులో ఈజీఎస్ కూలీలు, తదితరులు వున్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా



పినపాక,, జులై 14(తెలంగాణ పత్రిక) : గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్లు విద్యుత్తు దీపాలు రహదారులు ఎమ్మట శుభ్రం చేయాలని ధర్నా కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీల పట్ల నిర్లక్ష్య ధోరణి ఉందని . నిధులు లేక ప్రతి గ్రామ పంచాయతీలు ఎక్కడ సమస్యలు అక్కడ పెరిగిపోతున్నాయి అందులో ప్రధానంగా ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీలో మంచినీళ్లు లేక ఏడు ఎనిమిది రోజులు అవుతుందని గ్రామపంచాయతీలో ఎక్కడ సమస్యలకు పేరుకుపోతున్నాయ చల్లగా 1 సంవత్సర0 అవుతుందని ఇప్పటికైనా గ్రామపంచాయతీ సమస్యలు పరిష్కరించాలని అన్నారు ఈ ధర్నాలో మండల కమిటీ సభ్యులు తోట పద్మ .గౌరీ.ఎన్. నాగేశ్వరరావు రాజమ్మ. బండారు సారిక సిహెచ్ బాబురావు అధికారులు పాల్గొన్నారు

# నూతన సి సి రోడ్డు శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి



వెల్గటూర్ జూలై 14(తెలంగాణ పత్రిక) :ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగుల,సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం పాశిగామ గ్రామంలో నూతన సీసీ రోడ్డును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. గ్రామంలోని ఎస్సి కాలనిలో సిఆర్ఆర్ఎస్ సి పి నిధులతో రూ. 5లక్షల విలువగల సీసీ రోడ్డు పనులు చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, బీసీ సెల్ బందెల ఉదయం గౌడ్, గోపతి నరేష్, మాజీఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, బరుపటి జనార్దన్, వెలగందుల సంతోష్, కోటి రవి, కంటెం రాజు, గుర్రాల శ్రావణ్ రెడ్డి, గాజుల విజయ్, బరుపటి సురేష్, గెల్లు శ్రీనివాస్, ప్రవీణ్, మ్యాకల సంతోష్, దూర్ వంతుల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. ఎస్సి కాలనీ వాసులు మంత్రి అడ్లూరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్ Epaper.Telanganapatrika.in


# బీసీ సంఘాల ధర్నా



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 14 : మున్నూరుకాపు బంధువు తీన్మార్ మల్లన్నపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏనుకూర్ మండల కేంద్రం లో ధర్నా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు గిద్దగిరి సత్యనారాయణ గణేష్ పాశం వెంకటేశ్వర్లు ముదిగొండ నాగేశ్వరరావు కనిశెట్టి వెంకన్న యసా చంద్రరావు కోసూరి నర్సింహారావు మారేపల్లి నరేంద్ర బాబు కూరాకుల రమేష్ నరపదాసు నర్సింహారావు పెదముక్కుల నర్సింహారావు బండారు నర్సింహారావు అప్పారావు భూపతి వెంకటేష్ అన్నెం నాగేశ్వరరావు వివిధ గ్రామాల బీసీ నాయకులు పాల్గొన్నారు..

# మహిళలు సాధికారత సాధించాలి కామారెడ్డి జిల్లా కలెక్టర్






కామారెడ్డి ,జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం సోనియా శంకర్ ఫౌండేషన్ వారు కలసి బేటీ బచావో బేటీ పడవో పథకము లో భాగంగా కుట్టు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 60 మంది మహిళలకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాలు సాదికరత సాధించాలి అంటే ఆర్థికంగా వారు వారి కాళ్లపై నిలబడే విధంగా ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని చెబుతూ ఈ కార్యక్రమంలో వారిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఏ ప్రమీల జిల్లాలోని సిడిపిఓలు సూపర్వైజర్ జిల్లా మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# నిరుపేదల జనహృదయనేత పొన్నం ప్రభాకర్

- ఫిషర్మెంట్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్



హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :ఉద్యమాల పోరు బిడ్డ బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ లను విమర్శించే స్థాయి బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ది కాదు అని ఫిషర్మెంట్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ ఉన్నప్పుడు జమ్మికుంట ఉప్పల్ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేసిన వ్యక్తి నిరుపేదల జనహృదయనేత ప్రభాకర్ బండి సంజయ్ రెండుసార్లు ఎంపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్నా గాని ఉప్పల్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం పది సంవత్సరాల లో ఎందుకు పూర్తి చేయలేదు జమ్మికుంట ప్రయాణికులకు సౌకర్యంగా ఉండాలని పలు ఎక్స్ప్రెస్ కోణార్క్ సంపర్క్ నిజాముద్దీన్ ట్రైన్ల ఆగుటకు పలుసార్లు ప్రయాణికులు దరఖాస్తులు పెట్టినప్పటికీ ఒక ఎక్స్ప్రెస్ కూడా జమ్మికుంటలో ఆగడం లేదు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో పొన్నం ప్రభాకర్ అన్న చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలలో ఎలాంటి అభివృద్ధి లేదు అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి మీద ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ మా నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని మండిపడ్డారు.

# గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిని సన్మానించిన మేరు కులస్తులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14 :నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అనుబంధమైన గుమస్తా సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం నిజామాబాద్ గుమస్తా సంఘం కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయనను మేరు సంఘం ఘనంగా సన్మానించారు. ఇటీవల జరిగిన గుమస్తా సంఘం ఎన్నికల్లో గట్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన గట్ల శ్రీనివాస్ ను మేరు కుల సంఘ ప్రతినిధులు శ్రద్ధా నంద్ గంజ్ లో గుమస్తా సంఘం భవనం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగా రెడ్డి
ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. సన్మానించిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షులు సోమ హన్మానంత్ రావు, ప్రధాన కార్యదర్శి కొట్టూరు దేవదాస్, నగర అధ్యక్షులు మంతెన దశరథ్, జిల్లా కార్యదర్శి గట్ల నరేందర్ తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిగా మోహన్ రెడ్డి



కామారెడ్డి, జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :వికారాబాద్ జిల్లా నుండి బధిలి పై కామారెడ్డి జిల్లా వ్యవసాయాధికారి గా నియామకమైన యన్. మోహన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తో కలిసి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి జిల్లా వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వర్షాకాలం ప్రారంభమైనందున రైతులకు, వ్యవసాయ శాఖకు ఈ సీజన్ చాలా ముఖ్యమైనదని అప్రమత్తంగా ఉండి వానకాలం పంట సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులు, విత్తనాల సరఫరా, నకిలీ విత్తనాలు, మందులను అరికట్టడం మరియు రైతులను చైతన్య పరచడం తదితర విధులను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నూతన జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు.ఇప్పటివరకు జిల్లా వ్యవసాయ అధికారిగా పనిచేసిన తిరుమల ప్రసాద్ నిజామాబాద్ ఆత్మ డైరెక్టర్ గా బదిలీ అయ్యారు.

# ఇసుక క్వారీలు మాకొద్దు అంటున్న కొండపాక గ్రామ ప్రజలు

- ఆ ఇసుక రీచ్ లకు అనుమతులు లేవు
- ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఈసీ లేకుండానే నడుస్తున్న కొండపాక బ్లాక్ టు ఇసుక క్వారీ
- 24/7 మానేరు నుండి ఇసుక తోడేస్తున్నారు..
- ఆ ఇసుక రీచ్ కు చెరువులో నుండి దారి..



వీణవంక ప్రతినిధి, జూలై 14( తెలంగాణ పత్రిక) :వీణవంక మండలంలోని కొండపాక మానేరు నుండి ప్రభుత్వానికి విరుద్ధంగా మీటర్ నుండి మీటరున్నర తీసే డెప్త్ ను ఏకంగా 10 నుండి 18 మీటర్ల వరకు క్రింద మొరం వెళ్లే వరకు తీస్తున్నారు. ఆ మొరమును తీసి మానేరు నదిలో రోడ్డు వేసుకుంటున్నారని గ్రామస్తులు తెలిపారు. కొండపాక బ్లాక్ టు ఇసుక రీచ్ కు సరైన ఆధారాలు లేవు. అలాగే ఆ ఇసుక క్వారీ యజమాన్యం ఇసుక లారీలకు ఏకంగా చెరువులో నుండి దారి వేసారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన న్యూస్ కొండపాక గ్రామ ప్రజలు ఇసుక కోరి యాజమాన్యాన్ని ఇసుక కోరికి అన్ని పత్రాలు ఉన్నాయా అని గ్రామస్తులు అడుగుతే పొంతన లేని సమాధానాలు చెపుతున్నారు (ఎన్విరాన్మెంట్ క్లీరెన్స్ )ఈ సి లేకుండానే మానేరు నదిలో నుండి 24/7 తోడేస్తున్నారు. గ్రామస్తులు అడిగిన క్వారీ అనుమతి పత్రాలు చూపించకపోగా పొంతనలే ని సమాధానాలు చెపుతున్నారు. గ్రామస్తులు అందరూ కలిసి వీణవంక మండల తహసిల్దార్, ఎస్సై ల కు గ్రామస్తులు ఇసుక క్వారీ యజమానిమీద ఫిర్యాదు చేసారు.ఈ సమాచారం తెలుసుకున్న ఇరిగేషన్ ఏ
ఈ స్వామి దాస్ చెరువు కాడికి వచ్చి గ్రామ రైతులకు ఒక గంటలో చెరువు లో నుండి వేసిన రోడ్డును తీపిస్తానని హామీ ఇచ్చారని, గ్రామంలోని యువకులు రైతులు కలిసి ఏఈ స్వామి దాసుని వివరణ కోరగా..మూడు సంవత్సరాల నుండి మ దృష్టికి ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఒక్క నెల రోజుల క్రితం తెలిసిందని సమాధానం ఇచ్చారు. ఇట్టి విషయంపై
అధికారులు స్పందించి కొండపాక గ్రామ రైతులను కాపాడాలని గ్రామ ప్రజలు వేడుకున్నారు.

# "టైగర్ జోన్ వద్దు ట్రైబల్ జోన్ ముద్దు" అని గర్జించిన ఆదివాసి బిడ్డలు

- జీవో సంఖ్య 49 రద్దు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిన మండల ఆదివాసీ సంఘాల నాయకులు
- జిల్లాలో ఉన్నా జమీన్ జంగల్ ఆదివాసులదే అని కదం తొక్కిన మండల ఆదివాసి సంఘాలు



వాంకిడి జూలై 14 (తెలంగాణ పత్రిక):-వాంకిడి మండలం కేంద్రం లోని సోమవారం ఆదివాసి భవనం లో నిర్వహించిన సమావేశంలో జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని ఆదివాసి నాయకులు ఏక గ్రీవ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా తుడుం దెబ్బ అధ్యక్షులు కోవ విజయకుమార్ గారు మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు అటవీశాఖ అధికారులు అక్రమ జీవో సంఖ్య 49 రద్దుచేయాలని ,లేకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివాసుల ప్రతాపం చూపిస్తామని ,రాష్ట్రం లో ఆదివాసుల చట్టాలను అమలు చేయాల్సింది పోయి కొత్త జీవోల పేరుతో ఆదివాసులను అణచివేతకు గురి చేసే కుట్రలు చేస్తున్నారని అమాయక ఆదివాసుల గ్రామాలను అన్యాయంగా ఖాళీ చేయించే ప్రక్రియను ఆపాలని వారు అన్నారు. జిల్లా అంతట పేసా గ్రామ సభ తీర్మానాలు చేస్తున్నామని తెలిపారు .339 గ్రామాల తీర్మానాలు తీసుకున్నమని అందులో ఎటువంటి అభ్యంతరాలు లేవు అని సంతకాలు చేశారని , జీవోలో పేర్కొన్న అన్ని విషయాలు కూడ పచ్చి అబద్దాలని, ఏ గ్రామస్తులు కూడా సంతకాలు చేయలేదని, ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అన్యాయంగా ఆదివాసులు నివసించే గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి విలువైన ఖనిజ వనరులను, సంపదను దోపిడీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు అటవీశాఖ అధికారులు పూనుకున్నారని అన్నారు. మా జల్ జమీన్ జంగల్ మీద అటవీ అధికారుల పెత్తనం ఏమిటి అని, ఆదివాసులకు అడవి తల్లి లాంటిదని , టైగర్ జోన్ వల్ల ఆదివాసులకు అడవి తల్లిని దూరం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు అందరూ ఐక్యమై
ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా మన ఆదివాసుల నినాదం రాష్ట్రం మొత్తం మార్మో గాలని ఆయన సభ ముఖంగా వెల్లడించారు.
తరువాత ఆదివాసి భవనం నుంచి భారీ ఎత్తున ర్యాలీ తో వెళ్ళి మండల కేంద్రంలో ఉన్నా కుమ్రం భీం మరియు కుమ్రం సూరు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
అనంతరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట అరగంట ధర్నా మరియు నిరసన చేస్తూ తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందూరు మారుతి గారు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం రాకముందే నుంచే ఆదివాసులు అడవిలో నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నారని, అడవులను చెట్లను, పుట్టలను కాపాడుతున్నారు . అటవీ అధికారులే దొంగలని, చెట్లను నరికి అడవిని సర్వనాశనం చేసి ఎవరికి గుట్టు చప్పుడు కాకుండా అటవి సంపదను విక్రయిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆదివాసులపై అటవీ అధికారుల పెత్తనం మానుకోవాలని లేకపోతే మా తడాఖా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. అమాయకులైన ఆదివాసులపై దొంగ కేసులు పెడితే సహించబోమని అటవీ అధికారులకు దమ్ము ,ధైర్యం ఉంటే అడవి లోనె నివాసం ఏర్పరచుకొని కొలువులను చేయాలని పట్టణంలో నివసిస్తే అడవి గురించి ఏం తెలుస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు,
పెస గ్రామ సభ తీర్మానాలను వాంకిడి తహశీల్దార్ డి.కవిత గారికి ఆదివాసుల సంఘంతో కలిసి మెమోరండం అందించారు. మరియు అదేవిధంగా తేది 21 న సోమవారం మండల కేంద్రం అంతటా ఆదివాసి సంఘాలు మరియు తుడుం దెబ్బ నాయకులు సంపూర్ణ బంద్ కు పిలుపునిచ్చారు.మరియు తేది 28 న కుంరం భీం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిరసన కార్యక్రమాలకు మండలం నుంచి ఆదివాసులు భారీగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల నాయకులు
కొట్నక రాంశావ్, ఉయిక రాము,మండల బీజేపీ నేత దుర్గం పెంటు ,మరియు వివిధ గ్రామాల రాయి సెంటర్ సర్ మేడిలు ,రాయి సెంటర్ నాయకులు, తుడుం దెబ్బ నాయకులు ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మరియు మహిళలు ఆదివాసి గ్రామ పటేల్ ,దేవారిలు మరియు తదితరులు పాల్గొన్నారు. .

# ఆర్టీసీ ప్రజాధనం రెండు కోట్లు వృధా చేసిన టౌన్ ప్లానింగ్ విద్యుత్ శాఖ ఏడి పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 14 : నిజామాబాద్ నగరంలోని ఆర్టీసీ రెండో డిపోకు 33 కెవి లైన్ వేయుటకు ప్రభుత్వంఆమోదించిన 100 ఫీట్ల రోడ్డులో కాకుండా 60 ఫీట్ల (ప్రతిపాదిత) రోడ్డు ఎన్నో వంకలుగాఉన్న ప్రైవేటు వారి స్థలము సూచించి ఆర్టీసీవారికి సుమారు రెండు కోట్ల భారం పడేటట్టుచూసిన టౌన్ ప్లానింగ్ టౌన్ ప్లానింగ్ అధికారి ఏ సి పి.శ్యాం కుమార్ పై చర్య తీసుకోవాలనిఆకుల పాపయ్య,శ్రావణ్ కుమార్,రవి లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యత కలిగిన అధికారి నగరంలో ఏ రోడ్లు ఎంత ఉన్నవి,తన దగ్గర మ్యాపులు ఉన్నాయా లేదా పరిశీలించకుండా బాధ్యత రహితంగా వ్యవహరించారని ఆరోపించారు.సదరు అధికారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని ఆపాలని కోరారు.దీనిపై విజిలెన్స్ ద్వారా విచారణ జరిపి తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యుత్ శాఖ అధికారి ఏడి తోట రాజశేఖర్ 100 ఫీట్ల రోడ్డులో తనకు అనుకూలమైన వ్యక్తులు ఉన్నారని,ఇంకా ఆమోదాం కానీ 60 ఫీట్ల రోడ్డులో బలవంతంగా ప్రజలు కష్టపడి కొనుకున్న ప్రైవేట్ స్థలాల నుండి భయభ్రాంతులకు గురిచేస్తూ విద్యుత్తు 33 కెవి లైన్ వేయిస్తు న్నారని,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చెప్పిన వినకుండా పనిచేయడం చూస్తుంటే ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఇతనిపై చర్య తీసుకోవాలని కోరారు. అలాగే విద్యుత్ శాఖ ఏ ఈ పైన కూడా చర్య తీసుకోవాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి అదేవిధంగా జిల్లా సీపీకి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల బాధితులు. కృష్ణారెడ్డి రమేష్ రెడ్డి దేవేందర్ రెడ్డి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కంచే చేనుమేసేనా సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ లేకుండానే డి. టి. నా

- జిల్లా కలెక్టర్ కీ ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమేనా
- ఎంక్వయిరీ తో చేతులు దులిపేసుకున్న జిల్లా డీ ఎస్ ఓ
- మాయల పకీరును కాపాడుతున్న ఉన్నత స్థాయి అధికారులు ఎవరు
- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇంటి దొంగలు వీరేనా






అశ్వారావుపేట జూలై 14 (తెలంగాణ పత్రిక) :ఆయన ఒక ప్రభుత్వ అధికారి 2023 సంవత్సరంలో అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో పట్టణంలోని చెందిన 1130 సర్వే నెంబర్ లోని 4 ఎకరాల 13 కుంటలు భూమి ఉండగా గ్రామానికి చెందిన ఇద్దరు బడా బాబుల కు పది ఎకరాలు భూమిగా ఆర్ ఓ ఆర్ (రికార్డ్ ఆఫ్ రైట్స్) చేసే సందర్భంలో 60 లక్షల రూపాయలు డిమాండ్ చేసిన సంఘటనలో అప్పటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దిరిశెట్టి అనుదీప్ బదిలీ చేసి కలెక్టర్ కార్యాలయంలోని పౌరు సరఫరా శాఖ విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించాల్సిందిగా బదిలీ చేయడం జరిగింది. దాంతో అట్టి అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పౌరు సరఫరా శాఖ సంబంధించిన విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించటానికి బదులు డిప్యూటీ తాసిల్దారుగా అవతారం ఎత్తి గా రెండు మండలాలైన దమ్మపేట అశ్వారావుపేట డిప్యూటీ తాసిల్దారుగా విధులు రెండు సంవత్సరాలుగా నిర్వహించడం పై గతంలో తెలంగాణ దినపత్రిక అనేక కథనాలు ప్రచురించడం అట్టి కథనాలు తో పాటు అట్టి అధికారి అవినీతి సైతం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణి లో పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ దినేష్ వి పటేల్ కి సైతం ఫిర్యాదు చేసి నెలల గడుస్తున్న నేటికీ అట్టి అధికారిపై చర్యలు చేపట్టటం సాధ్యం కాలేదని చేతులెత్తేయటం కొసమెరుపు అంతేకాకుండా తూతూ మంత్రంగా ఎంక్వయిరీ తో పౌర సరఫరా శాఖకు సంబంధించిన డి. ఎస్. ఓ అధికారి అయిన రుక్మిణి దేవి ఎంక్వయిరీ గా ఆఫీసర్ గా నియమించటం జరిగినప్పటికీ ఫిర్యాదుదారుడు కి నాకు తోచిన విధంగా ఓ సమాచారం అందించటం తో సంతృప్తి పడని ఫిర్యాదుదారుడు దానిపై మరల ప్రజావాణిలో దరఖాస్తు చేసి కలెక్టర్ కి మరల ఫిర్యాదు చేయడం జరిగింది. ఇంత జరుగుతున్న ఎంక్వయిరీ అధికారి తాము ఏరకంగా విచారణ కొనసాగించారు వివరించాలని ఫిర్యాదారుడు కోరగా మా వద్ద లేదు మాకు కొంత టైం కావాలి మీరు ఏది చేసుకున్నా పరవాలేదు అంటూ చేతులెత్తేయటం కోసం మెరుపుగా మారింది. సదరు ఉద్యోగిని తొలగించాల్సిన అధికారి యంత్రాంగం కాపాడే ప్రయత్నంలో ఉన్నట్లు గ్రహించిన ఫిర్యాదురుడు మరల సోమవారం ప్రజావాణిలో దరఖాస్తు చేయగా కనీసం జిల్లా స్థాయి అధికారులు సైతం పట్టించుకునే పరిస్థితి కనుమరుగవుతుంది కంచే చేను మేసినట్లాయేనా!నిజానికి ప్రభుత్వ యంత్రాంగంలో ఏ అధికారి తప్పు చేసిన ఉన్నతాధికారులు వెంటనే స్పందించే పరిస్థితి తరతరాలుగా వస్తున్న ఆనవాయితీ కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఓ అధికారిని కాపాడేందుకు ఆ శాఖకు సంబంధించిన డీఎస్ఓ అధికారి విష ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. కంచె చేను మేసినట్లాయనగా డీఎస్ఓ అధికారి కాపాడటం జిల్లా కలెక్టర్ ను సైతం మోసగిస్తున్నట్లు తేటతెల్లమవుతుంది ఎంక్వయిరీ చేశామని సదరు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వవలసిందిగా ఫిర్యాదుదారుడు ప్రజావాణిలో దరఖాస్తు చేయగా ప్రజావాణి సందర్భంలో మేము సైతం అన్నట్లుగా వ్యవహరించి తదుపరి మా దగ్గర ధ్రువీకరణ పత్రాలు లేవు మాకు కొంత గడువు కావాలి అంటూ చేతులెత్తేయడంతో ఫిర్యాదుదారుడు ఒక్కసారిగా ఆశ్చర్యకరానికి గురైనట్లు తెలుస్తుంది ఏది ఏమైనా కలెక్టర్ కార్యాలయంలోని అవినీతి ఉద్యోగులను కాపాడేందుకు పాములు పుట్టల నిలయంగా మారిందని ప్రజానీకం భారీ స్థాయిలో ప్రచారం కొనసాగిస్తున్నారు.సదర ఉద్యోగిపై ఎంక్వైరీ శూన్యమా?
ప్రభుత్వ ఉద్యోగి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రభుత్వం నుండి ఒక ఆదేశం గానీ ఆర్డర్ గాని లేక అత్యవసర ప్రమోషన్ వంటి ఉన్నత స్థాయి ఎదుగుదలు ఉంటేనే దిగువ స్థాయి నుండి పై స్థాయి వరకు వెళ్లగలుగుతారన్నమాట వాస్తవం కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై విభాగం నందు పనిచేస్తున్న గుర్రం ప్రభాకర్ రావు అనే సదర ఉద్యోగి ఎలాంటి ప్రభుత్వ ఆదేశాలు లేకుండానే సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ తాసిల్దారు విధులు నిర్వహిస్తుంటే జిల్లా కలెక్టర్ సైతం చోద్యం చూస్తున్నట్లుగా ఉందని ప్రజానీకం మండిపడుతున్నారు.తప్పు చేస్తే చూస్తూ ఉంటారా ?
సాధారణ సగటు మనిషి ప్రభుత్వపరమైన ఆస్తులపై దాడులు నిర్వహించిన మరుక్షణమే తనుదోషి అని కస్టడీలో తీసుకుంటుంది ప్రభుత్వ శాఖలు అటువంటి సందర్భంలో సదరు ప్రభుత్వ ఉద్యోగి సీనియర్ అసిస్టెంట్ నుండి డిప్యూటీ తాసిల్దారు అవతారమెత్తి రెండు మండలాల్లో యదేచుగా విధులు నిర్వహిస్తుంటే సోషల్ మీడియాకు ఉన్న బాధ్యత సైతం జిల్లా కలెక్టర్ కు సైతం బాధ్యత లేదని దీనిపై రహస్య ఒప్పందంతో సదర ఉద్యోగుపై చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తక్షణమే సదరు ఉద్యోగం విధులు నుండి తొలగించాలంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ చేపట్టాలి

- మనం పత్రికలో వరుస కథనాలపై స్పందించిన సామాజిక కార్యకర్త
- ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు

**కొత్తగూడెం ఆర్ సి జూలై 14 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం :-జూలై 14 భద్రాద్రి జిల్లా సూపర్ బజార్ సెంటర్లో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రం లోపాలపై సంబంధిత ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త మురళి డిమాండ్ చేశారు.అన్నదాన సత్రం లోపాలపై ఇటీవల మనం పత్రికలో వరుస కథనాలు రావడం జరిగింది. ఈ కథనాలకు స్పందించిన సామాజిక కార్యకర్త మురళి భద్రాద్రి జిల్లా కలెక్టరేట్లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ జరపాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త మురళి మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం ఎంజీ రోడ్డులో ఆర్య వైశ్య అన్నదాన పత్రం ఉందని ఈ సత్రాన్ని కొందరు దాతల సహకారంతో ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గతంలో ఈ సత్రంలోని నిత్య అన్నదానం జరిగేదన్నారు. 1933 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో ఈ సత్రం స్థాపించారన్నారు.


సంబంధిత శాఖల పేర్లు:
1) కోఆపరేటివ్ సొసైటి, కొత్తగూడెం వారు
2) ఎండోమెంటు శాఖ వారు
3) కొత్తగూడెం తహసీల్దారు గారు
4) ఆదాయపన్ను శాఖా వారు
5) యస్.పి. గారు కొత్తగూడెం
6) మున్సిపల్ శాఖ, కొత్తగూడెం వారు

పైన ఉదహరించిన అధికారులకు తెలియజేయనైనది.

ఇట్లు
తమ విధేయుడు
M. Murali 14/7/2025

Inward Section
Collector's Office
BHADRADRI DISTRICT

కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ లో సత్రం 140/1960 నెంబర్ లో రిజిస్ట్రేషన్ అయిందన్నారు.అయితే ఈ సత్రానికి కమిటీ కూడా ఉందని తెలిపారు.2008 సంవత్సరం నుండి 2011 వరకు కమిటీ ఉందని ఆ తర్వాత నుండి కొత్త కమిటీ ఏర్పాటు కాలేదు అన్నారు. కొత్త కమిటీ ఏర్పాటు కాకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ సత్రం ఆస్తి విలువ దాదాపు 200 కోట్లుగా ఉంటుందని చెప్పారు. అయితే తేదీ23-2-2004న ఆర్ సీ నెంబర్ 1/2004 ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ ఖమ్మం అధికారులు సత్రంను పూర్తిగా ఎండోమెంట్ చేయమని అధికారులు సత్రం ఇన్చార్జిన కోరినట్లు కూడా సమాచారం ఉందన్నారు. ఈ సత్రం పరిధిలో చుట్టూ దుకాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పత్రంపై ఎలాంటి ఆడిట్ లేనందువ కొందరు కలిసి ఆర్య వైశ్య సత్రం నిధులను వారి సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లుగా తెలిసిందన్నారు. కమిటీలోని కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు కూడా ప్రచారం ఉందన్నారు. సత్రానికి సంబంధించిన షాపులను సొంతంగా మార్చుకునేందుకు ఒక వ్యక్తి జీవో 76 ద్వారా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లుగా ఆరోపించాడు.సత్రంపై వస్తున్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి సత్రం ద్వారా నిత్య అన్నదానంతో పాటు 2008లో ఉన్న కమిటీ సభ్యులను కూడా విచారణ జరపాలని కోరారు. ఆర్యవైశ్య సత్రాన్ని అక్రమార్కులు దోచుకోకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పథంలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు సత్రం ఎండోమెంట్ పరిధిలోని పూర్తిస్థాయిలో నడిచే విధంగా చూడాలని సామాజిక కార్యకర్త మురళి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర బృందానికి క్షేత్రస్థాయిలో వివరాలు అందించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కే.హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జులై 14 (తెలంగాణ పత్రిక):** జిల్లా పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందానికి అందుబాటులో ఉండి వివరాలను క్షేత్రస్థాయిలో అందించాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పథకాల పరిశీలనకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జోసెఫ్ మరియు వినోద్ ల నేతృత్వంలో జిల్లాకు వచ్చిన బృందం సభ్యులు సోమవారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ కే. హేమావతితో సమావేశమయ్యి జిల్లాలో వారు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాల్సిన వివిధ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధిశాఖ




పంపించిన బృందం నేటి నుండి ఈ నెల 24వ తేదీ వరకు జిల్లాలోని బెజ్జంకి, అక్కన్నపేట, కొమరవెల్లి మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంఎన్ఆర్ఇజిఎస్, పింఛన్లు, వాటర్ షెడ్, గ్రామీణ సడక్ యోజన, పీఎం ఆవాస్ యోజన, గ్రామపంచాయతీలు, అర్బేటి తదితర 12 రకాల పథకాల అమలను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వ గ్రామీణభివృద్ధి శాఖకు అందజేస్తారని ఆయా మండలాల్లో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, ఏపీవోలు సంబంధిత ఇతర అధికారులు అందుబాటులో ఉండి జిల్లాలో అమలవుతున్న సంబంధిత పథకాలను క్షేత్రస్థాయిలో చూపించి వివరాలను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ అమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పిడి హౌసింగ్ దామోదర్ రావు, ఎల్డిఎం హరిబాబు, పంచాయతీరాజ్ ఇఇ లు చిరంజీవి, శ్రీనివాస్ రెడ్డి, డిపిఓ దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారులు, డిఆర్డిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మూడు పూలు ఆరుకాయలుగా వికసిస్తున్న "ఆగని కల్తీ కల్లు"దందాలు

- కోట్లకు పడగలెత్తిన కళ్ళు విక్రయదారులు
- దాడులు చేసే కొద్ది లభ్యమవుతున్న మత్తు పదార్థాలు

**సంగారెడ్డి జూలై 14 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :** సంగారెడ్డి జిల్లాలో అనుమతిలేని దుకాణాలతో పాటు అనుమతి ఉన్న దుకాణాల్లో కల్తీకల్లు తయారీ విచ్చలవిడిగా సాగుతుంది. కళ్ళు తాగిన వారు ఇల్లు గుల్ల చేసుకుంటుండగా కళ్ళు తయారు తాయారు మాత్రం కోట్లకు పడగలుతున్నారు. కల్తీ కళ్ళు తాగి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్న యధావిధిగా కళ్ళు విక్రయాలు కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో చిన్నచిన్న పల్లెటూర్లలో కళు ళ్ళ విక్రయించడం అనేది ఆనవాయితీగా వస్తున్న కళ్ళు దందా. కళ్ళు కలిపి మత్తు పదార్థం క్లోరో హై డ్రాట్, డైజోఫామ్, ఆల్ఫోజోలం. వంటి ప్రమాదకరమైన రసాయనాలను




వినియోగించి కల్తీకలను తయారు చేస్తున్నారు తయారీ మోతాదుకు మించి రసాయనాలను వినియోగించడంతో కల్తీకలను సేవించిన వారు అస్వస్థకు గురై ఆస్పత్రి ఫాలో అవుతున్నారు. కల్తీ కల్లును అరికట్టడం సాధ్యం కాదా. అన్నింటిలో ముందడుగు వేస్తున్నటువంటి ప్రభుత్వాలు ఈ కల్తీకల్లులో వెనకడుగు వేయడం ఏమిటని ప్రశ్నలు వస్తున్నాయి. ప్రతి ఊర్లలో జిల్లాలోని అన్ని ఊర్లలో కనిపిస్తున్నటువంటి కల్తీ మద్యమాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ పోలీసులు విఫలమయ్యారని తెలుపవచ్చు. మామూళ్ల మత్తులో జోగుతున్న అవుతున్న అధికారులు కేసు విచారణలో లోతుగా వెళ్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇకనైనా అధికారులు పట్టించుకోని లైసెన్స్ లేకున్నా అమ్ముతున్నటువంటి కల్లు దుకాణాలను బందు చేయాలని గీతా కార్మికులకు ఆసరాగా నిలవాలని కల్లు తయారుదారులను కట్టడి చేసి జిల్లాలో మంచి వ్యవస్థను తీసుకురావాలని చెప్తున్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్

**కామారెడ్డి ,జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్ ల తో కలిసి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమానికి 95 అర్జీలు వచ్చినాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి శనివారంలోగా దరఖాస్తులను పరిష్కరించి అర్జీ దారులకు న్యాయం చేయాలనిఅన్నారు.





ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు సన్మానం

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,15 (తెలంగాణ పత్రిక):** పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన గుంటక భావనను, రెండో స్థానంలో వచ్చిన హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్, మూడో స్థానంలో వచ్చిన జగ్గ శ్రీ చరణ్ గౌడ్ , లను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు నగదు పురస్కారంతో సన్మానించారు. జిల్లా స్థాయిలో కామిక్ కాంపిటేషన్ యందు ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తనలను మరియు ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థులను కూడా సన్మానించడం జరిగింది. విద్యార్థులు మంచిగా చదివి గ్రామానికి పేరు ప్రకృతి తేవాలని మరియు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా ఇవ్వడం జరుగుతుందని కట్లే నరేందర్ తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మండల విద్యాధికారి ఏ. యాదగిరి మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,ఎాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు మరియు కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి మరియు నరసింహులు పాల్గొన్నారు

# వైరా ఆర్యవైశ్య మహాసభ భారీ ఆర్థిక సాయం

**తెలంగాణ పత్రిక:జులై 14 ఖమ్మం /స్టాపర్ వైరా:** వైరా మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందించారు. ఆర్యవైశ్యులందరూ సంయుక్తంగా తమ తమ వంతు ఆర్థిక విరాళాలను సేకరించి బాధిత కుటుంబాలకు అందజేశారు కొంతకాలంగా .అనారోగ్యంతో బాధపడుతున్న కొల్లా రామారావు కుటుంబానికి వేల 78,500 రూపాయలు, రాయల శ్రీనివాసరావు కుటుంబానికి 46,500 నగదుతో పాటు మిట్టపల్లి నాగేశ్వరరావు వైరా బ్రాహ్మణపల్లి వారి మనవరాలు విద్య అవసరత నిమిత్తం 10వేల రూపాయలు ఆర్యవైశ్య దాతల సహకారంతో అందజేసినారు .. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు,

, ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి , వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ వైద్య విద్య తోపాటు కుటుంబ ఆర్థిక నేపథ్యంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్యవైశ్య కుటుంబాల పరిస్థితులు తమ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి ఆర్థిక విరా ళాలు సేకరించామన్నారు.. ఆర్యవైశ్యులందరూ చైతన్యవంతులుగా వ్యవహరించి బాధిత



కుటుంబాలకు తమ వంతుగా ఎంతోకంత సాయం అందించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. ఆర్థిక విరాళాలు అందించిన ఆర్యవైశ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు , మిట్టపల్లి సత్యం బాబు, కొణతలపల్లి వెంకట సుబ్బారావు వజి నేపల్లి చక్రవర్తి, నూకల ప్రసాద్ రావు, గజ్జల కృష్ణమూర్తి, గజ్జల నాగేశ్వరరావు, పెనుగొండ రామారావు, రంగా సింహాద్రి, నాళ్ల గంగాధర్, మిట్టపల్లి నాగేంద్రబాబు, శివ నాగభూషణం, కృష్ణ, కొమిరిశెట్టి శ్రీధర్, కోడుమూరు రవి కొప్పురావూరి శబరినాథ్, కొల్లా రాంబాబు,

పట్టణ సంఘం అధ్యక్షుడు ధారా వెంకటకృష్ణ, జిల్లా అవినాష్, బోనాల సాయి నిఖిల్, కాజా కృష్ణమూర్తి, మాలే ఉదయ్ తేజ, అనుములు రాజేష్, మిట్టపల్లి విజయకుమార్, తెల్లాకుల సందీప్, సముద్రాల మురళీకృష్ణ, చల్లా వెంకటరమణ, గ్రంధి విశ్వేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

# డాన్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు గా అలుగుబెల్లి వెంకట్

- కమిటీ సభ్యులకు ఐ.డి కార్డులు అందజేత-సినీ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్




**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 14:** తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ను జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ లెజెండ్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని భాను వరల్డ్ స్టూడియోలో నల్గొండ జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా డాన్స్ స్పోర్ట్స్ కమిటీ సభ్యులకు నల్గొండ జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత బోయిన శేఖర్ ఆధ్వర్యంలో ఐడి కార్డులను కమిటీ సభ్యులకు అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అనేది జిల్లా రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశంలోనే ఉందని, దీని ద్వారా డ్యాన్సును ప్రొఫెషనల్ గా ఎంచుకున్న వారికి చాలా అవకాశాలు కల్పిస్తుందని వారన్నారు. అనంతరం గణేష్ మాస్టర్ ని నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సెక్రెటరీ కలకొండ రాము, జిల్లా ట్రెజరి వీరు, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్,ఏడు కొండలు, హనుమంతు,రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమ్మె సైరన్




**కల్లూరు జులై 14 (తెలంగాణ పత్రిక) :** ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి కార్మికులు సోమవారం నుంచి వేతనాలు కొరకు సమ్మె సైరన్ మోగించారు. కల్లూరు లోని హెల్త్ కమ్యూనిటీ ఆసుపత్రిలో గత మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు దీంతో నాలుగవ నెల గడుస్తున్న వేతనాలు కార్మికులకు అందకపోవటంతో కార్మికుల అవస్థలు పడుతున్నట్లు, దీనివల్ల సోమవారం నుంచి వేతనాలు పడే వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రోజువారి నిరసన కార్యక్రమాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో రేక్కాడితే డొక్కాడని కుటుంబాల వారు జీవనం సాగక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వారికి వెంటనే వేతనాలు మంజూరు చేసి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ప్రభుత్వ ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు, లతోపాటు కార్మికులు పేషంట్ కేర్ ,స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు, వంశి నాగమణి ,కోటేశ్వరి, రంజాన్ బి, లక్ష్మీ ప్రసన్న, మేరీ ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా బిసి నేత నారాయణవరపు జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి, జులై 14 (తెలంగాణ పత్రిక) :** జాతీయ బిసి సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అభిమాని నారాయణవరపు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నియోజకవర్గ పరిదిలోని సత్తుపల్లి, పెనుబల్లి,కల్లూరు,వేంసూరు తదితర మండలాల్లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి ఆలయంలో బీసీ నాయకుడు నారాయణవరపు శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



నిర్వహించారు.అనంతరం వేంసూరు రోడ్డులోని జాతీయ బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు.జన్మదినం సందర్భంగా వేంసూరులోని వృద్ధాశ్రమం,సత్తుపల్లి పట్టణం సిద్దారం రోడ్డులోని దీవ్యాంగుల అశ్రమం,జవహర్ నగర్ లోని జంగాల కాలనీ,పట్టణంలోని యాచకులకు అన్నదానం,పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు నారాయణవరపు శ్రీనివాస్ హాజరై చిన్నారులు,వృద్దులతో కలిసి సహపంక్తి బోజనం చేశారు. జన్మదినం సందర్బంగా వృద్దులకు చీరలు పంపిణీ చేశారు.

# విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న కొండూరిని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 14 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల లండన్, ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చి నేడు మండల కేంద్రానికి విచ్చేసిన నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు ను శాలువతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు, పట్టణ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్, మాజీ ఎంపీటీసీలు ఎగదండి స్వామి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,గోగు లింగం యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సింగారపు నాగరాజు గౌడ్, నాయకులు శేఖర్ గౌడ్, చెవుల మల్లేశం, గౌస్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ యువ సేవా సంఘ్ సౌత్ ఇండియా లీగల్ అడ్వైజర్ గా గాడిపి ప్రశాంత్

**సత్తుపల్లి, జులై 14 (తెలంగాణ పత్రిక) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అనుబంధం ఉన్న భారతీయ యువ సేవా సంఘ్ సౌత్ ఇండియా లీగల్ అడ్వైజర్ గా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో సుప్రసిద్ధ న్యాయవాదిగా పేరుపొందిన గాడిపి ప్రశాంత్ ని నియమిస్తూ జాతీయ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకాన్నిబివై ఎస్ ఎస్ జాతీయ అధ్యక్షుడు బారని బాలకృష్ణన్ ఆదేశాల మేరకు, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆల్ ఇండియా ఇంచార్జ్ యశ్ పవార్ జి ప్రకటించారు. గాడిపి ప్రశాంత్ కి ఈ ఉన్నత బాధ్యతలను అప్పగించడం ద్వారా, యువతకు సేవ చేయాలనే వారి అంకితభావం, న్యాయరంగంలో వారి అనుభవం సంఘానికి ఎంతగానో దోహదపడతాయని నాయకత్వం విశ్వసిస్తోందని, ఈ నియామకం ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ యువ సేవా సంఘ్ కార్యకలాపాలు మరింత విస్తృతమై, యువతకు సేవలందించడంలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నట్లు భారతీయ యువ సేవా సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి మద్దిశెట్టి సామేలు అన్నారు.



## సేవాలాల్ చూపిన మార్గంలో బంజారాలు పయనించాలి



**కామారెడ్డి, జిల్లా 14,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**బంజారాల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్ పేర్కొన్నారు.సోమవారం కామారెడ్డి జిల్లా అశోక్ నగర్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సర్వసభ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతి సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో కామారెడ్డి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

పట్టణ అధ్యక్షులుగా భూక్యా దేవు నాయక్,పట్టణ ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రమేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియా మక పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లా డుతూ.... సమాజ శ్రేయస్సుకు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన తోవ ఆదర్శం అన్నా రు. తాండల ఏర్పాటుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు సేవాలాల్ అని కొనియాడారు.

## ట్రైనీ లైసెన్స్ సర్వేయర్ల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 14 (తెలంగాణ పత్రిక):**ట్రైనీ లైసెన్స్ సర్వేయర్ల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతగా మే 26 నుండి జులై 26 వరకు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరుగుతున్న ట్రైని లైసెన్సుడ్ సర్వేయర్స్ కు ఈనెల 27 మరియు 28వ తేదీలలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని... అందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. 27న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మరియు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 28వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ వినయ్ కుమార్, డిపిఓ దేవకీదేవి, మున్సిపల్ అధికారులు, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, పోలీస్ మరియు వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు సన్మానం





**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,15 (తెలంగాణ పత్రిక):**పదవ తరగతిలో మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన గుంటక భావనను, రెండో స్థానంలో వచ్చిన హనుమాద్రి చంద్ర వర్ధన్ గౌడ్, మూడో స్థానంలో వచ్చిన జగ్గ శ్రీ చరణ్ గౌడ్ , లను ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి యందు నగదు పురస్కారంతో సన్మానించారు. జిల్లా స్థాయిలో కామిక్ కాంపిటేషన్ యందు ప్రథమ స్థానం పొందిన శ్రీ కీర్తనలను మరియు ఆరు నుంచి పదవ తరగతి వరకు వార్షిక పరీక్షల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు వచ్చిన విద్యార్థులను కూడా సన్మానించడం జరిగింది. విద్యార్థులు మంచిగా చదివి గ్రామానికి పేరు ప్రకృతి తేవాలని మరియు ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా ఇవ్వడం జరుగుతుందని కట్లే నరేందర్ తెలియజేశారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఎంపిక చేసుకొని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అని మండల విద్యాధికారి ఏ. యాదగిరి మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, అమూల్య, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ,జయసుధ, విజయ్, ప్రశాంతి దేవి,రేణుక దేవి,రాము ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు మరియు కట్లే సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు స్వరూప, వైస్ చైర్మన్ విజయలక్ష్మి మరియు నరసింహులు పాల్గొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 14:**దేవరకొండ నియోజకవర్గంలోని ముదిగొండ గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 15 మంది గిరిజన బాలిక విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారని సమాచారం. ఈ ఘటనపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నల్లగొండలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని కలిసిన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ రెడ్డి



**నర్సంపేట జులై 14 తెలంగాణ పత్రిక :**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నకిరెడ్డి మహేందర్ రెడ్డి ..ఇటీవల జరిగిన పిఆర్టియు జిల్లా కమిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాకిరెడ్డి మహేందర్ రెడ్డి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది...ఈ కార్యక్రమంలో, నల్లబెల్లి మండల అధ్యక్షులు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి భానోత్ కృష్ణ ఉపాధ్యాయులు పురం బద్రీనాథ్, కర్ణ కంటి రామ్మూర్తి, రాజశేఖర్ ,రాజన్ బాబు ,సిఆర్పి రవి పాల్గొన్నారు..

## అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న గూడూరు మండలం

- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు శ్రీకారం



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:-** జులై 14. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం అభివృద్ధి లో దూసుకుపోతున్న గూడూరు. బస్టాండ్ పునరుద్ధరణ కొరకు 75 లక్షల రూపాయలు, గూడూరు ప్రభుత్వ హాస్పిటల్ లో 30 పడకల నుండి 50 పడకలుగా అప్ గ్రేడ్ చేయడానికి 80 లక్షల రూపాయలు, గూడూరు అటవీశాఖ కార్యాలయం నుండి బ్రాహ్మణ పల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 2.60 కోట్ల రూ.లతో నిధుల కేటాయింపు. గూడూరు మండలం వెంగంపేట నుండి మారంగిబోడు తండ కు, వెంగంపేట నుండి కోమటిపల్లి తండాకు బిటి రోడ్డు నిర్మాణానికి 1.60 కోట్ల రూ.లతో, లైన్ తండా నుండి వయా కొమ్ములవంచ సీతా నాగారం, భూపతిపేట, వెంగంపేట, లైన్ తండా, కోబులతండ మీదిగా బిటి రోడ్డు, లింక్ రోడ్డు పునరుద్ధరణ కొరకు 7.00 కోట్ల నిధులు కేటాయించినందున, గూడూరు మండలం తరపు నుండి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కు, గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ కత్తి స్వామి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కోరే కుమార స్వామి, కన్నబోయిన వెంకన్న, కుండె కిషన్, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, భూపతిపేట మాజీ సర్పంచ్ ఆవుల అశోక్ కుమార్ యాదవ్, చిన్నఎల్లాపూర్ మాజీ సర్పంచ్ ధరంసోత్ బాలు నాయక్, గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ, మండల నాయకులు పెద్ద కాసుల కుమారస్వామి, నూనావత్ శీను, యువనాయకులు మూడు మహేష్, బందారి యుగంధర్, బోడ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై అక్రమ నిర్మాణాలు

- రహదారిపై ప్రహరీ గోడల నిర్మాణం
- స్థానికులకు రాకపోకలకు అడ్డంకులు
- కలెక్టర్ వద్ద ప్రజావాణి లో ఫిర్యాదు
- మున్సిపల్ కమిషనర్ కు వెంటనే చర్యలకు ఆదేశం





**హుస్నాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో రహదారులను ఆక్రమిస్తూ కొందరు ప్రభావ శీలులు అక్రమ నిర్మాణాల తో బీభత్సం సృష్టిస్తున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రహదారి పై నేరుగా ప్రహరీ గోడలు నిర్మించడం ద్వారా కాలువల మానిటరింగ్‌కు, వాహనాల రాకపోకలకు అడ్డంకులు ఏర్పడిన పరిస్థితి నెలకొంది.జిల్లా కలెక్టర్ కు నేరుగా ఫిర్యాదు..!ఈ అవకతవకలపై హుస్నాబాద్ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మాటూరి గోపాల్ గళమెత్తారు. సోమవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి ని కలుసుకుని ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు.ఫిర్యాదులోరహదారులు అన్నీ ప్రజలకు సామూహిక ఉపయోగాలకు, కొంత మంది వ్యక్తులు ఆర్థిక, రాజకీయ బలంతో వీటిని దారి మళ్లిస్తూ సొంత గోడలు కట్టి ప్రజల హక్కులను తాకట్టు పెట్టారనీ ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ సీరియస్ కమిషనర్ కు ఆదేశాలు..విషయం పట్ల స్పందించిన కలెక్టర్ హైమావతి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ ను తక్షణమే స్థల పరిశీలన చేసి చట్టపరమైన చర్యలు చేపట్టాలి అని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ,ఇలా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తే పట్టణ అభివృద్ధి అస్తవ్యస్తమవుతుంది. సామాన్యులు అన్యాయం తాళలేరు. ఎవరి బలంతోనైనా, ప్రాబల్యంతోనైనా రహదారులను ఆక్రమిస్తే ఊరుకోం. చట్టపరమైన చర్యలు చేపట్టేవరకు ఈ పోరాటం ఆగదు," అని ఘాటు హెచ్చరిక చేశారు.స్థానికుల ఆవేదనచిన్న చిన్న పిల్లలు, వృద్ధులు ఈ మార్గం గుండా రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు సత్వరమే ఈ అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి.పట్టణాభివృద్ధి పై దృష్టి పెట్టాల్సిన మున్సిపల్ అధికారులు, ఇల్లు కట్టే వారిని నిబంధనల్లో కట్టడి చేయకపోతే, న్యాయం కోసం ఇలాంటి వివాదాలు పట్టణంలో మరింత ముదిరే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా జూలై 14 తెలంగాణ పత్రిక :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి , హౌసింగ్ పీడీ గణపతి పాల్గొని ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణిలో మొత్తం 150 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి 58, పిడి హౌసింగ్ 25, జి డబ్ల్యు ఎం సి 13 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 స్వీకరించామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడివో పుష్ప లత, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్,నాగేశ్వర్ రావు, సంబంధిత శాఖల అధికారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఈటల రాజేందర్



**రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 14,తెలంగాణ పత్రిక :** రాజేంద్ర నగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి ఎంపీఎస్ క్రికెట్ గ్రౌండ్ లో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేలేగా యువ జీతేగా భారత్ క్రికెట్ టోర్నమెంట్ లీగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ లీగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ బిజెపి రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి శేర్లింగపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ మారబోయిన రవి యాదవ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే %ఖా% రత్నం, అంద బాబయ్య,బిజెపి చేవెళ్ళ పార్లమెంట్ ఇంచార్జ్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, భాస్కర్ రెడ్డి,జగ్జీవన్ రెడ్డి, కోలన్ ప్రదీప్ రెడ్డి, రాజిరెడ్డి,రాహుల్, వీరేందర్, మెండే కుమార్ యాదవ్, కనకమామిడి కిట్టు,ప్రశాంత్ రెడ్డి, నర్సింగ్ ముది రాజ్, కొండ పరమేష్ గారు,క్యామ శ్రీకాంత్,ప్రేమ్ కుమార్,గౌతమ్, రోహిత్, ధన,గణేష్,హరీష్ పాల్గొన్నారు.

## వల్లభాపూర్ లో అప్పుల బాధతో వ్యక్తి మృతి

**తెలంగాణ పత్రిక జూలై 14 : కోటగిరి మండలంలోని :** వల్బాపూర్ గ్రామంలో మేకల హనుమన్లు అనే వ్యక్తి అప్పుల బాధ భరించలేక పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించాడని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి భార్య మేకల గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు

## పార్టీలకు అతీతంగా ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీతోటే సాధ్యమ అని మస్కూరి కృష్ణ అన్నారు



**తెలంగాణ తెలంగాణ పత్రిక జూలై 14రాయికోడ్ :**మండల ఇందిరమ్మ ఇళ్ళు అందిస్తోంది తెలంగాణ ప్రభుత్వం రాయికోడ్ మండల పరిధిలోని మైబాద్ పూర్ కార్యకర్త మచ్కూరి అశోక్ ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఈ చర్య పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చూపిన నిబద్ధతను తెలియజేస్తుందని ఎంపీ సురేష్ కుమార్ దామోదర్ రాజనర్సింహ, ప్రభుత్వ. రాయికోడ్ మండల కేటాయించిన ఇందిరమ్మ ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా మచ్కూరి కృష్ణ గత 10 ఏళ్ల బీ ఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందలేదని ఆవేదన వ్యక్తం చేసాడు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని, ఇందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హర్షం వ్యక్తం చేశాడు. ఈ సంఘటన, కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ భేదాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇళ్లు అందించేందుకు కట్టుబడి ఉన్నదని సూచిస్తుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వాటిలో భాగంగా10 ఇళ్ల నిర్మాణ పనులను బీర్ల ఐలయ్య పరిశీలించారు

## ముత్యంపేట లో గుండె పోటు తో ఒకరు మృతి



**మల్లాపూర్ జూలై 14 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :**ముత్యంపేట లోన చెరువులో చేపల వేట కి వెళ్లిన చిట్యాల రెడ్డి(70)కి గుండెపోటు రాగ, కుటుంబ సభ్యులు హుటాహుటిన నిజామాబాద్ కి తరలిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.. మృతుడి కి భార్య రాజగంగు, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరికీ వివాహం అయింది.

## కబ్జా కోరల్లో నుండి గ్రామపంచాయతీ భూమిని కాపాడండి

- పలువురు అధికారులకు వినతి పత్రాలు అందజేసిన గ్రామస్తులు







**యాచారం జులై 13 ( తెలంగాణ పత్రిక):-** కబ్జా కోరల్లో నుండి గ్రామపంచాయతీ భూమిని కాపాడాలని గున్ గల్ గ్రామస్తులు పలువురు ప్రభుత్వ అధికారులకు సోమవారం వినతి పత్రాలను అందజేశారు.యాచారం మండలం గున్ గల్ గ్రామంలో సర్వే నెంబర్ 602/ఏ, 602/ఇ, లో ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మీ నగర్ కాలనీ వెంచర్ లో గ్రామ పంచాయతీకి కేటాయించిన పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు,వివిధ పార్టీల నాయకులతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి,గ్రామ పంచాయతీ సెక్రటరీ,ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ లను కలిసి అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ తోటి రెడ్డి రాజెందర్రెడ్డి,ఉప సర్పంచ్ భీమ్ యాదవ్,వీ ఎస్ ఎస్ చైర్మన్ కుంటి నర్సింహ్మా,బీ ఎస్పీ నాయకులు కంబాలపల్లి శాంత,సీ పి య ం నాయకులు ఎస్ ఆర్ ఆంజనేయులు,బీర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అచ్చన రమేష్ ,సీ నియర్ నాయకులు అచ్చన భాష,ఆవ జంగ య్య,కాల్వ శ్రీనివాస్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ నగదు బంగారం ఎత్తుకెళ్లిన దొంగలు



**నార్సింగి జులై 14 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 పక్కనగల ఇంట్లో పట్టపగలు భారీ చోరీ జరిగింది.గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లారు.మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తాళాలు ధ్వంసం చేసి ఉన్నాయి.దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పి నరేందర్ గౌడ్ క్లూస్ టీంతో విచారణ చేపట్టినట్లు డిఎస్పితెలి పారు.ఆయనతోపాటు రామాయంపేట సిఐ వెంకట్ రాజు గౌడ్,తూప్రాన్ సీఐ రంగాకృష్ణ,ఎస్సై అహ్మద్ మోహిద్దిన్ ఉన్నారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం 11 లక్షల రూపాయల నగదు, మూడున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు ఆర్టీసీ డ్రైవర్ బోండ్ల శ్రీనివాస్ తెలిపారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్-2025 పోస్టర్ ఆవిష్కరణ

కామారెడ్డి ,జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్.ఎస్.పి.సి) 2025 పోస్టర్%ఎ% ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్లు విక్టర్ చందర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం నుంచి రక్షణ కోసం విద్యార్థుల్లో పర్యావరణ నైపుణ్యాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవడం అత్యంత అవసరమని, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేయడం వంటి పద్ధతులు ప్రతి విద్యార్థికి అలవాటవ్వాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తగిరంచ నరసింహారెడ్డి వ్రాసిన వీడియో సాంగ్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ పోటీనిహరిత్ , ద వే ఆఫ్ లైఫ్ అనే నినాదం తో పర్యావరణ సంరక్షణ అనే ఉద్దేశంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్లు అందుబాటులో ఉంటాయని, కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహకారంతో ఈ పోటీని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఫలితాలు ఆగస్టు 30న విడుదల చేస్తామన్నారు.పోటీ ఐదు విభాగాలలో..1. 1వ తరగతి నుండి 5వ తరగతి, 2. 6వ తరగతి నుండి 8వ తరగతి3. 9వ తరగతి నుండి 12వ తరగతి4. డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు5. ఇతరులు / సాధారణ పౌరులుపోటీలో పాల్గొనడానికి ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు అవసరం లేదు. ఈకో మిత్ర %http s://ecomitram.app/nspc/%అనే మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయవచ్చు.హిందీ, ఇంగ్లీష్ సహా అనేక భాషలలో క్విజ్ అందుబాటులో ఉంటుందని, మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న మీ సెల్ఫీని అప్లోడ్ చేయడం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి పాల్గొన్న ఒడుకు ఈ సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని, ఉత్తమ ప్రదర్శన ఇచ్చి న విద్యా సంస్థలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలి పారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ పో టీలో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ల్లా విద్యా ధికారి రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారాం రెడ్డి పాల్గొన్నారు.

# పంటలకు అవసరం మేరకే ఎరువులు వాడాలి

- యూరియా నిరంతర సరఫరా ఉంటుంది ఆందోళన వద్దు
- మండల వ్యవసాయ అధికారి, హరిప్రసాద్ బాబు
- గీసుగొండ మండలంలో డాట్ జిల్లా సెంటర్ శాస్త్రవేత్త లు పంటల పరిశీలన .
- రైతులకు పలు సూచనలు చేసిన కోఆర్డినేటర్ డా. నాగభూషణం బృందం






పరకాల నియోజకవర్గం జూలై 14 తెలంగాణ పత్రిక :గీసుకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏరువాక సాగుబడి రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని వానాకాలంలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలపడం జరిగింది. రైతులు అవసరంమేరకే ఎరువులు కొనుగోలు చేయాలని అవసరానికి మించి ఒకేసారి కొనుగోలు చేస్తే కృత్రిమంగా కొరకు ఏర్పడే అవకాశం ఉంది అని తెలిపారు. నిరంతరం ఎరువుల సరఫరా కొనసాగుతుంది కాబట్టి ఏ విధమైన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ నెలకు సరిపడా బ్యాగులు మాత్రమే కొనుగోలు చేయాలని కోరడం జరిగింది. అదేవిధంగా నానో ఉత్పత్తులు అయిన యూరియా డిఏపి లను ఏ విధంగా వినియోగించాలో దాని వల్ల ప్రయోజనాలు ఏమిటో రైతులకు తెలియజేయడం జరిగింది. అనంతరం చాడ కొమరారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో సోయాబీన్ పంటపై డ్రోన్ ద్వారా ద్రవరూప ఎరువులను పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ , ఏ ఈ ఓ రజిని, గ్రామ కార్యదర్శి రైతులు పాల్గొన్నారు. అనంతరం డాట్ సెంటర్ నుండి వచ్చిన శాస్త్రవేత్తల బృందం కొనయమాకులలో వివిధ పంటలను పరిశీలించి రైతుల సాగు వివరాలను, ప్రస్తుతం ఉన్న చీడపీడల గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. పత్తిలో బెట్ట పరిస్థితిలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే అవకాశం ఉందని దీనికోసం కాండానికి బొట్టు పెట్టే పద్ధతిని పాటించి సమర్ధవంతంగా వాటిని అరికట్టవచ్చు అన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును రైతులు శాస్త్రవేత్తలకు చూపించగా స్పినెటోరాం (11.7%) 0.5 మి.లీ లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ (5%) 0.4 గ్రా లేదా క్లోరాన్త్రానిలిప్రోల్ (18.5%) 0.3 మి.లీ / లీటర్ నీటికి కలిపి సుడిలో స్ప్రే చెయ్యాలన్నారు.ఈకార్యక్రమంలో డాట్ సెంటర్ జిల్లా వ్యవసాయ అధికారి ట్రాన్స్ఫర్ ఆఫ్ టెక్నాలజీ సెంటర్ కోఆర్డినేటర్ డా. నాగభూషణం, శాస్త్రవేత్తలు డా. విజయభాస్కర్, డా. విశ్వతేజ కొనాయమాకుల రైతులు పాల్గొన్నారు.పి. హరి ప్రసాద్ బాబు,మండల వ్యవసాయ అధికారి,గీసుగొండ.

# పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని పథకం ప్రకారం ఒక వ్యక్తినీ హత్య చేయడానికి ప్రయత్నం




మందమర్రి టౌన్ జులై 14 (తెలంగాణ పత్రిక) : పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని హత్య ప్రయత్నం చేసిన ముగ్గురు నిందితులు కత్తితో, కర్రతో దాడి చేసి చంపే ప్రయత్నం చేసిన ఇద్దరు మగ వ్యక్తులను, ఒక మహిళను అదుపులోకి తీసుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు.కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్ కు తరలించిన రామకృష్ణాపూర్ పోలీసులు.వివరాల్లోకి వెళితే..!రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొత్త తిమ్మాపూర్ లో నివాసం ఉండే దుర్గం వెంకటేష్ తండ్రి చిన రాయపోశం, అను వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కొమ్మ సంతోష్, తండ్రి రాయలింగు అను వ్యక్తితో గతంలో ట్రాక్టర్ల విషయంలో చాలా సార్లు గొడవలు జరగగా, అట్టి విషయాన్ని మనసులో ఉంచుకొని తేది:-13-7-2025 రోజున సంతోష్ తన భార్యతో కొత్త తిమ్మాపూర్ లోని పోషమ్మ గుడికి వచ్చినప్పుడు అతనితో గొడవపడి, బూతులు తిట్టి, నిన్ను ఈ రోజు ఎలాగైనా చంపుతానని బెదిరించి, రాత్రి 10:00 గంటలకు సంతోష్ కు కాల్ చేసి ఇంటికి పిలవడంతో అతను వెంకటేష్ యొక్క ఇంటికి రాగానే వెంకటేష్ తండ్రి అయిన దుర్గం రాయపోశం ఒక కర్రతో సంతోష్ తల మీద కొట్టగా, వెంకటేష్ ఇంట్లో నుండి కత్తి తేవడంతో, వెంకటేష్ తల్లి అయిన శారద సంతోష్ కాళ్ళు గట్టిగా పట్టుకొగా వెంకటేష్ కత్తితో సంతోష్ ను పొడవగా అతని కడుపులో, వీపులో, చేతులకు గాయాలు అయ్యాయని, ఈ దాడికీ పాల్పడిన వెంకటేష్ ను మరియు అతని తండ్రిని,తల్లిని, అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి, మంచిర్యాల కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని పట్టణ ఎస్సై, రాజశేఖర్ తెలిపారు.

# పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు ఘన సన్మానం

- ఎంఈఓ ఎండి సలీం షరీఫ్





కోదాడ : జూలై 14 : పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలకు అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదని కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ అన్నారు సోమవారం బాలికల పాఠశాలలో అభివృద్ధికి సహకరించిన దాతల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాధికారి సలీం షరీఫ్ పాల్గొని మాజీ వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్, దాతలు పిడతల శంకర్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలడుగు వరమ్మ మండల విద్యాధికారిని దాతలను సాలుగులతో పూల బకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థుల సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధిలో ఎంఈఓ సహకారం ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని తెలిపారు. దాతలు శంకర్, దండాల శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులకు బెల్ట్ డైరీ ఐడి కార్డులను అందజేశారు. అలాగే మాజీ వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ పాఠశాలకు మైక్ సౌండ్ సిస్టం ని కుర్చీలు అందజేశారు. కోదాడ గ్రామానికి చెందిన విడుదల శ్రీను పాఠశాలకు టేబుల్ కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గంగాభవాని, ఎం స్వరూప, వి కవిత ,బి సుజాత ,కే పరంజ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- రెవెన్యూ అధికారులను ఆదేశించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 14 (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ప్రాజెక్టు కెనాల్ కు సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హైమా వతి అన్నారు . సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని మల్లన్న సాగర్ రిజర్వాయర్ అర్ అండ్ ఆర్ కాలనీ మరియు కాలువల భూ సేకరణ గూర్చి రెవెన్యూ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేయబోతున్న హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై ప్రాజెక్టు లో అతి ముఖ్యమైన సంగారెడ్డి మెయిన్ కెనాల్ ను సంబంధించిన భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ సేకరణలో సర్వే చేయగానే అవార్డ్ పాస్ చెయ్యాలని తెలిపారు. సంగారెడ్డి కెనాల్ నుండి డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూ సేకరణ సైతం పూర్తి చేయాలని, కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామంలో మిషన్ భగీరథ పంపు హౌస్ నిర్మాణం కోసం భూ సేకరణ చెయ్యాలని తెలిపారు.అర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు అందజేయాల్సిన ఓపెన్ ప్లాట్, నష్ట పరిహారం, మరియు మౌలిక వసతుల కల్పన గూర్చి ప్రాధాన్యత ప్రకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ, ఆయా మండల తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## పాలకులు మారినా మారని పాపయ్యపేట గ్రామ చుట్టుపక్కల గ్రామాల రైతుల కష్టాలు రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జులై 14 తెలంగాణ పత్రిక :నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామా పర్యటనకు వెళ్లిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని ఆ గ్రామ రైతులు కలిసి వారికి ప్రతి సంవత్సరం ఎదురయ్యే అతి పెద్ద సమస్య గురించి తెలియజేశారు,వారి సమస్య తెలుసుకుని ఆ రైతులతో కలిసి సుద్దరేవుల కట్టు వాగును సందర్శించి,ఆ రైతుల సమస్యను అడగగా సుద్దారేవుల కట్టు వాగుపైన వంతెన నిర్మాణం లేక పాపయ్య పేట గ్రామం మరియు ఆ చుట్టూ 5 గ్రామా పంచాయితీల రైతులు సుద్దరేవుల కట్టు వాగు దాటి వ్యవసాయ పనులను చేసుకోవాలి వారి యొక్క వ్యవసాయ భూములు అన్ని సుమారు 600 ఎకరాలు వాగుకు అవతలి వైపు ఉన్నాయి,ఇక్కడ వంతెన నిర్మాణం లేక పోవడంతో పొలం పనుల కోసం వాగు దాటే క్రమంలో మృత్యువాత పడటం జరిగింది,అయినా అప్పటి పాలకులు స్పందించలేదు,ఇప్పటి పాలకులు కూడా పట్టించుకోలేదు అని రైతులు చెప్పడంతో వెంటనే ఆ సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చెయ్యాలని కోరారు వంతెన నిర్మాణం లేక ఆ రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని వెంటనే అక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు%ా.

## బీడీ కార్మికులకు ఎలాంటీ షరతులు లేకుండా 4016 రూ,ల జీవన భృతి ఇవ్వాలని మంత్రి సీతక్కకు వినత



కామారెడ్డి, జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : హైద్రబాద్ లో ప్రజా భవనం లలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ మంత్రి వర్యలు,సీతక్క గారికి తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో వినతిపత్రం అందజేస నారు, తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులందరికి ,2014,పిబ్రవరి 28,కటాఫ్ తేదిని తొలగించి ,ఎలాంటి షరతులు లేకుండా,4016,రూ,ల జీవన భృతి బీడీ పరిశ్రమ లో పనిచేయు, బీడీ కార్మికుల కు, ప్యాకర్లకు,బట్టి చటన్, టేకేదార్ ,ప్రతి ఒక్కరికీ ఇవ్వాలని, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరపు యెల్లయ్య, లు,బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న సహ కారంతో, మంత్రి సీతక్క ను కలిసి వినతిపత్రం అందజేసినారు, మంత్రి సీతక్క ఇట్టి సమస్య పై,అనుకూలంగా స్పందించి, ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెల్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు, అనుకూలంగా స్పందించి న, మంత్రి గారికి, మంత్రి గారిని కల్పించిన బహుజన యుద్ధ నౌక సోమన్న కృతజ్ఞతలు,

## బీజేపీ, మోడీ ఆంగ్ల అక్షరాల రూపంలో వరి నారు అభిమానాన్ని చాటుకున్న బీజేపీ నేత వాసరి యాదమల్లు







నంగునూరు, జులై 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వాసరి యాదమల్లు తన వ్యవసాయ క్షేత్రంలో వరి నారును బీజేపీ, మోడీ ఆంగ్ల అక్షరాల ఆకారంలో పెంచారు. ఈ నారు చూపరులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఇటీవల ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఉగ్ర స్థావరాలపై దాడులు జరిపిన సమయంలో జన్మించిన తన మనవ రాలికి సింధూర అని పేరు పెట్టి తన దేశభక్తి చాటుకున్న విషయం తెలిసిందే. ప్రతి విషయంలో దేశభక్తి చాటుకునే వాసరి యాదమల్లు బీజే పీలో క్రమ శిక్షణ కలిగిన కార్యకర్తగా ప్రధా నమంత్రి నరేంద్ర మోడీ నాయక త్వంలో కొనసాగుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీలోకి రావాలని ఆహ్వా నించినా వెళ్ళలేదు. గ్రామంలో వ్యవసాయం చేసుకునే వాసరి యాదమల్లు బీజేపీ, ప్రధాని నరే ంద్ర మోడీని అభిమానిస్తారు. తన అభిమానాన్ని సాగులోనూ చూపించారు. వరి నాట్లు వేసేం దుకు పెంచిన నారును బీజేపీ, మోడీ ఆంగ్ల అక్షరాలు రూపంలో పెంచి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు



హుజురాబాద్ జూలై 14 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేయడం జరిగింది. జమ్మికుంట పట్టణంలో ఒక ఫిజియోథెరపీ సెంటర్ వారు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అప్లై చేసుకోవడం జరిగింది,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ లో భాగంగా డి ఆర్ ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపీ సెంటర్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. ఇట్టి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరుగుతుందని తెలిపారు,హుజురాబాద్ డివిజన్లోని ప్రైవేట్ హాస్పిటల్ లు రిజిస్ట్రేషన్ లేకుండా ఒకవేళ నడిపిస్తే డి ఆర్ ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్,జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన శ్యాం గోపాల్ రావు



కామారెడ్డి జూలై 14 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన కె శ్యామ్ గోపాల్ రావు గవర్నమెంట్ ప్లీడరుగా ప్రభుత్వం నియమించింది కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా గవర్నమెంట్ ప్లీడరు గా ఎన్నికైనందున మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని కలవడం జరిగింది తెలంగాణ ఏర్పాటు అయినా తరువాత మొదటిగా గవర్నమెంట్ లీడర్ గా బాధ్యతలు స్వీకరించి నందును కలెక్టర్ అభినందనలు తెలిపారు మరియు కేసులు విషయంలో సానుకూలంగా స్పందించి తన వంతు సహకారం అందిస్తామని కోర్టు వ్యవహారాలు చూసుకోవాలని కలెక్టర్ కోరడం జరిగింది

## ఏజెన్సీ గూడూరు మండల ప్రాంత సమస్యలపై ఐ టి డి ఏ పి ఓ ను కలిసిన, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా ను మర్యాద పూర్వకంగా కలిసి, గూడూరు మండల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న సమస్యలను వివరిస్తూ.. పరిష్కరించవల్సిందిగా విన్నవించిన, గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, వారితోపాటు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ, యాకుబ్ పాష, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి, గూడూరు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూలై 14 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో వచ్చిన ఆర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ లతో కలిసి ప్రజలనుండి వివిధ సమస్యలపై 253 అర్జీలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా అధికారులతో నిర్వహించిన రివ్యూలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చి కచ్చితంగా వారం రోజుల్లోగా పరిష్కరించలన్నారు.అలాగే శనివారంలోగా దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఆర్ డి ఓ గా పార్థసిమారెడ్డి



కామారెడ్డి, జూలై 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన పార్ధసింహ రెడ్డి సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్కను ఇచ్చి కలిసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం పై ఫోకస్ పెట్టాలని వాటితోపాటు ఇతరత్రా రెవెన్యూ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సక్రమంగా చేయాలని సూచించారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

■ పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి



**గొల్లపల్లి జూలై 14తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన పీ ఆర్ టీ యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ ఆర్ టీ యు సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలియజేశారు. భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్, సరెండర్ , టి ఎస్ జి ఎల్ ఐ. పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్య%ూ% చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో పీ ఆర్ టీ యు ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో. 25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్య చేసిందన్నారు..

బదిలీలతో కూడిన పదోన్నతులకు పీ ఆర్ టీ యు సంఘం కట్టుబడి ఉందని త్వరలోనే ఉత్తర్వులు విడుదల చేయడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలి. కేజీబీవీ టీచర్లకు ఆప్షనల్ హాలిడేస్ వాడుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్., రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెన్న కరుణాకర్, సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా కార్యదర్శి నరేందర్ లక్ష్మణ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 14 :** బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్లో వర్ని, చందూర్, మోస్రా, కోటగిరి, రుద్రూర్, పోతంగల్ మండలాల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై సంబంధిత అధికారులతో, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని మంజూరైన ఇండ్లను సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేపియాలని అధికారులకు ఆదేశించారు. మంజూరైన వారికి జాబితాలో ఏమైనా చేర్పులు మార్పులు ఉన్నచో సరిచేయాలని ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో పాటు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారులు, బాన్సువాడ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు,వర్ని,
చందూర్, మోస్రా, కోటగిరి, రుద్రూర్, పోతంగల్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవు : ఎయిర్ ఇండియా సీఈవో



**.అహ్మదాబాద్ :.** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ నివేదికపై ఎయిర్ ఇండియా సీఈవోక్యాంప్‌బెల్ విల్సన్‌తాజాగా స్పందించారు. ప్రమాదానికి గురైన విమానంలో ఎలాంటి లోపాలూ లేవని తెలిపారు. విమానం నిర్వహణకు సంబంధించి తప్పనిసరి పనులన్నీ పూర్తిచేసినట్లు చెప్పారు. ఇంధన నాణ్యతలో లోపాలు, టేకాఫ్ సమయంలో ఎలాంటి అసాధారణ పరిస్థితులూ లేవని పేర్కొన్నారు. ప్రయాణానికి ముందు చేసిన బ్రీత్ అనలైజర్ ఫలితాల్లో పైలట్లు పాసైనట్లు వెల్లడించారు. అధికారుల సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు విమానాల్లో తనిఖీలు కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. ప్రమాదానికి కొన్ని రోజుల ముందే విమానాన్ని తనిఖీలు చేశామని.. సేవలకు అనుకూలంగా ఉన్నదని నిర్ధారించుకున్నాకే ఉపయోగించినట్లు చెప్పారు. ఏఏఐబీ సమర్పించిన ప్రాథమిక నివేదిక విషయంలో అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. జూన్ 12న అహ్మదాబాద్‌లో కూలిపోయి అగ్నికి అహుతైన ఎయిరిండియా విమాన ప్రమాదం ఇంధనం అందనందు వల్లే జరిగిందని విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) కేంద్ర ప్రభుత్వానికి శనివారం ప్రాథమిక నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకను తేడాలో ఆగిపోయాయి. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్టని మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్టు రిపోర్టులో ఉంది. కాక్‌పిట్‌లో అవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ వెల్లడించింది. తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చినట్టు తెలిపింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదన్న ఏఏఐబీ.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. 'క్షణాల్లో రెండు ఇంజిన్లకు ఫ్యూయల్ సరఫరా నిలిచిపోయింది. గాల్లోనే రెండు ఇంజిన్లు ఆగిపోయాయి' అని నివేదిక తెలిపింది. విమానం టేకాఫ్ అయిన తర్వాత రెండు స్విచ్‌లు ఎందుకు ఆగిపోయాన్న దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఇంధన స్విచ్‌లను ఎయిర్ ఇండియా సంస్థ రెండుసార్లు మార్చినట్లు సమాచారం.

## జీవితంపై విరక్తితో నదిలో దూకి యువకుని ఆత్మహత్య



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 14 (తెలంగాణ పత్రిక):** తనకు ఇంకా పెళ్లి కావటం లేదని జీవితంపై విరక్తి చెంది నదిలో దూకి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సోమవారం లోకేశ్వరం మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మొనబోయిన శ్రీనివాస్ (27) కు తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తన పెద్దమ్మ యగు పోసాని వద్దే పెరిగాడు. ఈ క్రమంలోనే తనకు ఇంకా పెళ్లి కావడం లేదని కారణంతో మనోవేదనకు గురై,జీవితంపై విరక్తి చెంది నాడు ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిపోయి పంచగుడి సమీపంలోని గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం సాయంత్రం గోదావరిలో చేపలు పడుతున్న జాలర్లకు శ్రీనివాస్ మృతదేహం కనిపించటంతో వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం జరిగింది. మృతుని పెద్దమ్మ పోసాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు.

# అమాంతం గోడ దూకిన జమ్ముకశ్మీర్ సీఎం



**జమ్ముకశ్మీర్:** సీఎం ఒమర్ అబ్దుల్లా సోమవారం ఉదయం అమాంతం గోడ దూకారు. మహారాజా హరిసింగ్ కు చెందిన డోగ్రా బలగాలు 1931లో కాల్చిచంపిన వీరుల స్మారకంగా ఉన్న శ్మశానం గోడ దూకి ఆయన లోపలికి వెళ్లారు. అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహారాజా హరిసింగ్‌కు చెందిన డోగ్రా బలగాలు 1931 జూలై 13న వందల మంది కశ్మీరీ ఆందోళనకారులను కాల్చిచంపాయి. ఆ దుర్ఘటనను స్మరించుకుంటూ ప్రతి ఏడాది జూలై 13న అమరవీరుల దినం జరుపుకుంటున్నారు. అయితే ఆ రోజు ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. అమరవీరుల దినం సందర్భంగా వారి స్మారక శ్మశానమైన మజర్ ఎ శుహాదాకు వెళ్లాలనుకుంటున్నానని ఒమర్ అబ్దుల్లా భద్రతాబలగాలకు సమాచారం ఇచ్చాడు. అంతే.. ఆ తర్వాత కొన్ని నిమిషాల్లోనే ఒమర్ నివాసం ముందు బంకర్ ఏర్పాటు చేసి ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనతోపాటు పలువురు నేషనల్ కాన్ఫరెన్స్ నేతలను కూడా గృహాల్లో నిర్బంధించారు. ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఒమర్ అబ్దుల్లా ఇంటి ముందు బంకర్‌ను ఎత్తేశారు. దాంతో సోమవారం ఉదయం ఆయన ఎవరికీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వయంగా కారు నడుపుకుంటూ అమరవీరుల స్మారక శ్మశానానికి చేరుకున్నారు. అక్కడ భద్రతా సిబ్బంది అడ్డుకోవడంతో వారితో వాగ్వాదానికి దిగారు. అయినా వారు లోపలికి అనుమతించక పోవడంతో అమాంతం గోడదూకి వెళ్లారు. అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించారు. వారి ఆత్మ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనం తరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమను శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమరవీరుల స్మారకం వద్దకు వెళ్లకుండా గృహ నిర్బంధం చేశారని, మరి ఇవాళ ఎందుకు అడ్డుపడ్డారని ప్రశ్నించారు. కేంద్రం తమను వారి బానిసలుగా భావిస్తోందని, కానీ తాము ప్రజలకు తప్ప ఎవరికీ బానిసలము కాదని వ్యాఖ్యానించారు.

## మనీలాండరింగ్ కేసు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా

**హర్యానా:** ప్రముఖ వ్యాపార వేత్త, వయనాడ్ ఎంపీ ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరయ్యారు. ఇవాళ ఉదయం భార్య ప్రియాంకా గాంధీతో కలిసి ఈడీ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ ముందు విచారణకు హాజరయ్యారు. కాగా, యూకేకు చెందిన ఆయుధాల కన్సల్టెంట్ సంజయ్ భండారీ కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రా వాంగ్మూలాన్ని రికార్డ్ చేయడానికే ఈడీ సమన్లు జారీ చేసింది. వాస్తవానికి జూన్? 10నే రాబర్ట్ వాద్రా ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ 56 ఏళ్ల వాద్రా తనకు జూన్? 9న ఫ్లూ లాంటి లక్షణాలు ఉన్నాయని, ప్రోటోకాల్ ప్రకారం కొవిడ్ టెస్ట్ చేయించుకున్నానని చెప్పి గైర్హాజరు అయ్యారు. దీంతో ఆయనకు ఈడీ మరోసారి సమన్లు పంపింది. జూన్? 17న తమ ముందు హాజరు కావాలని రాబర్ట్ వాద్రాను ఈడీ కోరింది. అయితే, అప్పుడు కూడా ఈడీ సమన్లను రాబర్ట్ వాద్రా దాటవేశారు. ఇప్పుడు తాజాగా విచారణకు హాజరయ్యారు. మరోవైపు హర్యానాలో 2008 భూ ఒప్పందానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో రాబర్ట్ వాద్రాను ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈడీ పలుమార్లు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

# మరాఠా సంస్థ నేతపై సిరా దాడి బీజేపీ నేత ప్రమేయంపై ఆరోపణలు



**ముంబై:** మహారాష్ట్రకు చెందిన మరాఠా సంస్థ సంభాజీ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ గైక్వాడ్‌పై నల్ల సిరాతో దాడి జరిగింది. ఆదివారం సోలాపూర్ జిల్లా అక్కల్‌కోట్‌లో ఒక కార్యక్రమానికి హాజరైన ఆయనను కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. ప్రవీణ్ గైక్వాడ్ తల, ముఖంపై నల్ల సిరా పోశారు. 'జై భవానీ, జై శివాజీ' వంటి నినాదాలు చేశారు. కారు ఎక్కిన ఆయనను బలవంతంగా బయటకు లాగారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. ఇంతలో అక్కడకు చేరుకున్న పోలీసులు సిరా పోసిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, సిరా దాడి జరిగినప్పటికీ ప్రవీణ్ గైక్వాడ్ ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివవ్యాఖ్యాతక్ శివరత్న షెటే బిరుదుతో ఆయనను సత్కరించారు. పంధర్‌పూర్‌లోని శంభాజీ బ్రిగేడ్ సభ్యులు ప్రవీణ్ గైక్వాడ్‌ను పాలతో స్నానం చేయించారు. తనపై కుట్ర, హత్యాయత్నం జరిగిందని అనంతరం ఆయన ఆరోపించారు. కార్యక్రమం వద్ద పోలీసులు లేకపోవడం, భద్రతా లోపానికి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ బాధ్యత వహించాలని డిమా ండ్ చేశారు. ఈ సంఘటనపై తగిన సమయంలో స్పందిస్తానని అన్నారు. మరోవైపు 'సంభాజీ బ్రిగేడ్' పేరు మార్చాలని డిమాండ్ చేస్తున్న శివధర్మ ఫౌండేషన్‌కు చెందిన వ్యక్తులు ప్రవీణ్ గైక్వాడ్‌పై సిరాతో దాడి చేసినట్లు తెలుస్తున్నది. ఆ సంస్థ ఇందాపూర్ అధ్యక్షుడు, బీజేపీ యువ మోర్చా కార్యదర్శి దీపక్ కేట్ ఈ బృందాన్ని లీడ్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఈ సంఘటనపై దర్యాప్తు చేయాలని శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ నేతలు.

## యెమెన్‌లో కేరళ నర్సుకు మరణశిక్ష ఏమీ చేయలేమన్న కేంద్రం

**న్యూఢిల్లీ:** యెమెన్‌లో వ్యాపార భాగస్వామిని హత్య చేసిన కేసులో కేరళ నర్సు నిమిష ప్రియను ఈనెల 16వ తేదీన ఉరి తీయనున్న విషయం తెలిసిందే. ఆమెకు మరణశిక్ష అమలు చేసేందుకు యెమెన్ సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఆ మరణదండనను అడ్డుకోవాలని కోరుతూ ఆమె కుటుంబం ఇవాళ భారత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నిమిష ప్రియ ఉరిశిక్షను ప్రభుత్వం అడ్డుకోలేదన్న అభిప్రాయా న్ని సుప్రీంకోర్టు వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఇవాళ కోర్టుకు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఇది చాలా దురదృష్టకరమని, కానీ ఏం చేయాలన్న దానిపై పరిమితులు ఉంటాయని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టుకు తెలిపారు. నిమిషి ప్రియ మరణశిక్ష అమలును అడ్డుకునేందుకు ఒకే ఒక్క దారి ఉందని, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తే నిమిష ప్రియకు శిక్ష తప్పే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వం చెప్పింది. బ్లడ్ మనీ రూపంలో బాధిత కుటుంబానికి 8.6 కోట్లు సమర్పించేందుకు కేరళ నర్సు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిమిష ప్రియ ఉరిని అడ్డుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేసినట్లు అటార్నీ జనరల్ కోర్టులో తెలిపారు. ఇది చాలా సంక్లిష్టమైన కేసు అని ఆయన పేర్కొన్నారు. దీంట్లో ప్రభుత్వం చేయాల్సింది ఏమీ లేదన్నారు. వీలైనన్ని రకాలుగా ప్రయత్నాలు చేసినట్లు చెప్పారు. అన్ని విధాలుగా తమ ప్రయత్నం తాము చేసినట్లు ఆయన తెలిపారు. కానీ దురదృష్టకరమని, ప్రభుత్వానికి కూడా తన విధానంలో కొన్ని పరిమితులు ఉంటాయన్నారు.

# షేక్ హసీనా కుమార్తెను సెలవుపై పంపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ



**బంగ్లాదేశ్ :** మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనా కుమార్తె సైమా వాజెద్ ను ప్రపంచ ఆరోగ్య సంస్థ సెలవుపై పంపింది. బంగ్లాదేశ్ ప్రభుత్వం సైమా వాజెద్‌పై అవినీతి కేసులు నమోదుచేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా కుమార్తె సైమా వాజెద్ ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఆగ్నేయ ఆసియా ప్రాంత రీజనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే బంగ్లాదేశ్‌లోని అవినీతి నిరోధక కమిషన్.. సైమాపై అధికార దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ తదితర అభియోగాలు మోపింది. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ చర్యలు చేపట్టిందిసైమా వాజెద్‌ను సెలవుపై పంపించి ఆమె స్థానంలో డాక్టర్ కేథరినా బోహ్మేకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించింది. అయితే ఈ వ్యవహారంపై స్పందించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిరాకరించింది. సైమాను బాధ్యతల నుంచి తొలగించారా అన్న మీడియా ప్రశ్నకు.. ప్రస్తుతం ఆమె సెలవులో ఉన్నారని మాత్రమే చెప్పింది. వ్యోమగాములు భూమికి చేరిన తర్వాత ఏడు రోజులపాటూ క్వారంటైన్‌కు రలించనున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. జీరో గ్రావిటీలో గడిపి వచ్చిన వ్యోమగాముల శరీరాలు భూ వాతావరణానికి అలవాటు పడేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇస్రోకు చెందిన ఫ్లైట్ సర్జన్లు వారం రోజుల పాటూ వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది. కాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంత రీజనల్ కార్యాలయం లో ఉంది. అక్కడే విధులు నిర్వహించే సైమా వాజెద్ ప్రస్తుతం సెలవుపై వెళ్లారు. కాగా రిజర్వేషన్‌లకు సంబంధించి విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో షేక్ హసీనా అనూహ్య రీతిలో ప్రధాని పదవిని కోల్పోయారు.

## ఢిల్లీలోని పలు పాఠశాలలకు బాంబు బెదిరింపులు పోలీసులు అలర్ట్

**ఢిల్లీ :** దేశంలో బాంబు బెదిరింపులు కొనసా గుతున్నాయి. తాజాగా ఢిల్లీ లోని పలు పాఠశాలలకు సోమవారం ఉదయం ఇలాంటి బెదిరిం పులే వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆయా పాఠశాలల్లో తనిఖీలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఢిల్లీలోని చాణక్యపురి లో గల నేవీ స్కూల్ , ద్వారకప్రాంతంలోని సీఆర్‌పీఎఫ్ పాఠశాలకు సోమవారం ఉదయం బాంబు బెదిరింపులు వచ్చాయి. రెండు పాఠశాలలకు ఫోన్ చేసిన ఆగంతకులు

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143